RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :155 ‖ హైదరాబాద్ ‖ మంగళవారం,జూలై 15, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



## సంపాదకీయం

### కృత్రిమ మేధతో భవితకు ధీమా

కృత్రిమ మేధ (ఎఐ) అనేది యంత్రాలు మానవులవలే ఆలోచించి, మానవ సామర్థ్యాలను అనుకరించే పనులను చేయగల సాంకేతికత. ఈ సాంకేతికత భారీ డేటాను సేకరించి, గణిత నమూనాలు లేదా అల్గారిథమ్‌ల ద్వారా నమూనాలను గుర్తించి, ఊహలు చేసేందుకు శిక్షణ పొందుతుంది. శిక్షణ తర్వాత, ఈ అల్గారిథమ్‌లు వివిధ అనువర్తనాల్లో ఉపయోగించబడతాయి. కొత్త డేటా నుండి నేర్చుకుంటూ, చిత్రాన్ని గుర్తించటం, భాషా ప్రాసెసింగ్, డేటా విశ్లేషణ వంటి సంక్లిష్ట పనులను మరింత ఖచ్చితత్వంతో నిర్వహిస్తాయి. ఎఐలో ప్రధాన రకాలు ఉన్నాయి. మెషిన్ లెర్నింగ్ డేటా నుండి నేర్చుకుని నిర్దిష్ట పనులను చేస్తుంది. దాని ఖచ్చితత్వం అనుభవంతోపాటు పెరుగుతుంది. డీప్‌లెర్నింగ్ మానవ మెదడును పోలి ఉంటుంది. అది న్యూరల్ నెట్‌వర్క్‌ల ద్వారా సంక్లిష్ట నమూనాలను గుర్తిస్తుంది. వైద్య చిత్రాల విశ్లేషణ, ఉపగ్రహ చిత్రాల్లో కదలికలు, ప్రకంపనలను గుర్తించడం వంటి పనులకు ఉపయోగపడుతుంది. న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్‌ఎల్‌పి) మానవ భాషను అర్థం చేసుకుని, సంభాషించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జనరేటివ్ ఎఐ టెక్ట్, చిత్రాలు, వీడియోల వంటి కొత్త కంటెంట్‌ను సృష్టిస్తుంది. (%జతీమ్ఫ్‌వం ఎశీత్‌వత్%) కళ, వినోదం, మార్కెటింగ్, సాఫ్ట్‌వేర్ మొదలైన అనేక రంగాల్లో, వాటి అభివృద్ధిలో అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ఎఐ ఏజెంట్లు స్వయంచాలకంగా (తమకు తామే స్వయంగా) నిర్ణయాలు తీసుకుంటాయి. ఏజెంటిక్ ఎఐ బహుళ ఏజెంట్ల సమన్వయంతో సంక్లిష్ట పనులను నిర్వహిస్తుంది. ఉదాహరణకు, పరిశోధన లేదా సాఫ్ట్‌వేర్ సమస్యల వంటివి పరిష్కరిస్తుంది. ఎఐ నాలుగు వర్గాలుగా విభజించబడింది: రియాక్టివ్ ఎఐ సమాచారం ఆధారంగా ఫలితాలను ఉత్పత్తి చేస్తుంది. లిమిటెడ్ మెమరీ ఎఐ గత డేటాను ఉపయోగించి ఊహలు చేస్తుంది. థియరీ ఆఫ్ మైండ్ ఎఐ మానవ భావోద్వేగాలను అర్థం చేసుకునే సైద్ధాంతిక సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సెల్ఫ్- అవేర్ ఎఐ యంత్రాలకు మానవ స్థాయి స్పృహను ఇవ్వగల సైద్ధాంతిక దశను కలిగి ఉంటుంది. ప్రస్తుతం, ఎఐ సమస్యలను పరిష్కరించడం, పరిష్కారాలను అభివృద్ధి చేయడం, ప్రశ్నలకు సమాధానమివ్వడం, సూచనలను అందించడం వంటివి చేస్తోంది. 'డ్రాప్‌బాక్స్', 'చాట్‌జిపిటి', 'సౌండ్‌రా' వంటి సాధనాలు మన సమయాన్ని ఎంతగానో ఆదా చేస్తాయి. ఉత్పాదకతను పెంచుతాయి. స్మార్ట్ ఫోన్ అసిస్టెంట్లు, ఇ-కామర్స్ సిఫారసు వ్యవస్థలు, స్వయంచాలక వాహనాలు, మోసం గుర్తింపు, ఆరోగ్య సంరక్షణ, వాతావరణ పరిశోధనలో ఎఐ ఉపయోగించబడుతోంది. ఎఐ కొత్త విద్యుత్ అని ఆండ్రూ ఎన్జీ పేర్కొన్నారు. గూగుల్ మ్యాప్స్, టెక్ట్ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ వంటి రోజువారీ సాధనాల్లో ఎఐ ఇప్పటికే ఉంది. ఎఐ నైపుణ్యాల డిమాండ్ గత దశాబ్దంలో నాలుగు రెట్లు పెరిగింది. ప్రస్తుతం ఎఐ సంబంధిత ఉద్యోగులకు 11 శాతం ఎక్కువ వేతనం లభిస్తున్నాయి. సమాచారం, ఆర్థిక శాఖ, పరిపాలన రంగాలలో ప్రత్యేకంగా ఎఐని ఉపయోగిస్తున్నారు. అనేక ఇతర రంగాలలో ఎఐ వాడకం నానాటికీ అనూహ్యంగా పెరుగుతోంది. ఎఐ డేటా ఎంట్రీ వంటి పునరావృత (రొటీన్) పనులను ఆటోమేట్‌గా వేగంగా పని చేస్తుంది. భారీ డేటాను సైతం విశ్లేషించి, తార్కిక నిర్ణయాలకు సహాయపడుతుంది. చాట్ బాట్‌లు కస్టమర్ డిమాండ్ మేరకు స్ట్రీమ్‌లైన్ చేస్తాయి. జెపి మోర్గాన్ ఒమ్ని ఎఐ ప్లాట్‌ఫారమ్ ఆర్థిక అంతర్ దృష్టులను అందించి, ఖర్చులను తగ్గిస్తుంది. 2028 నాటికి 90 శాతం యజమానులు ఎఐని అమలు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఎఐ ఆటోమేషన్ 25 శాతం ఉద్యోగాలను భర్తీ చేయవచ్చు. కానీ సైబర్ సెక్యూరిటీ, డేటా విశ్లేషణ వంటి కొత్త రంగాల్లో అవకాశాలను మరింత ఎక్కువగా సృష్టించే అవకాశం ఉంది. ఆర్థికం, ఇ- కామర్స్, ఆరోగ్య సంరక్షణ, విద్య, బీమా, న్యాయ సేవలు ఇలా అనేక రంగాల్లో ఎఐ వాడకం విస్తరించుకుంటూపోతుంది. గ్రంథాలయలలో ఎఐ వాడకం ఇంకా ప్రారంభ దశలో ఉన్నప్పటికీ, జ్ఞాన ప్రాప్యతను విస్తరిస్తుంది. చాట్‌బాట్‌లు కస్టమర్ ను గుర్తించటం, నిర్ధారణ చేసుకోవటం, డేటా పర్యవేక్షణ, ఖర్చు ఆదాలో సహాయపడుతునతున్నాయి. కానీ ప్రస్తుతం అసమర్థమైన స్పందనల కారణంగా మానవ లైబ్రరీయన్‌లను పూర్తిగా రీప్లేస్ చేయలేవు. మనిషికి బహు విధాలుగా ఉపయోగపడే సాధనంగా చెప్పచ్చు. ఎఐ సర్క్యులేషన్, కాటలాగింగ్ వంటి పనులను ఆటోమేట్‌గా చేస్తుంది, 'టెక్ట్ టు -స్పీచ్' ద్వారా సౌలభ్యతను మెరుగుపరుస్తుంది, డేటా విశ్లేషణ, విషయ సేకరణ, విషయ నిర్వహణ, మెటా డేటా ఖచ్చితత్వాన్ని పెంచుతుంది. లైబ్రరీయన్‌లు ఎఐని గురించిన అవగాహను పెంచుకోవాలి. దానికి సంబంధించిన జ్ఞానాన్ని లోతుగా పొందాలి. అందుకు వర్క్‌షాప్‌లు, శిక్షణా తరగతులు ఎక్కువగా నిర్వహించాలి. ఎఐ పై ప్రపంచ వ్యాప్తంగా అనేక విధాలుగా పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిలో అప్ డేట్ వర్షన్లు గురించి లైబ్రేరియన్స్ ఎప్పటికపుడు తెలుసుకుంటూ ఉండాలి. ఎఐని బాధ్యతాయుతగా ఉపయోగించాలి. గమనించాల్సిన విషయాలు: ఎఐ ఎల్లప్పుడూ ఖచ్చితమైనది కాదు. ఎఐ పై మానవ తనిఖీ, పర్యవేక్షణ అవసరం. న్యాయ శాస్త్రంలో, పరిశోధనా రంగాలలో దీనిని జాగ్రత్తగా ఉపయోగించాలి. ఎందుకంటే ఇది కొన్ని తప్పుడు సమాచారాన్ని ఉత్పత్తి చేయవచ్చు. దీనికి వేగంగా సమాచారాన్ని తీసుకుని విశేషణ చేస్తుంది. అయితే అది విషయాన్ని నేర్చుకునే సమయంలో తప్పు సమాచారం ఇస్తే దానినే యథాతథంగా నేర్చుకొని తప్పు సమాధానమే మనకు ఇస్తుంది. రఫ్ డ్రాఫ్ట్‌లు, రాయడంలో లోపాల తగ్గిస్తుంది. పదేపదే చేయవలసిన రొటీన్ పునరావృత పనులకు ఎఐ ఉపయోగపడుతుంది. కానీ, అది ప్రస్తుత పరిస్థితుల్లో భావోద్వేగాలను వ్యక్తీకరించలేదు. భవిష్యత్తులో చెప్పలేం. అందుకే దీనికి మానవ స్పర్శ అవసరం. ఎఐ సాక్షరత పాఠశాల పాఠ్యాంశాల్లో భాగం కావాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది భవిష్యత్తు కెరీర్‌లకు ఉపయోగపడుతుంది. సామాజిక అభివృద్ధికి అది కీలకం కానుంది. ఎఐని గురించి ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. దీనిని సమర్థవంతంగా ఉపయోగించడానికి నిరంతర శిక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి అవసరం ఉంటుంది. లైబ్రరీలు, విద్యా సంస్థలు ఎఐని సమీకరించడం ద్వారా డిజిటల్ సామర్థ్యాన్ని,ఆవిష్కరణలను పెంపొందించగలవు. ఎఐ మన జీవితాలను, పని వాతావరణాన్ని, విద్యను వేగంగా మార్చివేస్తోంది. అలాగే దీనిని బాధ్యతాయుతంగా ఉపయోగించడం ద్వారా మనం భవిష్యత్తును మరింత సమర్థవంతంగా, సమగ్రంగా రూపొందించగలం.

# నైపుణ్యాలే సమకాలీన యువతకి విజయ బాటలు

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూలై 15న "ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం" ఘనంగా నిర్వహించ బడుతోంది. ఇది కేవలం ఒక దినోత్సవం మాత్రమే కాదు, నైపుణ్య శిక్షణపై అంతర్జాతీయ దృష్టిని కేంద్రీకరించే ముఖ్యమైన మౌలిక ఆవశ్యకతను గుర్తుచేసే రోజు. యువతకు తగిన నైపుణ్యాలు అందించకుండా దేశ అభివృద్ధి సాధ్య పడదన్న సత్యాన్ని ఈ సందర్భంగా మరొసారి గుర్తు చేస్తారు. ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి 2014లో అధికారికంగా ప్రకటించింది. శ్రీలంక ప్రభుత్వం సూచించిన తీర్మానానికి 50కి పైగా దేశాలు మద్దతివ్వగా, 2015లో మొదటి సారిగా జూలై 15న ఈ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరిపారు. దీని ప్రధాన లక్ష్యం ు యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకునేలా చేయడం. ప్రపంచ జనాభాలో యువత (15 - 24 వయస్సు) సుమారు 1.2 బిలియన్లుగా ఉండగా, వారిలో లక్షలాది మంది నిరుద్యోగులు. యునెస్కో నివేదికల ప్రకారం, అనేక దేశాల్లో విద్యా వ్యవస్థలు మార్కెట్ అవసరాలకు తగిన నైపుణ్యాలను అందించడంలో విఫలమవుతున్నాయి. దీనివల్ల యువతలో నిరాశ, ఉపాధిలేమి, సామాజిక అసమానతలు పెరుగు తున్నాయి. ప్రస్తుత వేగంగా మారుతున్న ప్రపంచంలో ు డిజిటల్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, గ్రీన్ ఎనర్జీ, ఫిన్‌టెక్, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో నైపుణ్య అవసరం పెరుగుతోంది.




యువత ఈ అవసరాలను తీర్చ గలిగితేనే దేశాలు ప్రపంచ స్పర్ధలో నిలదొక్కు కోగలవు. ఈ నేపథ్యంలో నైపుణ్య శిక్షణ విద్యతో పాటు సమన్వయంగా సాగాల్సిన అంశంగా మారింది. భారత దేశం యువ శక్తితో నిండిన దేశం. అయితే 70 శాతానికి పైగా యువతకు మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలు లేవన్నది ఆందోళనకరాంశం. దీన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం "స్కిల్ ఇండియా మిషన్" ను 2015లో ప్రారంభించింది. "ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన" ద్వారా కోటి మందికి పైగా యువతకు వృత్తి శిక్షణలు అందించ బడ్డాయి. రంగాల వారీగా ు రిటైల్, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ సర్వీసులు మొదలైన వాటిలో శిక్షణా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. కోవిడ్-19 మహమ్మారి అనంతరం నైపుణ్య శిక్షణలో డిజిటల్ మాధ్యమాలు కీలక పాత్ర పోషించాయి. ఆన్‌లైన్ కోర్సులు, వెబినార్లు, వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు యువతకు మరింత అవకాశాలను అందించాయి. ఈ మార్పు శాశ్వతంగానే కొనసాగు తుందనేది నిపుణుల అభిప్రాయం. యువతకు నైపుణ్యాలు అందించడంలో కేవలం సాంకేతిక అంశాలు కాక, భావ ప్రపంచాన్ని తీర్చిదిద్దే జీవన నైపుణ్యాలు ు కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం, నాయకత్వం, సామూహిక సమన్వయం వంటి లక్షణాలపై కూడా దృష్టి పెట్టాలి. ఇదే యువతను కేవలం ఉద్యోగార్థులుగా కాక, ఉద్యోగ అవకాశాలను సృష్టించగల శక్తిగా తయారు చేస్తుంది. ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం కేవలం ఒక రోజు ఉత్సవం కాదు. ఇది ఒక ఉద్యమం దేశభవిష్యత్తు నిర్మాణానికి, సమాజ సమగ్ర అభివృద్ధికి, యువత శక్తిని సద్వినియోగం చేసుకోవడానికి తీసుకోవాల్సిన సంకల్పానికి సంకేతం. యువతకు సరైన దిశలో మార్గనిర్దేశనం చేస్తే వారు సామాజిక, ఆర్థిక రంగాల్లో అద్భుతంగా రాణించ గలుగుతారు.

# సామాజిక సేవలకు ప్రతిరూపం దుర్గాబాయ్ దేశ్‌ముఖ్



ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. దేశభక్తు రాలిగా, సామాజిక సేవా తత్పరు రాలుగా ... మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగు ప్రజలు గర్వించ దగిన ఉన్నత భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి. వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతా వాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా నిలిచిన ఆ ఉక్కు మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్. ఒక బాలికగా జాతీయోద్యమానికి ప్రేరేపితురాలై, జాతిపిత, చాచా నెహ్రూ లాంటి జాతీయోద్యమ నేతల మన్ననలను అందు కున్నారు. గాంధీజీ ఆంధ్ర రాష్ట్ర పర్యటనకు విరాళాల సేకరణ కోసం కాకినాడ వచ్చినపుడు ఆయన ప్రసంగాన్ని తెలుగులో చేసిన అనువాదానికి గాంధీజీ అభినందనలకు పాత్రు లైనారు. ఆ సందర్భంలో విరాళాలు సేకరించడమే కాక, మహాత్ముడు అడిగితే తన చేతి బంగారు గాజులు కూడా సమర్పించిన త్యాగమయి. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెసు మహాసభలకు టికెట్టు లేకుండా వచ్చిన జవాహర్లాల్ నెహ్రూను అనుమతి లేదని వెనక్కి పంపిన ధీశాలి. దుర్గాబాయ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచు కున్నారు. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం చేశారు. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15 న సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసుల వారికీ విద్యాబోధన అందించారు. బెనారస్ విశ్వ విద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్.ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్ర చదువు పూర్తయ్యాక మద్రాసులో హైకోర్టులో సాధన ప్రారంభించారు. న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష కూడా అనుభవించారు. భారతదేశ రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘు సభ్యురాలు.

ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్ పర్సన్ గా వ్యవహరించారు. 1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా, ఢిల్లీలో బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పని చేశారు. ఆమెను భారతదేశంలో సోషల్ సర్వీస్ మదర్ గా పిలిచేవారు. అనేక మహిళా సంస్థలు, సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషిచేశారు. ఆమె ఆధ్వర్యంలో 1937లో చెన్నపట్నంలో (ప్రస్తుత చెన్నై లో) ఆంధ్ర మహిళా సభ స్థాపించ బడింది. హైదరాబాద్ లో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇప్పటికీ పనిచేసే ఆసంస్థ పేరుతోనే ఆవీధిని పిలుస్తారు. అక్కడ వితంతువులకు,అనాధ స్త్రీలకు చదువు చెప్పించడం, రకరకాల పనులలో శిక్షణ ఇప్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్లుగా తయారు చేసేవారు. రాష్ట్ర మంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు, వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు. లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్నికూడా స్థాపించారు. నర్సింగ్ కాలేజీలను స్థాపించారు. ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి సంపాదకత్వం వహించారు. 1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయ్ తో జరిగింది. అది ద్వితీయ, అంతర్రాష్ట్ర, ఆదర్శ వివాహం అయినందున దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లి పత్రంపై నెహ్రూ, ఆచార్య కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు. దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరించారట. ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం బహు అరుదు. 1971లో సాక్షారతా భవన్ ని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1975లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ పురస్కారంతో సత్కరించగా, అదే సంవత్సరం ఆయన సతీమణి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందడం, భార్యా భర్తలు ఇద్దరూ ఒకే ఏడాది పురస్కార గ్రహీతలు కావడం విశేషం. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, 1971 - నెహ్రూ లిటరసీ అవార్డు (వయోజన విద్యాసేవలకు గుర్తింపుగా), యునెస్కో నుండి పాల్ జి. హాఫ్‌మన్ అవార్డు పొందారు. అసమాన ప్రజ్ఞా పాటవాతో చిర కాలం గుర్తుండే కార్యక్రమాలకు పురుడు పోసిన దుర్గాబాయ్ 1981 మే 9వ తేదీన హైదరాబాదులో మరణించారు.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# మాటల మాంత్రికుడు డి.వి.నరసరాజు

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తన రచనతో ఎన్నో మరపురాని చిత్రాలను అందించిన ప్రసిద్ధ రచయిత డి.వి. నరసరాజు. సినీ కథ, సంభాషణల రచయితగా సుప్రసిద్ధులు. ఆయన రచించిన సినిమాలలో హాస్యరసం తొణికిస లాడుతూ ప్రేక్షకుల్ని నవ్వించింది. జన సామాన్య వాడుక లోని పదాలతోనే వాడి హాస్యం వ్యంగ్యం పండించిన కృషీవలుడు డి.వి.నరసరాజు. ఆయన మౌలికంగా నాటక రంగం తెలుగు పలుకు బడిని ఉపయోగించడంలో అందెవేసిన చేయి. డి.వి. నరసరాజుగా ప్రసిద్ధుడైన దాట్ల వెంకట నరసరాజు (జూలై 15, 1920 - ఆగష్టు 28, 2006) రంగస్థల, సినిమా నటుడు, రచయిత, దర్శకుడు. 1920 జూలై 15న గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మండలంలోని తాళ్లూరులో జన్మించాడు. ఆయన హేతువాది. నరసరాజు గుంటూరులోని హిందూ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసుకొని, హిందూ కళాశాలలో ఇంటర్ తర్వాత మద్రాసు లయోలా కళాశాల నుండి బి.ఏ పూర్తి చేశాడు. ఇప్పుడు విజయవాడలో కలసి పోయిన ముత్యాలంపాడు గ్రామంలో తొలి గ్రాడ్యుయేట్ దాట్ల వెంకట నరసరాజు. నాటక రచయితగా జీవితాన్ని ప్రారంభించాడు. సినిమాల లోకి రాకముందు నాటక రచయితగా పేరు తెచ్చు కున్నాడు. అంతర్వాణి, ఈ ఇల్లు అమ్మ బడును, వాపసు లాంటి సూపర్ హిట్ నాటకాలు రాశాడు. ఈనాడు పత్రికలో కొంతకాలం పనిచేశాడు. మొదటి నుంచి సృజనాత్మక కళల మీదే నరసరాజు దృష్టి. 1951లో పాతాళభైరవి సినిమా వందరోజుల ఉత్సవం సందర్భంగా ప్రదర్శించ బడిన నరసరాజు నాటకం "నాటకం" చూసాడు దర్శకుడు కె.వి.రెడ్డి. ఆయన ప్రతిభ చూసిన దిగ్దర్శకులు కేవీ రెడ్డి తన 'పెద్ద మనుషులు' చిత్రం ద్వారా నరసరాజును చిత్రసీమకు పరిచయం చేశారు. అలా నరసరాజు 1954లో పెద్ద మనుషులు సినిమాతో రచయితగా సినీరంగ ప్రవేశం చేశాడు. ఆ సినిమా విజయవంతం కావడంతో సినీ రచయితగా స్థిరపడ్డాడు. దొంగ రాముడు మూవీకి రచయితగా డి.వి.నరసరాజునే తీసుకున్నారు. గుండమ్మ కథకు మాటలు రాశాడు. రాముడు భీముడును సూపర్ డూపర్ హిట్ కొట్టించాడు. నరసరాజుతో ఎన్టీఆర్‌కు ఎక్కువ సాన్నిహిత్యం ఉండేది. తన స్వీయ నిర్మాణంలో తెరకెక్కిన సాంఘిక చిత్రాలకు ఎక్కువగా నరసరాజుకే స్క్రిప్ట్ బాధ్యతలు అప్పగించేవారు ఎన్టీఆర్. అలా రూపుదిద్దుకున్న చిత్రాల్లో కోడలు దిద్దిన కాపురం ఒకటి. బడి పంతులు డైలాగ్స్ కోసం డబ్బులు తీసుకున్న ఆత్రేయ రాయని స్థితిలో చివరకు నరసరాజు పూర్తి చేయాల్సి వచ్చింది. యన్టీఆర్ హీరోగా రూపొందిన "నాదీ ఆడజన్మే, సి.ఐ.డి., తిక్క శంకరయ్య, బడి పంతులు, వాడే-వీడు, మగాడు, యమగోల, కేడీ నంబర్ వన్, యుగంధర్ లాంటి చిత్రాలలో ఆయన చిరకాలం గుర్తుండేలా రచనలు చేశారు. అక్కినేని హీరోగా రూపొందిన మూగనోము, గృహలక్ష్మి, జై జవాన్, ఇద్దరు అమ్మాయిలు, శ్రీరంగనీతులు, రావుగారిల్లు చిత్రాలకు నరసరాజు రచన చేశాడు. చిత్రపు నారాయణ మూర్తి తీవ్రమైన కష్టాల్లో ఉన్న పరిస్థితి చూసి సాధారణంగా పౌరాణికాలు పెద్దగా అంగీకరించని నరసరాజు భక్త ప్రహ్లాదకు పని చేశారు. రంగుల రాట్నం, రాజ మకుటం లాంటి సినిమాలు ఆయన ఖాతాలోకే వస్తాయి. యమగోల చిత్రంలో చాలా పొలిటికల్ డైలాగులు పేల్చి నరసరాజు జనంతో ఈలలు కొట్టించు కున్నారు. ఎమర్జన్సీ మీద కాంగ్రెస్ పార్టీ మీద చాలా సెటైర్లు రాయగా, తెర మీద చెప్పేది ఎన్టీఆర్ కావడంతో ఆ డైలాగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. నాటకం' అనే నాటకంతో రంగస్థలం మీద సంచలనం సృష్టించిన డి.వి.నరసరాజు తెర మీద కూడా రెండు సినిమాల్లో నటించారు. ఒక సినిమాకు దర్శకత్వం వహించాడు. అలా నరసరాజు 92కు పైగా సినిమాలకు కథను, మాటలను సమకూర్చాడు. ఆయన దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలలో కారు దిద్దిన కాపురం ఒకటి. వి.వి. సత్య నారాయణ తొలి చిత్రం చెవిలో పువ్వులో నరసరాజు హీరోయిన్ సీత తాతగా నటించారు. మనసు-మమత చిత్రంలోనూ ఓ కీలక పాత్ర పోషించారు నరసరాజు. ఈయన చివరి సినిమా 2006 లో విడుదలైన మాయా బజార్. ఆయన 2006 ఆగష్టు 28న హైదరా బాదులో మరణించాడు.

# ఫాదర్ ఆఫ్ కెమటాలజీ కొలచల సీతారామయ్య

కొలచల సీతారామయ్య (జూలై 15, 1899 - సెప్టెంబరు 29, 1977) ఆయిల్ టెక్నాలజీ పరిశోధక నిపుణులు. యంత్రాలు, వాహనాలలో యంత్ర భాగాల ఘర్షనను నిరోధించే కందెనలు (లూబ్రికెంట్స్) మీద పరిశోధనలు చేసి కెమటాలజీ (మోటారు ఆయిల్స్, కందెనలకు సంబంధించిన రసాయన శాస్త్రము) కు పునాది వేసిన రసాయన శాస్త్రవేత్త. ఆయనను ఫాదర్ ఆఫ్ కెమటాలజీ అంటారు. ఆయన కృష్ణా జిల్లా లోని ఉయ్యూరు గ్రామంలో జన్మించారు. ఆయన జాతీయ భావాలు గల మధ్య తరగతి కుటుంబంలో జూలై 15 1899లో జన్మించారు. మదనపల్లె నేషనల్ కాలేజి (చిత్తూరు) రసాయన శస్త్రాధ్యయనం చేశారు. 1921 లో మద్రాసు విశ్వ విద్యాలయం గ్రాడ్యుయేట్ స్కూల్ లో ప్రవేశించారు. 1924 జూన్ 10 వ తేదీన రసాయన శాస్త్రంలో ఆయనకు మాస్టర్స్ డిగ్రీ ప్రదానం జరిగింది. స్వాతంత్ర్యోద్యమం ముమ్మరంగా జరుగుతున్న కాలంలో ఆస్తినంతటినీ అమ్మివేసి అమెరికా వెళ్లారు. చికాగో యూనివర్సిటీకి వెళ్ళి ఆయిల్ టెక్నాలజీలో పరిశోధన చేశారు. అతి ప్రామాణికమైన సిద్ధాంత రూపకల్పన చేసి పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ అందు కున్నారు. పెట్రోకెమికల్ రంగంలో ప్రైవేటు కంపెనీలో 1925 నుండి 1927 దాకా అమెరికాలో పనిచేశారు. ఆ కాలంలో న్యు హెవెస్ లో గల కంపెనీ ప్రయోగశాలకు ఆయన అధిపతిగా ఉండేవారు. అదే కాలంలో మెల్ విశ్వవిద్యాలయం నుండి డిగ్రీని పొందారు. సానెబాల్స్ సంస్థలో పని చేసిన కాలంలో లూబ్రికెంట్ ల నాణ్యతను పెంచే ఉత్పత్తులను కనుగొన్నారు. ఈ పరిశోధనల ఫలితాలన్నింటికి పేటెంట్ హక్కులు లభించిన ఖ్యాతి సీతారామయ్యకు దక్కింది. 1930 డిసెంబర్ 17 న కోలాచల సీతా రామయ్య సోవియట్ యోనియన్ రాజధాని మాస్కో నగరం చేశారు. అనతి కాలంలోనే భూ పరిశోధకునిగా ప్రసిద్ధి పొందిన ఒక విద్యావేత్త అయిన "గుచికిక్"తో పరిచయం యేర్పడింది. ఆయన రష్యా ప్రభుత్వ ఆయిల్ రీసెర్చి ఫౌండేషన్ డైరక్టరు. ఆ దేశంలోని వోల్గా ప్రాంతం నుంచి ఉరల్స్ ప్రాంతం వరకు గల భూగర్భంలో నూనె నిల్వలు అపరిమిత స్థాయిలో ఉన్నట్లు సీతా రామయ్యకు తెలుపుతూ పరిశోధనలలో తనకు సహకరించ వలసినదిగా పోత్సహించారు. సీతా రామయ్యకు గల ఆయిల్ కెమికల్ సైన్సు రంగంలో ఉన్న పరిశోధనానుభవం, కృషి సాఫల్యతల గూర్చి తెలుసుకొన్న గుచికిక్ మరింత మద్దతునిచ్చి, దేశ పౌరసత్వాన్ని లభింపజేసి, ఆయిల్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ లోని లూబ్రికెంట్స్ రీసెర్చి డివిజన్ కు డైరక్టరుగా నియమింప జేశారు. ఆ పరిణామం సీతారామయ్య పరిశోధనా జీవితాన్ని వ్యక్తిగత జీవితాన్ని సమూలంగా మార్చివేసింది. ఆయన పేరు "కాన్‌స్తాంతిన్ సెర్లియేవిచ్"గా రూపాంతరం చెందింది. రష్యనుగా మారి, జీవితంలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. సోవియట్ రష్యా దేశంలోని ఆయిల్ వనరులు ఉన్న ఆయిల్ రిఫైనరీస్ ఉన్న ప్రాంతాలలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధునిక సాంకేతిక విధానాలను ప్రవేశ పెట్టడానికి అధ్యయనాలు నిర్వహించి కృషిచేశారు. అనతి కాలంలోనే ఆ ప్రభుత్వ గుర్తింపు పొందారు. ఆటోమొబైల్, మోటార్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లోని ఆయిల్ రీసెర్చి డివిజన్ కు హెడ్ గా నియమితులయ్యారు. DKNAMI అనే పేరుతో క్రొత్త పరికరాన్ని తయారు చేయడం. తర్వాత మీడియా సిద్ధాంతం ఆవిష్కరణ, తర్వాత కాలంలో సైన్స్ లో కొత్త అధ్యాయం ఆరంభమైంది. కొంతకాలం గడిచిన తర్వాత దానికి కెమోటాలజి అనే ఒక ప్రత్యేకమైన పేరు వచ్చింది. రామయ్య పరిశోధనలతో లూబ్రికంట్ చరిత్రలో విప్లవమే వచ్చింది. అందుకే రామయ్య "కెమోటాలజీ పితామహుడు" అయ్యారు. అన్ని రకాల శీతోష్ణస్థితిలో సమర్థవంతంగా పని చేసే ప్రత్యేక కిరోసిన్ ఇంధనాన్ని తయారు చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

## ● రాష్ట్ర నాయకుడు జె .సురేందర్ కుమార్







జగిత్యాల ,జులై 14(వుదయం విలేకరి):జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా నూతన కార్యవర్గ సభ్యులు పని చేయాలని రాష్ట్ర యూనియన్ కార్యవర్గ సభ్యుడు సురేందర్ కుమార్ సూచించారు.

ఈనెల 9న నిర్వహించిన టియుడబ్ల్యూజే (ఐ జేయు) జిల్లా శాఖ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల పరిచయ కార్యక్రమం సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ భవనంలో జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి ఇమ్రాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల చారి, రాష్ట్ర మీడియా సెల్ సభ్యులు టీవీ సూర్యం, దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు ఆదిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేందర్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా నూతన కార్యవర్గం కృషి చేయాలని పిలుపునిచ్చారు.యూనియన్ నాయకులు మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ సమావేశాలను క్రమం తప్పకుండా ప్రతి నెల ఏదో ఒక మండల కేంద్రంలో నిర్వహిస్తూ స్థానిక జర్నలిస్టుల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాల న్నారు.జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల వరకే విభేదాలు ఉంటా యని,ఎన్నికల అనంతరం అందరం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జర్నలిస్టులకు యూనియన్ నుండి గుర్తింపు కార్డులతో పాటు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేం దుకు కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ,హైదర్ ఆలీ,
ఆల్లె రాము, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహ కార్యదర్శులు చంద్రశేఖర్, చింతల నరేష్,మహిళా కార్యవర్గ సభ్యురాలు బత్తిని.పవిత్ర సంపత్ ,కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీ డాక్టర్ మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గట్టు క్లాస్ వన్ కాంట్రాక్టర్ యు కృష్ణమూర్తి



(గద్వాల జులై 14 వుదయం ప్రతినిధి) : సోమవారం రోజు హైదరాబాద్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవి నివాసంలో కలిసి ఆయనకుశాలువా పుష్ప కుచ్చతో శుభాకాంక్షలు తెలియజేసిన గట్టు క్లాస్ వన్ కాంట్రాక్టర్ యు కృష్ణమూర్తి ఎంపీ డాక్టర్ మల్లు రవికి జన్మదిన వేడుకలు సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వారితోపాటు రిటైర్డ్ ఎంఈ ఓ యు సత్యనారాయణ పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మంచి మనసు చెరగని చిరునవ్వు ఆయన సొంతమన్నారు. కల్లాకపటం తెలియని వ్యక్తిత్వం, కల్మషం లేని ఆదరణ, చెడు తలంపు ఎరుగని మనస్తత్వం ఆయనదన్నారు. ప్రేమాభిమానాలు కురిపించే నైజం ఆయన సొంతం.ఇవన్నీ కలబోసే ఏకైక వ్యక్తిత్వం కలిగిన ఆపదలో ఉన్నవారికి అపన్న హస్తం అందిస్తూ సాయం కోరిన వారికి చేయూతనిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు ఎటువంటి ఆపద వచ్చినా వెంటనే స్పందిస్తూ కల్మషంలేని చిరునవ్వుతో,పసిపాప లాంటి మనస్తత్వంతో అందరినీ కలుపుకొని పోతూఅన్నివేళలా కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల సమస్యల పై పోరాటం చేయడానికి సైతం వెనకడుగు వేయకుండా రాజీ లేని పోరాటం చేస్తూ ప్రతిరోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రజల మనసుల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర ప్రజలఅందరి ఆశీస్సులతో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా గట్టు క్లాస్ వన్ కాంట్రాక్టర్ యు కృష్ణమూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాస్థాయి కామిక్ రైటింగ్ రెండో స్థానంలో కృష్ణవేణి



నారాయణపేట టౌన్ జూలై 14( వుదయం ప్రతినిధి) జిల్లాస్థాయి కామిక్ రైటింగ్ పోటీలలో రెండో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ కృష్ణవేణి గెలుపు పొందినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి తెలిపారు.

సోమవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నారాయణపేటలోప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఎస్సీఈఆర్టీ తెలంగాణ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కామిక్ రైటింగ్ పోటీలు నిర్వహించినారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా ఎక్కువ సంఖ్యలో జిల్లాస్థాయిలో పోటీలో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ వెంకటేష్, ఏఎంవో విద్యాసాగర్, శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారులు హెచ్ భాను ప్రకాష్, సత్యనారాయణ సింగ్, మండల విద్యాధికారి బాలాజీ, కనకప్ప వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్జీలను స్వీకరించిన కలెక్టర్

ఆదిలాబాద్, జూలై 14(వుదయం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్డీవో వినోద్ కుమార్ ఉన్నారు.

## ఐదు దరఖాస్తులను స్వీకరించాం

బోథ్, జూలై 14(వుదయం ప్రతినిధి): ప్రజావాణిలో ఐదు దరఖాస్తులను స్వీకరించామని స్థానిక తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో కుమార్ షరీఫ్ తెలిపారు. సోమవారం జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి వారి దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణిని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పాఠాలు చదివించిన కలెక్టర్

వేములవాడ,జూలై 14(వుదయం ప్రతినిధి): తిప్పాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో అన్ని పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు.

## కల్తీకల్లు అరికట్టి దోషులను శిక్షించాలి

చొప్పదండి, జూలై 14(వుదయం ప్రతినిధి): కల్తీ కల్లును అరికట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బుర్ర పరశురామ్ గౌడ్ సోమవారం డిమాండ్ చేశారు. హైదరాబాదులో కల్తీ కల్లు తాగి నిరుపేదలు మరణించడం బాధాకరమన్నారు. రూ. 50 లక్షల చొప్పున నష్టపరిహారం బాధ్యుల నుంచి ఇప్పించాలని కోరారు. ఇటువంటి సంఘటనల వల్ల గీత కార్మికులపై, సక్రమంగా నడిపే కల్లు డిపోలపై చెడు ప్రభావం పడుతుందని అన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన దమ్మపేట మనవేధిక సంక్షేమ సంఘం

## మాజీ ఎం.పి.పి, మాజీ సర్పంచ్ కీ.శే. పానుగంటి సత్యం జ్ఞాపకార్థం



దమ్మపేట, జూలై 14(వుదయం ప్రతినిధి): దమ్మపేట గ్రామములో గల నెమలిపేట, దమ్మపేట, బంజారా కాలనీ, కొత్తపేట, అర్బన్ కాలనీ, మల్లారం, నల్లకుంట ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం దమ్మపేట మనవేధిక సంక్షేమ సంఘం వారు ఇరవై వేల రూపాయలు విలువ చేసే నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనవేధిక సంఘం సలహాదారులు దమ్మపేట మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ తనయుడు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ అద్భుతంగా, గౌరవంగా ఉంటుంది అన్నారు. దాతలు ఇస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మనవేధిక సంఘం చేస్తున్న సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా గ్రామానికి ఎన్నో మంచి కార్యక్రమాలు మనవేధిక సంఘం ద్వారా చేయాలని అనుకుంటున్నాము అన్నారు. ఎంపీపీఎస్ కొత్తపేట పాఠశాలలో మనవేధిక సంఘం సభ్యులతో కలిసి దమ్మపేట లిడిసిసిబి బ్యాంకు మేనేజర్ చింతలపూడి రూప పుట్టినరోజు సందర్భంగా వారు కూడా పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు పెట్టుకునే బ్యాగులను, పండ్లను పంచారు, ఈ కార్యక్రమం చేయడానికి ప్రోత్సాహం ఇచ్చిన దమ్మపేట మండల విద్యాధికారిణీ కీసరి లక్ష్మీ, నెమలిపేట ఎంపీపీఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్కే. షాహిన్, ఉపాధ్యాయురాలు ఇ.సమత, దమ్మపేట ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు వి.పార్వతి, ఉపాధ్యాయులు పి.కృష్ణ, మహమ్మద్ చాంద్ పాషా, బంజారా కాలనీ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు సి.హెచ్. సుజిత, ఉపాధ్యాయులు ఎం. సౌమ్య, ఎంపీపీఎస్ అర్బన్ కాలనీ ప్రధానోపాధ్యాయురాలు షేక్ తస్లీమా, ఉపాధ్యాయులు రుద్రం ప్రభాకరరావు,
కొత్తపేట ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ఎస్కే.మస్తాన్, ఉపాధ్యాయులు టి. నాగమణి, మల్లారం ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్. వీరమ్మ, పి. నాగమణి, కే. పద్మ, నల్లకుంట ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు డి. రాధా ఉపాధ్యాయురాలు బి.విజయలక్ష్మి లకు మన వేదిక సంక్షేమ సంఘం సభ్యులు ప్రతిఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనవేధిక సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు కొప్పుల వెంకటరమణ, నిర్వాహకులు ఆరేపల్లి మహాలక్ష్మి, చిలుకబత్తుల ప్రశాంత్, సలహాదారులు పానుగంటి రామారావు, లక్ష్మణ్ గౌడ్, వేణు, కొప్పుల నాగరాజు, వరలక్ష్మీ సభ్యులు దాసరి సోమేశ్వరరావు, ఈడా ఏసులక్ష్మి, దాసరి భాగ్యలక్ష్మి, దాసరి సునీల్, సంధ్య, నాగమణి, రాములమ్మ, లక్ష్మి, రాజమ్మ, కవిత, కొనకళ్ళ చక్రధరరావు, నాగు తదితరులు పాల్గొన్నారు.

# వి ఎచ్ పి ఎస్ మండల అధ్యక్షులుగా వీరగంటి సమ్మయ్య



జయశంకర్ భూపాలపల్లి జులై 14(వుదయం ప్రతినిధి)
వి ఎచ్ పి ఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడిగా వీరగంటి సమ్మయ్య ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్ ప్రకటించారు సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు చేసి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల కమిటీని నియమించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మండల అధ్యక్షుడిగా వీరగంటి సమ్మయ్యను ఏకగ్రీవంగా నియమించారు అదే క్రమంలో ఉపాధ్యక్షుడిగా చిటికేసి వెంకటేశ్వర్లు.ప్రధాన కార్యదర్శిగా కొమురమ్మ కార్యదర్శిగా చేకూర్తి రాజబాబు కోశాధికారిగా చింతకుంట నాగమణి ప్రచార కార్యదర్శిగా చిటికేసి చంద్రమోహన్ ను నియమించారు ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నూతన కమిటీలు వేస్తున్నామని వితంతువులకు వృద్ధులకు 4000 పింఛన్ ఇవ్వాలని వికలాంగులకు 6000 పింఛన్ ఇవ్వాలని మేనిఫెస్టో లో పెట్టిన విధంగా వికలాంగులకు పింఛన్లు పెంచుతామని చెప్పిన రేవంత్ రెడ్డి తక్షణమే పింఛన్లు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ వికలాంగులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ వికలాంగుల కోసం ఎంతో త్యాగం చేసిందని మందకృష్ణ మాదిగ పోరాటం ద్వారానే ఇవి సాధ్యమని అన్నారు అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కులను కాల రాయకుండా తక్షణమే అమలు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు మంతిని రవితేజ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం, కోలుగురి శ్రీకాంత్ లింగాల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు

# అయిజ మండల కేంద్రంలో నూతన గ్రంథాలయ బిల్డింగ్ ను మంజూరు చేయాలి

## జిల్లా బి ఆర్ ఎస్ వి కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



అలంపూర్ జూలై 14 (వుదయం ప్రతినిధి) గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ నారాయణకి పాఠకులతో కలిసి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య కొత్త లైబ్రరీ భవనం కొరకు వినతిపత్రంను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ అయిజ మండలం విస్తీర్ణం పరంగా చాలా పెద్ద మండలం. దాదాపు ఐజ మండల కేంద్రానికి 60 గ్రామాలు అనుబంధంగా ఉన్నాయి. ఇంతవరకు ఈ మండలంకు సంబంధించి గ్రంథాలయంకు స్థలం గాని బిల్డింగ్ గాని మంజూరు చేయలేదు. కావున తక్షణమే స్థలం ను కేటాయించి బిల్డింగ్ ను మంజూరు చేయాలని తెలిపారు. ఇప్పుడున్న అద్దె బిల్డింగ్ లో చాలా సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి. మహిళలకు బాత్రూమ్స్ లేకపోవడం వల్ల వారు లైబ్రరీకి రావడమే బంద్ చేసినారు. గ్రంథాలయ భవనం రోడ్డు ప్రక్కన ఉండడం వల్ల సౌండ్ పొల్యూషన్, విపరీతమైన దస్టు లోపలికి రావడం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉందని పాఠకులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఈ అద్దె బిల్డింగును సౌకర్యాలు ఉన్న చోటుకు తరలించి వసతులు కల్పించాలని అని అన్నారు. ఇప్పుడున్న లైబ్రరీ సెక్రటరీ గానీ చైర్మన్ గానీ మండల కేంద్రాల్లో ఉన్నటువంటి గ్రంథాలయాల పైన పర్యవేక్షణ చేయకపోవడం దుర్మార్గమని, ఇక్కడ ఉన్నటు వంటి లైబ్రరీయన్ రెగ్యులర్ గా రాకపోవడం వల్ల లైబ్రరీ పరివేక్షణ క్షీణించింది అని అన్నారు. ఉన్న లైబ్రరియన్ కూడా సరిగా రాకపోవడం, పని చేయకపోవడం వల్ల లైబ్రరీలో ఎక్కడికక్కడ బుక్కుల పైన దుమ్ము పేరు కొనిపోయి అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. తక్షణమే వేరే బిల్డింగ్ లోకి గ్రంథాలయాన్ని మార్చాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠకులు రమేష్, శ్రీరామ్, విజయ్, శేఖర్, రాజు, దేవేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకు సైనికురాలిగా పనిచేయాలి

## గురునాథ్ రెడ్డి, పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట టౌన్ జూలై 14( వుదయం ప్రతినిధి) సమాజ శ్రేయస్సుకు నిరంతరం సైనికురాలుగా పని చేస్తూ లయన్స్ క్లబ్ సేవాలను ప్రతి గడపకు అందేవిదంగా కృషి చేయాలని పోలీస్ హౌసింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణిక రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 48సంవత్సరాల నుండి మొదటి సారిగా మహిళా అధ్యక్షురాలుగా సరిత హరి నారాయణ్ బట్టడ్ ఎంపికవ్వడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ సేవాలు పేదలకుఅందేలా మరింత విస్తృతం చేయాలని తన వంతు గా పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి పోలీస్ హౌజింగ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చేర్మెన్ గుర్నాథ్ రెడ్డి అన్నారు. 2 నిరుపేద మెడికల్ విద్యార్థులతోపాటు 2ఇంజనీర్ విద్యార్థులకు పెద్ద మొత్తంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం తో పాటు వనమాహొత్సవకార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం కళాశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, చిరు వ్యాపారస్తులకు గొడుగులు,పేదలకు దుప్పట్లు పట్టణంలోని స్మశాన వాటికకు వాటర్ ట్యాంక్ పంపిణి చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్, కార్యదర్శి సాయినాథ్,కోశాధికారి టి రాధ, ఉపాధ్యక్షులు రవిగౌడ్ తో పాటు సభ్యులను పాస్ట్ గవర్నర్ మనోహర్ పురోహిత్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి,పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్,బీస్మా రాజ్ ఫౌ%శీ% డెషన్ చేర్మెన్ రాజ్ కుమార్ రెడ్డి, పీఆర్కే నాగరాజు, ఎంవి చారి, రాము, పరిటాల, గందె ఉమాకాంత్, వైద్యులు, వ్యాపారస్తులు, బులియన్ మార్చంట్ మహేశ్వరీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ జూలై 14( వుదయం ప్రతినిధి) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాస సంపుటి ఆవిష్కరించిన కేయూ విసి!



హనుమకొండ, జూలై 14(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి సామాజిక, విద్య, వైద్య,ఆర్థిక, వ్యవసాయ రంగం పై రచించిన వ్యాస సంపుటి పుస్తకం సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సామాజిక, ఆర్థిక, వ్యవసాయ రంగాలపై అవగాహన పెంపొందించుకొని వ్యాసాలు రచించడం ఒక మంచి సాంప్రదాయమని, సమాజంలో నెలకొన్న అంశాలను ఎన్నుకొని రచించడం గర్వించదగ్గ విషయం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేయూ రిజిస్టర్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ సామాజిక అవగాహనను కలిగి ఉన్న వ్యక్తులు మాత్రమే ఇటువంటి రచనలు చేయగలరని ఆయన అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుకరి జ్యోతి మాట్లాడుతూ అధ్యాపకులు సామాజిక సమస్యలను అవగాహన చేసుకుని రచనల ద్వారా సమాజానికి తెలియజేయడం మంచి కార్యాచరణ ప్రణాళికాన్ని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ హరికుమార్, సీనియర్ పాత్రికేయులు డి రమేష్ , కేయూ పీఆర్ఓ డాక్టర్. పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క హామీతో పేదోడి సొంత ఇంటి కలను నిజంచేస్తున్న ఇందిరమ్మ ఇల్లు:సూరం శెట్టి కిషోర్



మధిర జూలై 14 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సౌజన్యంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు మధిర మండలం రొంపిమల్ల గ్రామంలో శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు పాదయాత్రలో భట్టి విక్రమార్క ఇల్లు లేని కుటుంబాలను సందర్శించి వారికి ఇచ్చిన హామీలను భాగంగా ఈరోజు పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరిస్తుండడం అనేది నిజంగా అభినందనీయం,ఇది పండుగలాంటి వాతావరణం అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,హౌసింగ్ ఏఈ అక్తర్ పంచాయతీ సెక్రెటరీ,ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి,మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల కిరణ్ కుమార్,మాజీ సర్పంచ్ వులి బండ్ల చిట్టిబాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు, రొంపిమల్ల గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లమండల శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ షేక్ మదార్ సాహెబ్,గూడూరు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైరా ఎసిపి రెహమాన్ ని కలిసిన హ్యూమన్ రైట్స్ సభ్యులు



మధిర జూలై 14 (వుదయం ప్రతినిధి) వైరాఎ.సి.పి.రెహమాన్ హ్యూమన్ రైట్స్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం ఈ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని,ప్రతి మండల కేంద్రం లో ఆశా కార్యకర్తలకు, డ్వాక్రా మహిళలకు,అంగన్వాడీ టీచర్ లకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, హైస్కూల్ విద్యార్థులకు మానవ హక్కులు,చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని ఎ.సి.పి కి వివరించారు. ఈ సందర్బంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా చేస్తున్న కార్యక్రమాల ఎ.సి.పి రెహమాన్ సొసైటీ సభ్యులను అభినందించారు. ఎ. సి. పి రెహమాన్ ని హ్యూమన్ రైట్స్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ,నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట వెంకట్, స్టేట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కన్నెపోగు వెంకటేశ్వర్లు (కె.వి.ఆర్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్ కువ్వారపు విజయరావు,రాష్ట్ర జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కోటఅంజయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ గంజాయి కుమారి, వైరా మండల అధ్యక్షురాలు బుడిగి సునీత పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను నియంత్రించడంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు ముఖ్యపాత్ర పోషించాలి

- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ .

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 14 ( వుదయం జిల్లా ప్రతినిధి) మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కేరమేరి మండలంలోని మోడీ ఆశ్రమ పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "మాదక ద్రవ్యాలు వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తాయి. విద్యార్థులు, యువత ఈ ప్రమాదకర వలలో చిక్కుకోకుండా జాగ్రత్తపడాలి. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఉంచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలి. మంచి అలవాట్లు, మంచి క్రమశిక్షణ మాత్రమే మన జీవితాన్ని సానుకూలంగా మార్చగలవు" అని అన్నారు. అలాగే, మాదక ద్రవ్యాల వినియోగం, వాటి ప్రభావం, శారీరక, మానసిక హానులపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నమన్నారు. పోలీస్ శాఖ ఎప్పుడూ విద్యార్థులకు మద్దతుగా ఉంటుందని, అవసరమైన సలహాలు, సహాయానికి సిద్ధంగా ఉంటుందని, విద్యార్థినిలు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ కి గురి అయినట్లయితే వెంటనే పోలీసులు సంప్రదించాలని ఎస్పీ తెలియజేశారు. డ్రగ్స్ గురించి ఎలాంటి విషయమైనా విద్యార్థులకు లేదా వారి తల్లిదండ్రులకు తెలిస్తే వెంటనే 1908 లేదా 8712670551 నెంబర్ కి కాల్ చేసి తెలపాలని అన్నారు. విద్యార్థులచే మాదకద్రవ్యాల నియంత్రణ గురించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో పాటు ఎస్పీ జామ మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ ప్రకాష్, వాంకిడి సీఐ సత్యనారాయణ, కెరిమెరి ఎస్సై మధుకర్,పటేల్ ఆత్రం లక్ష్మణ్, పాఠశాల హెడ్మాస్టర్ ప్రేమ్ దాన్, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఆషాడమాసం గోరింటాకు సంబరాలు

-దేవతల కాలం నుండి వస్తున్న సాంప్రదాయం

-ధనలక్ష్మి కిట్టి పార్టీ



ధర్మపురి జూలై 14 (వుదయం విలేకరి): దేవతలకాలం నుండి వస్తున్న ఆచారం గోరింటాకు సంప్రదా యాన్ని పాటిస్తూ మహిళలు కొనసాగిస్తు వస్తున్నారని ధనలక్ష్మి కిట్టి పార్టీ మహిళలు తెలిపారు. ఆషాఢమాసం సందర్భంగా ధనలక్ష్మి కిట్టి పార్టీ మహిళలు ఆదివారం వాల.శ్రీలత నాగేశ్వర రావు ఇంటివద్ద గోరింటాకు పండుగ సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ పూర్వం దేవతల కాలంనుండి గోరింటాకు సాంప్రదాయం ఉందని, దేవతల కాలంలో గోరింటాకును చెలికత్త లతో కలిసి పార్వతీదేవి పెట్టుకొని ఎర్రగా పండిన చేతులను చూసి మురిసిందని అన్నారు. గోరింటాకు అందానికి కాకుండా ఆరోగ్యానికి కూడా ఔషధం లాగా పనిచేస్తుంద ని గోరింటాకులో ఆరోగ్యానికి మేలు చేసే విధంగా ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని తెలిపారు. ఈ గోరింటాకు కార్యక్రమంలో ధనలక్ష్మి కిట్టిపార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# చదువుకున్న పాఠశాలకు టేబుల్స్, కుర్చీలు విరాళం

-పూర్వ విద్యార్థులు



ధర్మపురి జులై 14(వుదయం విలేకరి): మండలంలోని తుమ్మెనాల గ్రామంలో సోమవారం ప్రాథమిక పాఠశాలకు ఎస్ఎస్సి 2012-13 విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలపై ప్రేమాభి మానంతో పాఠశాలకు సుమారు 25 వేల రూపాయల విలువగల టేబుల్స్, కుర్చీలు,విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు కాశెట్టి. శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల మౌలిక సౌకర్యాల కల్పన కొరకు పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందించదగిన విషయమని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, ఉపాధ్యాయులు కాసర్ల రమణ, పెండ్యాల రాజేష్,శిరీష,లక్ష్మి పాల్గొన్నారు.

# అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘ గురు పురస్కారాలు



గద్వాల జూలై 14 (వుదయం ప్రతినిధి) అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘ గురు పురస్కారాలు ఈనెల 15వ తారీఖున ఆంధ్ర ప్రదేశ్ లోని నరసారావు పేట లో జరుగుతాయని సంఘ నిర్వాహకులు తెలిపారు. ఇట్టి గురు పురస్కారానికి మల్దకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రాహ్మణ ప్రధాన అర్చకులు సహస్రాధిక (1050) విగ్రహ ప్రతిష్టాపన రమేషాచారి ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఇంద్రకంటి ప్రసాద శర్మ సిద్ధాంతి, టెక్నికల్ డైరెక్టర్ బ్రహ్మశ్రీ లంకా ప్రసన్న కుమార్ లు తెలిపారు. ఈనెల 15న నరసరావు పేట లోని కాసు కళ్యాణమండపంలో సన్మాన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. పంచాంగం ఈనెల 13, 14వ తేదీలో అఖిలభారత పంచాంగ కర్తల నిష్ణాతుల సమావేశం జరుగు తుందన్నారు. రమేషాచారి సన్మానం పట్ల దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి, బ్రాహ్మణ సంఘం నాయకులు దీరేంద్ర దాస్, పట్వారి అరవిందరావు, రాఘవేంద్ర స్వామి, మఠాధికారి మధుసూదనా చారి, మనూరు ప్రహ్లాద చారి, బాబురావు, వెంకోబరావు, ముకుందరావు, అశోక్, కైలాసరావు, చంద్రశేఖర రావు నాగరాజు శర్మ, చక్రధరచారి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు ఏకగ్రీవ ఎన్నిక



ధన్వాడ మండల కేంద్రంలోని సోమవారం రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు చీరాల సుధాకర్ రెడ్డిని ఏకగ్రీవం ఎన్నుకున్నందుకు ధన్వాడ మిత్ర బృందం పూలమాలతో మరియు శాలువతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరహరి ఒగ్గు వెంకట రాములు కంచె రాఘవేందర్ చిట్టెం రాఘవేందర్ రెడ్డి రైమాన్ ఖాన్ వెంకటపురం రాము గౌడ్ గోపి కంచె నరసింహులు లక్ష్మయ్య నరేందర్ గౌడ్ ఆనంద్ ఆనంద్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం

-బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి

-బిజెపి మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ



అలంపూర్ జూలై 14 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు లేక గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా తయారైందని బిజెపి మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ అన్నారు. అయిజ మండలం టిటిదొడ్డి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం టిటి దొడ్డి గ్రామాన్ని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి రాగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పూర్తిగా మురికి నీరు రోడ్లపైకి ఎక్కి పారడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేక, కాలువలో పూడిక ఎక్కువ అయినందు వల్ల కాలువలో వెళ్లాల్సిన నీరు రోడ్లపైకి వచ్చి చేరుతున్నాయి. దోమలు, దుర్వాసన వల్ల అక్కడే ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. రాష్ట్రంలో పూర్తిగా గ్రామ పంచాయతీలను పంచాయతీరాజ్ చట్టంను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. అందుకే ఈరోజు గ్రామాలలో ఎలాంటి సంక్షేమ పథకాలు కానీ అభివృద్ధి కార్యక్రమాలు కానీ ఏవి కూడా ప్రజలకు సరిగా అందుబాటు లో లేక నానా అవస్థలు పడుతున్నారు. పల్లెటూరులో పూర్తిగా పారిశుధ్యం పడకేసినదని తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే తెలంగాణ రాష్ట్రంలో వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపినట్లయితే పల్లెలు అభివృద్ధి దిశగా ప్రయాణిస్తాయని తెలిపారు. కాబట్టి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిగెర శివారెడ్డి, ప్రదీప్ స్వామి, నరసన్న గౌడ, శశి కుమార్, గిడ్డన్న, గోపాలు, శంకరన్న, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

# ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

-నేత్ర శిబిరానికి విశేష స్పందన



ధర్మపురి జులై 14(వుదయం విలేకరి): ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ హెచ్ గార్డెన్స్ లో డాక్టర్ భాస్కర్ మదేకర్ నేత్ర వైద్యశాల రేకుర్తి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించారు. రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్ సహాయం తో శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పరీక్షించి అందులో 90 మందికి మోతె బిందువును గుర్తించి శస్త్ర చికిత్స అవసరమని మొదటి విడతలో 50 మందిని హాస్పిటల్ బస్సు లో రేకుర్తి హాస్పిటల కు తీసుకొని వెళ్లారు. పరీక్షలు నిర్వహించిన తదుపరి మంగళవారం వారికి శస్త్ర చికిత్సలు జరిపి తిరిగి ఎల్లుండి వారిని రేకుర్తి హాస్పిటల్ బస్సులోనే ధర్మపురిలో చేర్చడం జరుగుతుంది. మిగిలిన 40 మందిని రెండవ విడుతలో రేకుర్తి హాస్పిటల్ కు శస్త్ర చికిత్సల నిమిత్తం పంపడం జరుగుతుంది. ఈ యొక్క శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి మధ్యాహ్నం ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పిన్న శ్రీనివాస్, మామిడాల రవీందర్, సర్జారావు, పప్పుల శ్రీనివాస్ సహకారంతో పులిహోర పంపిణీ చేశారు. ఈ శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు జరపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ సర్జరావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ వొ జ్జల మోహన్, రంగా హరినాథ్, కట్ట శ్రీహరి, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరసయ్య, ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమార్, ఫాస్ట్ ప్రెసిడెంట్ సంఘీ ఆనంద్ రంగ శంకరయ్య, చిలుక రామన్న,గోపతి వెంకటేశ్వ ర్లు,అప్పాల లింగన్న పైడి మారు తి,డా.విజయ్ కుమార్ పాల్గొన్నా రు.

# రైతులందరూ గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే తాను పరిశ్రమల మంత్రిగా బాధ్యతలో ఉన్న



జయశంకర్ భూపాలపల్లి జులై 14(వుదయం ప్రతినిధి) రైతులందరూ గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే తాను పరిశ్రమల మంత్రిగా బాధ్యతలో ఉన్నానని మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లభించి, రైతాంగం మనుగడ కలగాలంటే మిర్చి పౌడర్ పరిశ్రమ మిర్చి రైతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పరిశ్రమను నిర్వహించడం ఒక్కటే మార్గం అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మహాదేవపూర్ మండలకేంద్రంలోని మిర్చి రైతుల సంక్షేమ సంఘం సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో మంత్రి పాల్గొనగా మిర్చి రైతులు మంత్రి శ్రీధర్ బాబును సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పరిశ్రమకు తగినంత పంటను ఉత్పత్తి చేసే విధంగా సంఘం ప్రయత్నిస్తే తాను శాశ్వత పరిశ్రమ ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను ఒప్పించే పనిచేస్తానన్నారు. రైతులందరూ గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే తాను పరిశ్రమల మంత్రిగా బాధ్యతలో ఉన్నానని, తాను రైతుల సంక్షేమం పట్ల శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు మేసినేని కృష్ణారావు రైతులకు తగినంత యూరియాను సరఫరా అయ్యేలా చూడాలని సంక్షేమ సంఘ ప్రతి స్థలం ఉండగా భవనానికి నిధులు కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తడకల జగదీశ్వర్, వెంకటేశ్వరరావు, ఎర్రవెల్లి లింగారావు, ఒలిశెట్టి సంజీవ్, కవ్వాల శేఖర్, జాడీ గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# గట్టు గ్రామ పంచాయతీ కార్యాలయ స్థల విషయం పై స్టేటస్కో జారీ చేసిన హైకోర్ట్


HIGH COURT FOR THE STATE OF TELANGANA



గద్వాల జులై 14 వుదయం ప్రతినిది : జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రములో గల గ్రామ పంచాయతీ కార్యాలయం మిగులు స్థలం ఖబ్జాకు గురి కావడం పై అధికారులకు ఎన్ని సార్లు కాంప్లెంట్ చేసినా పట్టించుకోవడం లేదని గట్టు గ్రామ ప్రజలు హైకోర్టును ఆశ్రయించగా వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ సంబంధిత అధికారులకు స్టేటస్కో జారీ చేయడమైనదని గట్టు గ్రామ ప్రజలు చెప్పడం జరిగింది. వారిదగ్గర ఏవైతే డాక్యుమెంట్స్ ఉన్నాయో వాటిని చూయించి చలానాలను పొందాలని,వాయిదా వేసిన మోషన్ జాబితాలో జాబితా చేయాలని కోర్టు టైం ఇచ్చినట్లు తెలిపారు.

### గోశాలను తనిఖీ చేసిన కలెక్టర్

సిరిసిల్ల, జూలై 14(వుదయం ప్రతినిధి):: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి వారి (తిప్పాపురం) గోశాలను సోమవారం పరిశీలించారు. గతంలో కోడెలు మృతిచెందిన నేపథ్యంలో కలెక్టర్ గోశాలపై ప్రత్యేక దృష్టి సారించి, గోశాలలో నూతన సిబ్బందిని నియమించి అనునిత్యం పర్యవేక్షిస్తున్నారు. గోశాలలో అభివృద్ధి పనులను, కోడెలను అందిస్తున్న గ్రాసం వివరాలను అడిగి తెలుకున్నారు. వారి వెంట ఈవో రాధా బాయి, గోశాల సిబ్బంది ఉన్నారు.


## పాస్పోర్టు పోయినవి

ఇందారపు.సాంబయ్యరామయ్య, సన్/ఆఫ్. రామయ్య,ఇందారపు రమాదేవిసాంబయ్య, వై/ఆఫ్. సాంబయ్య, ఫ్లాట్ నెం. 702, న్యూ సాయి సప్తర్షి బిల్డింగ్, జై మహారాష్ట్రనగర్, రోడ్ నెం. 1, బోర్వాలిఈస్ట్, ముంబాయి కె/ఆఫ్ ధర్మపురి, జగిత్యాల జిల్లా చెందినాము. ఇందారపు సాంబయ్యరామయ్య పాస్పోర్ట్ నెం. ఎన్8368632, ఇందారపు రమాదేవిసాంబయ్య, పాస్పోర్ట్ నెం. యు7709218 ఒరిజినల్ పాస్పోర్టు హైదరాబాద్ నుండి ధర్మపురికి ట్రావెలింగ్ చేస్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా ఎ దొరికిన ఇచ్చినచో తగిన పారితోషికం ఇవ్వబడును. ఈ క్రింది నెంబర్కు సంప్రదించగలరని మనవి. సెల్: 99302 03464

# అభివృద్ధికి అడ్డుగా మారిన అధికార పార్టీ నాయకులు.

**-నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.**



నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 14. నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన జిల్లా వరంగల్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రాముఖ్యతను తగ్గించినారు అన్నారు. నర్సంపేట లో బిఆర్ఎస్ ప్రభుత్వం లొ వచ్చిన వందల కోట్ల నిధులను పనులను ఆపి పాత పనులను మాధవరెడ్డి సొంత కాంట్రాక్ట్ గా మార్చుకుంటున్నాడని వంద శాతం తండాలలో కొన్ని కోట్ల బిటి రోడ్ల పనులు రద్దు చేశారని చెప్పారు. మీ అవగాహన లేని ప్రభుత్వం రైతు రుణ మాఫీని పూర్తి కాలేదని, అధికార పార్టీ ఎమ్మెల్యే ఒక్క పని చేయలేదని ఇందిరమ్మ ఇల్లు పేరిట కాంగ్రెస్ పార్టీ వసూలు తో దోపిడీ చేస్తున్నారన్నిరు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయితే 15,000 మంది దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని అవినీతికి పాల్పడుతున్నారన్నారు. వడ్లబస్తాకి 5 కిలోలతో రైతుల దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు దోపిడీ చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి రైతులను దోపిడీ చేశారని, అధికార కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లాలో కుక్కలా పోట్లాడుకుంటూ అభివృద్ధిని శూన్యం చేశారు అన్నారు. మన రాష్ట్రంలో వరంగల్ జిల్లాకు ఉన్న ఎంతో ప్రాముఖ్యతను తగ్గించినారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను రద్దు చేస్తుందని, గత ప్రభుత్వం లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను కోరి తెచ్చుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మార్పు పేరుతో రద్దు చేస్తున్నారన్నారు. గ్రామం లో మధ్యలో కనెక్టివిట్ కోసం మంజూరు చేసిన రోడ్లను మార్పు పేరుతో అభివృద్ధి అడ్డుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల మధ్య కుక్కల కొట్లాట గా మారింది. సొంత కాంట్రాక్ట్ పనుల కోసం పాత పనులను రద్దు చేసి వాటినే కొత్తగా మంజూరు అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. లీగల్ గా అగ్రిమెంట్ చేసుకున్న పనులను ఎందుకు రద్దు చేస్తున్నారు. మార్పు అంటే పాత పనులు రద్దు లేదంటే మీ సొంత కాంట్రాక్ట్ కంపెనీకి అగ్రిమెంట్ అదేనా మార్పు అంటే ప్రశ్నించారు. గతంలో రెండో విడత నష్టపరిహారం కోసం మంజూరు చేసిన నిధులను విడుదల కోసం ప్రయత్నం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అది చాత కాదు కానీ పనులను రద్దు చెయ్యండి అధికారులపై ఒత్తిడి చెస్తున్నారని విమర్శించారు. యూరియా పై ఎప్పుడైన సమీక్షించారా.! మళ్ళీ రైతులు యూరియా కోసం చెప్పులను లైన్ లో పెట్టే పరిస్థితి తీసుకొచ్చారు. రెవిన్యూ అధికారులు మట్టి దందా లో వాటా దారులు గా ఉన్నారని రాబోయే స్థానిక ఎన్నికల్లో రెండు సంవత్సరాల కాలం లో ఎమ్మెల్యే అడ్డుకున్న పనులను, రద్దు పనులను, వాళ్ళ నాయకుల అరాచకాలను ప్రజలకు వివరిస్తామని ప్రజల తీర్పుతో అధికారపార్టీ నాయకులు ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరక్టర్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డి ఎమ్ హెచ్ ఓ కి వినతి పత్రం అందజేసిన

**-విద్యార్థి సంఘాల నాయకులు**



అలంపూర్ జూలై 14 (వుదయం ప్రతినిధి) గర్భిణీ స్త్రీ జీవితాలతో చెలగాట మాడుతున్న జోగులాంబ సెంట్రల్ ల్యాబ్ అనుమతులను రద్దు చెయ్యాలని, జోగులాంబ సెంటర్ ల్యాబ్ ను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అయిజ పట్టణంలోని జోగులాంబ సెంటర్ ల్యాబ్ వారు తప్పుడు రిపోర్టులు ఇస్తూ గర్భిణీ స్త్రీ జీవితాలతో చెలగాటము ఆడుతున్నారని, 11వ తేదీ గర్భిణీ స్త్రీని పెయిన్స్ రావడంతో ఆశ వర్కర్ సహాయంతో ఐజ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్లు ఉమ్మనీరు ఎలా ఉందో తెలుసుకోవడానికి స్కానింగ్ చేయాలని తెలుపగా గర్భిణీ స్త్రీతో కుటుంబ సభ్యులు జోగులాంబ సెంట్రల్ ల్యాబ్ కి వెళ్లి స్కాన్ చేయించారు. అందులో రిపోర్టు 3.4 ఉమ్మనీరు ఉన్నట్లు ఇచ్చారు. ఈ స్కాన్ ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ చూసి ఉమ్మనీరు చాలా తక్కువగా ఉంది డెలివరీ చేయడం కష్టం అంటూ జిల్లా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేశారు. గర్భిణీ స్త్రీని తీసుకొని కుటుంబ సభ్యులు ఆశ వర్కర్ తో కలిసి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వెళ్లగా అక్కడ ఉన్నటువంటి ఓ డాక్టర్ స్కాన్ పరిశీలించి ఉమ్మనీరు తక్కువగా ఉంది అన్నారు. సిజేరియన్ చేయవలసి వస్తుందని ఆపరేషన్ లో పెట్టారు. అనంతరం డాక్టర్ ఉమ్మనీరు విషయమై అనుమానంగా ఉంది మరొకసారి మీరు వెళ్లి క్రాంతి డయాగ్నస్టిక్ సెంటర్లో స్కాన్ చేయాలంటూ తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు గర్భిణీ స్త్రీని తీసుకొని వెళ్లి స్కాన్ చేయించగా అక్కడ రిపోర్టులో 11.12 ఉమ్మనీరు ఉన్నట్లు రిపోర్టు వచ్చింది. కావున తప్పుడు రిపోర్ట్ ఇచ్చినందున గర్భిణీ, వారి బంధువులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. కావున జోగులాంబ సెంటర్ ల్యాబ్ అనుమతులను రద్దు చేయాలని, వాటిపైన సమగ్రమైన విచారణ జరపాలని, బాధ్యుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో సి పి ఐ ఎమ్ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు జమ్మిచేడు కార్తీక్, హాలింపాష, హరీష్, దానయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు

# సమాజ అభివృద్ధి లో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం

**-లయన్స్ సేవలు అభినందించదగినవి**

**-ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**




నాగర్ కర్నూల్ జూలై 14(వుదయం ప్రతినిధి) పట్టణంలో గత 35 సంవత్సరాలనుండి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛందంగా లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు మరువలేనివని, సభ్యులు తమ స్వంత డబ్బులతో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారంనాడు జిల్లా కేంద్రంలోని తేజ కన్వెన్షన్ లో నిర్వహించిన లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అయన ముఖ్య అతిధి గా హాజరయ్యారు. పట్టణంలో చాలా సంవత్సరాల క్రితం ఏర్పడిన లయన్స్ క్లబ్ ఎన్నో రక్త దాన శిబిరాలు నిర్వహించి ఈ ప్రాంతంలో రక్త దానం గురించి ప్రజలలో అవగాహన పెంచారని, కంటి వైద్య శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు పెద్ద ఎత్తున నిర్వహించిన ఘనత లయన్స్ క్లబ్ ది అన్నారు. పర్మనెంట్ ప్రాజెక్ట్ లుగా బస్సు షెల్టర్ లు, పాఠశాల లో వాటర్ ట్యాంక్స్ కూడా ఇచ్చారని ఇదే విధంగా సేవలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, నా ప్రోత్సాహం లయన్స్ క్లబ్ కి ఎల్ల వేళలా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల లలో స్వచ్ఛంద సంస్థల సేవల అవసరం ఉందని ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి ఉంచాలని కోరారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిధి గా హాజరైన మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు క్లబ్ లో సభ్యులుగా జాయిన్ అయిన వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి నాగర్కర్నూల్ క్లబ్ లో సభ్యత్వం స్వీకరించారు. క్లబ్ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇన్స్టలేషన్ ఆఫీసర్ గా హాజరైన మాజీ గవర్నర్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఎన్నో కార్యక్రమాల వత్తిడి ఉన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్ ఎల్ ఏ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, సేవా కార్యక్రమాల విభాగం లో నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ రాష్ట్ర స్థాయి లో గుర్తింపు పొందిందని, అనేక అవార్డు లు కూడా పొందిందని తెలుపుతూ నూతనంగా సభ్యత్వం స్వీకరించిన సభ్యుల చే ప్రమాణ స్వీకారం చేయించారు. డిస్ట్రిక్ట్ మెంబర్ షిప్ కోఆర్డినేటర్ హకీమ్ విశ్వ ప్రసాద్ సభకు ఎమ్ ఎల్ ఏ గారిని పరిచయం చేశారు. సేవా కార్యక్రమాల పరంగానే కాకుండా సభ్యత్వ విభాగం లో కూడా క్లబ్ ముందుండాలని కోరారు. నూతన అధ్యక్షులు గా నరేందర్ రెడ్డి, కార్యదర్శి గా సురేష్ కుమార్, కోశాధికారి గా పరమేశ్వర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. నూతన అధ్యక్షులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రభుత్వ పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తమ అంగీకార ఉపన్యాసం లో తెలిపారు. నూతన కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడు తూ క్లబ్ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నూతన కార్యవర్గం ముఖ్య అతిధి డాక్టర్ రాజేష్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించింది. కార్యక్రమం లో రీజియన్ ఛైర్మన్ మనోహర్ రెడ్డి, రీజియన్ సెక్రటరీ మదన్ మోహన్ రెడ్డి, కాబినెట్ జాయింట్ సెక్రటరీ శరత్ చంద్ర బాబు, క్లబ్ సభ్యులు మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం!




హుస్నాబాద్ (వుదయం) జూలై :14 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం కారణంగా అనేక మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు లేనందున విద్యార్థులు ఎంసెట్ కౌన్సిలింగ్, డిగ్రీ, ఇంటర్ అడ్మిషన్లకు అర్హత కోల్పోయే పరిస్థితి ఏర్పడింది ఆర్ఐ తన బాధ్యతలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, “నాకు టైం లేదు”, “రేపు రా” అనే తీరుతో విద్యార్థులను అవమానపరిచే స్థాయిలో తిరస్కరిస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజూ రెవెన్యూ కార్యాలయాలు, మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భవిష్యత్ భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు సర్టిఫికెట్ల జారీ పనిలో అలసత్వం వల్ల విద్యార్థుల సంవత్సరమే వృథా కావచ్చని, తక్షణమే పెండింగ్ ఉన్న సర్టిఫికెట్లు జారీ చేసి, వారి భవిష్యత్‌కు అండగా నిలవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. “ఇంకా ఎన్ని రోజులు తిరగాలి?” “ఏవరమైతే చదువు కోసం రాదుతున్నామో... అదే చదువు తలకిందులవుతోంది!” అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై విద్యార్థులకు న్యాయం చేయాలని, కాలయాపన చేసే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల నినాదం.

# విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి మెరుగైన విద్యను అందించడం అభినందనీయం

**-ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**





జయశంకర్ భూపాలపల్లి జులై 14(వుదయం ప్రతినిధి) మహదేవపూర్ ప్రభుత్వ పాఠశాలకు మంచి చరిత్ర కలిగి ఉందని ఈ పాఠశాల ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి మెరుగైన విద్యను అందించడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు సోమవారం మహదేవపూర్ మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో గివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సౌజన్యంతో పాఠశాలల విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మొదటగా పాఠశాల ఆవరణలో అటవీ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం 650 మంది విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల షూస్, స్పోర్ట్స్ షూస్ లను పంపిణీ చేశారు ఖేల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తుందని తెలిపారు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ కు ప్రాతినిధ్యం వహిస్తూ గ్రామీణ స్థాయి నుండి పాఠశాలలను బలోపేతం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించారని, ప్రతి నియోజక వర్గానికి మోడల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెస్ లను నిర్మిస్తున్నారని, టీచర్ల కొరత లేకుండా నోటిఫికేషన్ వేసి టీచర్ పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ లు , పుస్తకాలు అందిస్తూ నూతన డైట్ మెనూ ను తీసుకు వచ్చి నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికే నియోజక వర్గం లోని పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లను పంపిణీ చేశామని తెలిపారు మహదేవపూర్ ప్రభుత్వ పాఠశాలకు మంచి చరిత్ర కలిగి ఉందని ఈ పాఠశాల ఒక పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకుని సి.ఎస్.ఆర్ నిధులు సుమారు 15 కోట్లతో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. మహదేవపూర్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి మెరుగైన విద్యను అందిస్తున్నారని అభినందించారు. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాల నుండి సుమారు 245 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించాలని రాబోయే రోజుల్లో గొప్ప స్థాయిలో ఎదిగి ప్రభుత్వానికి,గ్రామానికి తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చాలా చురుకుగా విద్యను అభ్యసిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థుల సౌకర్యార్థం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అంతేకాకుండా బాలికల కోసం మొట్టమొదటి సారిగా మహా దేవ్ పూర్ పాఠశాలలో సానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్,అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ,విద్యాశాఖ అధికారి రాజేందర్, గివ్ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మడక మధు, తిరుపతి రెడ్డి, మొండయ్య,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# తరాలు మారిన మారని బహుజన జాతుల బతుకులు



జయశంకర్ భూపాలపల్లి జులై 14(వుదయం ప్రతినిధి) తరాలు మారినా మారని బహుజన జాతుల బతుకులని మహదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు మహదేవపూర్ మండలకేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జూలూరు గౌరీ శంకర్ రచించిన బహుజనగణమన పుస్తకాన్ని సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మహదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ చేసారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ జూలూరి గౌరీ శంకర్ బహుజనగణమన పుస్తకంలో బహుజనుల యొక్క సాధక బాధకల పైన అనాదిగా బహుజనలు పడుతున్న ఇబ్బందుల పైన సుదీర్ఘమైనటువంటి, కవితా సంపుటిని రచించారు అని అన్నారు బహుజనుల యొక్క బాధలను కళ్ళకు కట్టినట్లు చూపించడం జరిగిందన్నారు తరాలు మారుతున్న తలరాతలు మారని జాతులు ఏవైనా ఉన్నాయంటే అవి బహుజనులేనని ఇప్పటికైనా మన స్వేచ్ఛ స్వతంత్ర హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడుదామని, ఆయన రాసిన కవిత్వాలు రచనలు బహుజనులు నూతన ఉత్తేజాన్ని నింపుతాయని బహుజన్ల హక్కులను చేరుకోవడానికి, ఇవి ఆయుధాలుగా ఉపయోగపడతాయని అక్షరాలను ఆయుధాలుగా చేసి పదును పెట్టి ఆయన రాసినటువంటి రచనలు ఈ బహుజనులకు నూతన ఉత్తేజాన్ని నింపుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు,మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,మండల సీనియర్ నాయకులు అంకారి ప్రకాష్ ,పెండ్యాల మనోహర్,టిఆర్ఎస్ సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షుడు యండి అలీమ్ ఖాన్, మంథని డివిజన్ మహిళ అధ్యక్షురాలు గీత బాయి, బిఆర్ఎస్ నాయకులు వెన్నేంపల్లి మహేష్, మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్,తలారి గట్టయ్య, శ్రీనివాస్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు కారెంగుల బాపు రావు,యూత్ టౌన్ అధ్యక్షుడు రెవెల్లి రాజశేఖర్,ఇస్తాయక్, అన్వర్,మల్లేష్,అయిల్లా సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లిపేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి/ షాదీ మూరక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



(గద్వాల జిల్లా 14 వుదయం ప్రతినిధి) సోమవారం రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం సంబంధించిన వివిధ గ్రామానికి టౌన్ చెందిన ఆడపడుచులకు కళ్యాణి లక్ష్మి షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగినది. 678 మంది ఆడపడుచులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు లక్ష 116 రూపాయలు చెక్కులను అందజేయడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు కళ్యాణ లక్ష్మి పథకం పెళ్లిళ్లకు కానుకగా లక్ష 116 రూపాయలను అందించడం జరుగుతుంది. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది గతంలో గ్రామాలలో గత నాయకులు సరిగ్గా పట్టించుకున్న పాపాన పోలేదు కానీ నేను గెలిచినప్పటి నుండి ప్రతి గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది గద్వాల నియోజకవర్గం వైద్యరంగం అభివృద్ధి చెందాలని అహర్నిశలు కృషి చేయడం జరిగింది ఈ ప్రభుత్వాలు వచ్చిన ప్రభుత్వాలతో గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది. మెడికల్ కాలేజ్ ,నర్సింగ్ కాలేజ్, 300 పడకల హాస్పిటల్, సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి చెందాలని నెట్టెంపాడు ర్యాలంపాడు రిజర్వాయర్ నీటి సామర్థ్యం పెంచే విధంగా కృషి చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రభుత్వం వాటిపై ప్రత్యేక దృష్టి తో త్వరగా పనులను ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాలుగు టీఎంసీల నీళ్లు నిలువ ఉంచే విధంగా ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. వాటి ద్వారా గట్టి ఎత్తిపోతల పథకము కూడా త్వరగా నిర్మాణము చేసుకొని రైతులకు రెండు పంటలకు నా వంతు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి మొదటి విడతలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు ముఖ్యమంత్రి గారు ప్రారంభించడం జరుగుతుంది. రెండు మూడు రోజుల్లో అన్ని గ్రామాలలో రేషన్ కార్డులు కూడా పంపిణీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా రైతులకు రైతుబంధు రైతు బీమా రైతు రుణమాఫీ, సన్న బియ్యము, మహిళలకు ఉచిత ప్రయాణం 500 గ్యాస్ సిలిండర్, వంటి పథకాలను తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీల చెప్పిన ప్రకారం ఒక దానికో తర్వాత ఒకటి నెరవేరుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. మీరందరి ఆశీర్వాదంతో నేను రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. కాబట్టి ప్రజలకు మేలు చేయాలని అభివృద్ధిని కొనసాగించాలని. సంక్షేమ పథకాలు మీ అందరికీ అందించాలని అధికార పార్టీకి మద్దతు తెలపడం జరిగింది. అధికార పార్టీలో భాగస్వామ్యం సంక్షేమ పథకాలు నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం ఉంటుందని అభివృద్ధికార పార్టీకి మద్దతు తెలిపి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాలలో ప్రతి ఒక్కరు మేము బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.గద్వాల నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని నా చివరి శ్వాస వరకు గద్వాల నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, ,మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, విక్రమ్ సింహారెడ్డి, చక్రం రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఉరుకుందు, వెంకన్న, గోవిందు , PACS ఛైర్మన్ లు తిమ్మారెడ్డి, వెంకటేష్, ఆలయం కమిటీ ఛైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ లు ప్రతాప్ గౌడ్, విజయ్ రాజారెడ్డి, మాజీ జడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ లు రామకృష్ణ నాయుడు వీరన్న, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్ మాజీ కౌన్సిలర్స్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, %రాజు% వైస్ ఛైర్మన్ విష్ణు,సింగల్ విండో డైరెక్టర్, రఘు కుమార్ శెట్టి, నందిన్న ఆలయం కమిటీ డైరెక్టర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, నాయకులు, కార్యకర్తలు, యూత్ నందిన్నె రంగా రెడ్డి నందిన్నె మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని చేతులు జోడించి వేడుకుంటున్నా నిరుపేద కుటుంబం



బెల్లంపల్లి, జులై14 (వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని ఓ నిరుపేద కుటుంబం ఆవేదన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే.తాండూరు మండలం కాసిపేట గ్రామానికి చెందిన ఎల్పుల నాగలక్ష్మి- తిరుపతి నిరుపేద కుటుంబం వీరి రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం నాగలక్ష్మి గృహిణి కాగా తిరుపతి డ్రైవర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి సొంత గూడు లేకపోవడంతో కొన్నేళ్లుగా చిన్న షెడ్డు వేసుకొని దానికి కవర్ కప్పి బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లోనైన ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఎంతో ఆశతో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసి ఇక కష్టాలు పోయాయని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందని ఎంతో సంతోషించారు. కానీ వారి ఆశలు అవిరైయ్యాయి. దేవుడు వరమిచ్చిన పూజారి కరుంచని చందంగా. ఇందిరమ్మ లిస్టులో పేరు వచ్చిన అధికారులు ఇళ్ళ మంజూరు చేయకపోవడంతో నిరాశతో ఆందోళన చెందుతున్నారు. తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న కూడా తనకు మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఇళ్ళ కేటాయించలేదని వారు వాపోయారు. ఉన్న షెడ్డు గత రెండురోజుల క్రితం కురిసిన వర్షానికి కూలడంతో తమ కుటుంబం రోడ్డుపాలైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని వారు చేతులు జోడించి వేడుకుంటున్నారు.

# మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి.

**-మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో గులాబీ జెండా రెపరెపలాడాలి.**
**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**



ఖానాపురం జూలై 14 (వుదయం ప్రతినిది): మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా రెపరెపలాడాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు శ్రేణులకు తెలిపారు. మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని రాయిడి రవీందర్ రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని తెలుపుతూ, మండల నాయకత్వం అన్ని గ్రామాలలోని పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు మాజీ ఎమ్మెల్యే దిశా నిర్దేశ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, సొసైటీ పర్సన్ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, పర్సన్ నెంబర్లు మేకల కుమారస్వామి, భూషణబోయిన రాజు, నాయకులు కాస ప్రవీణ్, వల్లెపు శ్రీనివాస్, జాటోత్ బాలునాయక్, ఎస్కే మౌలానా, వేల్పుల లింగయ్య, జాటోత్ సదర్ లాల్, పీస్నపరెడ్డి తిరుపతిరెడ్డి, బండి వెంకన్న, ముద్దుంగుల సంపత్, గుడిపూడి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ మల్లురవిజన్మదిన వేడుకలు



వెల్దండ జులై 14 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాదులో ని ఆయన నివాసంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనిళ్ళ సంజీవ్ యాదవ్ ఎంపీ మల్లు రవిని శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయన చేత కేక్ కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఎండి రషీద్ అలీ నారాయణ నాయక్ తోపాటు ఉన్నారు

# వెంకటేశ్వర ఆలయంలో ఆనందోత్సాహాలతో ఆషాఢ మాస గోరింటాకు వేడుక.



నర్సంపేట జూలై 14 (వు దయం ప్రతినిధి) నర్సంపేట పట్టణశీ లో శ్రీ భూ నీలా వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ లక్ష్మీ మహిళా మండలి సభ్యులు సనాతన ధర్మ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఆషాడ మాసం గోరింటాకు వేడుకను శ్రీ భూనీల వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా ఒక పండుగలాగా మహిళలు అందరు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముడుంబై రామానుజాచార్య మాట్లాడుతూ మన పూర్వీకులు సంస్కృతి సంప్రదాయాలు మన పండుగలు వాటి చరిత్రని కాలంలో వచ్చే మార్పులకు అనుగుణంగా ఏ కాలంలో ఏ పండుగ నిర్వహించుకుంటే ప్రజలకు ఆరోగ్యపరంగా మేలు జరుగుతుందో అలా తీర్చిదిద్దారని ఆషాడ మాసంలో గోరింటాకు వేడుకలు జరుపుకోవడం ఈ కార్యక్రమంలో భాగమన్నారు. దాని విశిష్టతను తెలుపుతూ గోరింటాకు అమ్మవారికి ప్రతిరూపమని ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకుంటే రుతువు మారిన వేళ వేళ్ళు, కాళ్లు, చేతులు, గోళ్లు, శు భ్రపడతాయని అంటు వ్యాధులను కూడా దూరం చేస్తుందని నమ్మకం. అంతే కాకుండా శరీరంలోని వేడిని తగ్గించే ఔషధ గుణాలను కూడా కలిగే ఉ ంటుంది మన గోరింటాకు. బయటి వాతావరణానికి అనుగుణంగా శరీరాన్ని కూడా చల్లబరిచి అనారోగ్యం బారిన పడకుండా మేలు చేస్తుందని చెబుతారు. అందుకే ఈ నెలలో మహిళలు, యువతులు సామూహికంగా ఆలయాలు ఇళ్లలో గోరింటాకు పెట్టుకొని ఒక పండుగలాగా వైభవంగా సందడి చేస్తారన్నారు. దేవాలయ ఆవరణలో జరిగిన గోరింటాకు వేడుకలో శ్రీవిద్య, శ్రీదేవి, ఆండాలు, లక్ష్మి, శిరీష, స్రవంతి, సరళ, సావిత్రి, శారద, హరిత, జయంతి, ఊహ, కవిత, స్వప్న, శైలజ, కరుణ మరియు ఆడపడుచులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నర్సంపేట మెడికల్ కాలేజీలో కాంట్రాక్టు రిక్రూట్మెంట్ కోసం నోటిఫికేషన్.

**-ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దేవుళ్ళ మోహన్ దాస్.**



నర్సంపేట జూలై 14 (వు దయం ప్రతినిధి) నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వరంగల్ జిల్లా తెలంగాణ కార్యాలయం వారు కాంట్రాక్టు రిక్రూట్మెంట్ కోసం నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ దేవుళ్ళ మోహన్ దాస్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ 9, అసోసియేట్ ప్రొఫెసర్ 16, అసిస్టెంట్ ప్రొఫెసర్ 21, సీనియర్ రెసిడెంట్ 36, ట్యూటర్స్ మూడు పోస్టులకు కాంట్రాక్టు లేదా గౌరవ వేతనం ప్రాతిపదికన 31/ 3/2026 వరకు లేదా వాస్తవ అవసరం ఆగిపోయే వరకు ఏది ముందు పూర్తి అయితే అప్పటివరకు తాత్కాలిక ప్రాతిపదికన నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల దాని అనుబంధ ఆసుపత్రిలో పనిచేయడానికి జీవో ఆర్టీ నెంబర్ 1085 ఫైనాన్స్ హెచ్ ఆర్ ఎం(VII) తేదీ 29/06/2025 చూడాలని తెలిపారు. 16/07 2025 నుండి 19/07/2025 మధ్యాహ్నం రెండు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. మరిన్ని సమాచారం దరఖాస్తుల కోసం అధికార వెబ్సైట్ https://www.gmcnspt.com లో చూసుకోవచ్చని తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ తండ్రి మాజీ సర్పంచ్ మల్లయ్య మృతి.

**-శ్రద్ధాంజలి ఘటించిన సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గుగులోతు.**



ఖానాపురం జులై 14 (వుదయం ప్రతినిధి): మండలంలోని దబ్బీర్ పేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ ఆకారపు కృష్ణయ్య, తండ్రి గ్రామ మాజీ సర్పంచ్ ఆకారపు మల్లయ్య(93) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను ప్రారామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ మెంబర్ అన్నంనేని రవీందర్ రావు, మాజీ సర్పంచ్ బానోత్ రాజునాయక్, నాయకులు గుడుపూరి నాగేశ్వర్ రావు, రామస్వామి, బైరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తల్లి మృతి.

**-మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరిబాబు.**



ఖానాపురం జూలై 14 (వుదయం ప్రతినిధి): మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల వరదయ్య తల్లి మేకల వెంకమ్మ (85) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహణ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్కే కమాలుద్దీన్,మాజీ సర్పంచ్ భూక్య నరసింహనాయక్, నాయకులు బొంత శ్రీను, మం చే అశోక్, శివరాత్రి ఎల్లస్వామి, పాష, గోవింద్ కుమార్ స్వామి, కుంచం వెంకన్న, పోలు శ్రీను, బొంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిపిఐ (యు) పార్టీ మాజీ సర్పంచ్ మృతి.



ఖానాపురం జూలై 14 (వుదయం ప్రతినిది): మండలంలోని దబ్బీర్ పేట్ గ్రామానికి చెందిన ఎంసిపిఐ (యు) పార్టీ మాజీ సర్పంచ్ ఆకారపు మల్లయ్య(93) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని ఎంసిపిఐ(యు) పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు) పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న,మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషూక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నేత. మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ జూలై 14 (వు దయం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వెల్దండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కలిశారు ..హైదరాబాదులో సోమవారం జరిగిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవి జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వెంకటయ్యగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి భుజం తట్టి వెంకటయ్య గౌడ్ ను అభినందించారు.. అంతకుముందు ఎంపీ మల్లు రవినీ పూలమాలలు వేసి సాల్వాతో ఘనంగా సన్మానించి కేక్ తినిపించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు.

# వివిధ రకాల పంటలపై రైతులకు అవగాహన.

**-మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్.**



ఖానాపురం జూలై 14 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతులకు వివిధ రకాల పంటలపై అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ వ్యవసాయ యూనివర్సిటీ సిఫారసుల మేరకే వివిధ రకాలైన ఎరువులు మరియు పురుగుమందులు రైతులు పంట పొలాలకు వాడుకోవాలని తెలుపుతూ, పంట పొలంలో ఎకరాకు 96 కిలోల యూరియా కంటే ఎక్కువ వాడవద్దని రైతులకు తెలుపుతూ, యూరియా కొరత లేదని రైతులు గ్రహించాలని ఏవో తెలుపుతూ, యూరియా కొరత ఉంటుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మండల రైతులకు ఏవో తెలుపుతూ పంట పొలాలలో యూరియాను పురుగుమందులను అధిక మోతాదులోవాడి పర్యావరణమును ఇతర జీవరాశుల గొలుసు, విషపూరితము కాకుండా వీటి పరిరక్షణను, రైతులు గమనించి వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచన మేరకు రైతులు పంట పొలాలకు యూరియాను పురుగుమందును వాడుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఆశాదీప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చినందుకు పాలాభిషేకం



మరికల్ మండల జూలై 14 (వుదయం ప్రతినిధి): కేంద్రంలోని సోమవారం ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ కామారెడ్డిలో ఎలక్షన్ ప్రచారంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన ఆమెని నిలబెట్టుకున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మరియు నారాయణపేట మాజీ డిసిస అధ్యక్షులు కుంభంశివ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు వచ్చే ఎన్నికల్లో బీసీలకు అన్ని రిజర్వేషన్లలో 42% ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా నాయకుడు గొల్ల కృష్ణయ్య పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ మండల అధ్యక్షులు వెలుగుంది వీరన్న సూర్య ప్రకాష్ మహమ్మద్ కాంగ్రెస్ యువకు అధ్యక్షుడు ఆంజనేయులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థిని ప్రసంగానికి మంత్రి శ్రీధర్ బాబు ప్రశంస



జయశంకర్ భూపాలపల్లి జులై 14(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సంకీర్తన అనే విద్యార్థిని ఇంగ్లీషులో అనర్గళంగా ప్రసంగించడం చూసి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రశంసించారు సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జి ఐ వి ఈ ఎన్జీవో హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాఠశాల, స్పోర్ట్స్ షూస్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సంకీర్తన మాట్లాడుతూ మంథని ప్రాంతానికి దుద్దిళ్ళ శ్రీపాదరావు కుటుంబం విద్య అభివృద్ధి పరంగా చేసిన అభివృద్ధిపై అనర్గళంగా ఇంగ్లీషులో మాట్లాడడం పై ఆమెను అభినందించారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు వివిధ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తున్న ఉపాధ్యాయులను అభినందిస్తున్నామని అన్నారు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ రైతు ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సబ్ కలెక్టర్ మాయాశీ క్ సింగ్ జిల్లా విద్యాధికారి రాజేందర్ తాసిల్దార్ రామ రావు, ప్రధానోపాధ్యాయుడు బండం రాజిరెడ్డి, ఉ పాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, మడక మధు, తిరుపతి రెడ్డి, తోపాటు తదితరులు పాల్గొన్నారు

# రైతుల పట్ల మంత్రి శ్రీధర్ బాబు సానుకూలత



జయశంకర్ భూపాలపల్లి జులై 14(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని పలు శివారులలోని రైతుల ప్రధాన సమస్య చిన్న కాళేశ్వరం కాలువ నిర్మాణ పనులు నిలిపివేయాలంటూ రైతులు చేసిన విజ్ఞప్తి పట్ల రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు రైతు పోత వెంకటస్వామి తెలిపారు. సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రానికి వచ్చిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ప్రధాన సమస్య చిన్న కాళేశ్వరం కాలువ పనులను నిలిపివేయాలంటూ విజ్ఞప్తి చేశారు ఈ మేరకు స్పందించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యపై పూర్తిస్థాయి వివరాలు సేకరించి నివేదిక అందించాలని ప్రాథమిక వ్యవసాయ సహకార చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డికి సూచించారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర మంత్రిని మంథనిలో కలిసి రైతులు వినతి పత్రాన్ని అందించారని తెలిపారు. మహాదేవపూర్, కొత్తపేట, బ్రాహ్మణపల్లి, బొమ్మాపూర్, అంబట్ పల్లి ప్రాంత రైతుల ప్రధాన సమస్యగా పరిగణలోకి వస్తున్న చిన్న కాలేశ్వరం కాలువ పనులను నిలిపివేయాలంటూ చేస్తున్న విజ్ఞప్తుల ను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర మంత్రి సానుకూలంగా హామీ ఇవ్వడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తప్పకుండా తమ సమస్యను మంత్రి శ్రీధర్ బాబు పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

# ఆసుపత్రి ముందు ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్



నారాయణపేట టౌన్ జూలై 14( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా ఉ ందని అక్కడికి వచ్చిన రోగులు అంటున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఆర్టీసీ బస్సులు సైతం ట్రాన్స్ ఫార్మర్ పక్కనుండే వెళ్లవలసి వస్తుందని దీన్ని వలన ప్రమాదం పొంచి ఉందని రోగులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం కావడంతో భారీ వర్షాలు వచ్చే సమయంలో అక్కడి నుండి ద్విచక్ర వాహనాలు ఆటోలు ఆసుపత్రికి వెళ్లే సమయంలో షార్ట్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉందని వెంటనే అక్కడి నుండి తొలగించి వేరే చోట ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

## మంచినీరు కూడా ఇవ్వలేని కార్పొరేషన్

**-సిపిఎం నేత బొట్ల చక్రపాణి**



వరంగల్, జూలై 14(వుదయం జిల్లా ప్రతినిధి) : స్మార్ట్ సిటీ అమృత్ సిటీల ముద్దు పేర్లు పెడుతున్న కార్పొరేషన్ కనీసం పేదలకు మంచి నీరు కూడా ఇవ్వలేని దీనస్థితిలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఉండడం దుర్మార్గమని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి ఆరోపించారు. లిఈరోజు హనుమకొండ నార్త్ మండల కమిటీ ఆధ్వర్యంలో రెండవ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ వాసులు ఖాళీ బిందెలతో కార్పొరేషన్ ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ. రెండవ డివిజన్ భగత్ సింగ్ కాలనీ మరియు నాలుగవ డివిజన్ పెద్దమ్మగడ్డ ప్రాంతంలోని జ్యోతిబసు ఫేస్ టు లో గత 20 సంవత్సరాల పైగా పేదలు నివసిస్తున్నారు. భగత్ సింగ్ నగర్ కాలనీలో 250 కుటుంబాలకు నీళ్ల లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ కింద పైప్ లైన్ ఏర్పాటు చేసి తక్షణమే ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇచ్చి నీళ్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి స్తంభాలు లేవని ఆయన తెలిపారు. అలాగే నాలుగో డివిజన్ పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని జ్యోతి బస్ నగర్ ఫేస్ టు లో వీధి స్తంభాలు, రోడ్లు, డ్రైనేజీ ,ఇంటి హోల్డర్ నంబర్లు నేటికీ కార్పొరేషన్ కల్పించకపోవడం అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ తర్వాత అత్యంత పెద్ద నగరంగా అనేక ముద్దు ముద్దు పేర్లు పెట్టి ప్రధాన రోడ్లను, ధనవంతుల కాలనీలను అభివృద్ధి చేస్తూ పేదల కాలనీలను విస్మరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అధికారులు ,కమిషనర్ నెలకు ఒక్కసారైనా పేదల కాలనీలలో పర్యటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలు గనుక నెల రోజుల్లో పరిష్కారం చేయకపోతే మున్సిపాలిటీ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు టి ఉప్పలయ్య, నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్,మండల కమిటీ సభ్యులు మంద మల్లేశం, ఇంజపల్లి రాజు, నాయకులు ఒంటెల పాపయ్య, అభిరామ్ రాజు, నవీన్, జనగాం యమునా అరిగెల రాజేశ్వరి అల్లికలమ్మ విజిగిరి విజయ పానుగంటి కమల రజిత జువ్వాడి శారద నావెూజు లక్ష్మి పొగాకు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టాలి

**-టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్**




పెద్దవంగర, జులై 14 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ముందే ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని పలు పాఠశాలల్లో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని డీఈవో కార్యాలయాల్లో ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి అర్హులైన ఉపాధ్యాయుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ, నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ పదోన్నతులను చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కులాల వారీగా కాకుండా, శాస్త్రీయ ఆలోచన విధానంతో కూడిన కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల వ్యవస్థను నిర్వీర్యం చేసే తెలంగాణ పబ్లిక్ స్కూల్, తెలంగాణ ఫౌండేషన్ స్కూల్స్ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రస్తుత పాఠశాలలనే సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ గా ఏర్పాటు చేసి, ప్రభుత్వ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా శాఖ కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి, నాయకులు వల్లాల శ్రీనివాస్, యుగంధర్, ఎల్లాగౌడ్, మురళీ, దయాకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం



హుస్నాబాద్ (వుదయం) జూలైబీ 14 హుస్నాబాద్ డివిజన్ పరిధిలో నూతనంగా నియామకమైన కానిస్టేబుళ్లకు, హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి సదానందం గారు మాట్లాడుతూ %–% "యూనిఫామ్ వేసుకున్న ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో ఉండాలి. విధుల్లో మరియు వ్యక్తిగత జీవితంలో సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేయాలి. పోలీసు శాఖలో అందరూ ఒక కుటుంబంలా పని చేయాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాలపై నిఘా పెంచాలి." అని సూచించారు అలాగే, ప్రజలతో సత్సంబంధాలు పెంచేందుకు వారానికి కనీసం మూడు సార్లు కేటాయించిన గ్రామాల్లో పర్యటించాలని పేర్కొన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించినవారికి రివార్డులు, అవార్డులు అందజేస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు

## పదవ తరగతి మార్కులతో త్రిబుల్ ఐటిలో సీటు సాధించిన బి.పరుష్



అలంపూర్ జూలై 14 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలంలో నిరుపేద కుటుంబానికి చెందిన బి.పరుష ఐఐఐటి లో సీటు సాధించాడు. మాన్ దొడ్డి గ్రామానికి చెందిన బి. వెంకట్రాముడు, బి.జ్యోతి ల కుటుంబం ఆర్థికంగా వెనకబడిన కుటుంబం. తమ పిల్లల్ని గొప్ప చదువులు చదివించుకునే స్తోమత లేక ఉన్న ఊరిలోనే ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. మొదటి కుమారుడు బి.పరుశ మాన్ దొడ్డిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివి 2025 సంవత్సరం మార్చిలో జరిగిన టెన్త్ పరీక్షలో 565 మార్కులతో జిల్లా టాపర్ గా ప్రథమ స్థానం సాధించాడు. దీనితో మెరిట్ మార్కులు ఉన్నందున త్రిబుల్ ఐటి (%×××%) లో ఉచిత సీటు సాదించాడు. సీటు సాధించడంతో నిరుపేద కుటుంబం సంతోషానికి అవధులు లేకుండా పోయింది. ఊరి పెద్దలు, ఉపాధ్యాయులు, తనతో పాటు కలిసి చదివిన విద్యార్థుల సంతోషానికి కూడా అవధులు లేకుండా పోయింది. తను మంచి మార్కుల తో త్రిబుల్ ఐటి ( %×××%)లో సీటు సాధించడానికి మా అమ్మ, నాన్నల, ఉపాధ్యాయుల సహకారము ఎంతో ఉందని క బి. పరుష సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఐఐఐటి లో సీటు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ అరుణ్ రషీద్ ఆన్నారు. గ్రామస్తులు, బంధువులు, తోటి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

### వాహనాలను తనిఖీ చేస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటేశ్వరరావు



గద్వాల జూలై 14 (వుదయం ప్రతినిధి)వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు ఉండాలని గద్వాల జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం జమ్మిచేడు సమీపంలో సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. అనుమతి పత్రాలు, ఇన్సూరెన్స్ లేని 15 వాహనాలకు జరిమానా విధించి రవాణా శాఖ కార్యాలయానికి తరలించారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనం ఇన్సూరెన్స్ పత్రాలు, ఆర్సీ పత్రాలను మీ దగ్గరనే ఉండేలా చూసుకోవాలన్నారు.

## ఎంపీ వ్యక్తిగత సహాయకులు రవీందర్ కు పరామర్శ

**-వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య**



వరంగల్, జూలై 14(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో ఎంపీ డా.కడియం కావ్య వ్యక్తిగత సహాయకులు చెంగల రవీందర్ తండ్రి కి"శే" చెంగల మొగిలియ్య గౌడ్ ఇటీవల మరణించడంతో నేడు వారి స్వగృహానికి చేరుకుని మొగిలియ్య గౌడ్ చిత్ర పటానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య – డా.నజీర్ దంపతులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ వో లకు వాటర్ జాబితా సవరణపై అవగాహన సదస్సు




జూలై 14 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో ఉన్న (52) మంది బూత్ లెవెల్ అధికారుల కు ఓటర్ జాబితా సవరణ కు సంబంధించిన స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్ ల ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇట్టి ట్రైనింగ్ నందు తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, ఎలక్షన్ డీటీ, హుస్సేన్,ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వర్షాలు సకాలంలో కురవాలి పంటలు సమృద్ధిగా పండాలి.

**-గుంజేడు ముసలమ్మ తల్లిని దర్శించుకున్న కొత్తూరు ప్రతాపరుద్ర యూత్ అసోసియేషన్.**



ఖానాపురం జులై 14 వుదయం ప్రతినిధి వర్షాలు సకాలంలో కురవాలని పంటలు సమృద్ధిగా పండాలని పిల్లాపాపలతో ఇంటిల్లిపాది సుఖసంతోషంగా ఉండాలని గుంజేడు ముసలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసినట్లు కొత్తూరు ప్రతాపరుద్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరె సంపత్ కుమార్ తెలిపారు. అనంతరం ప్రతాపరుద్ర యూత్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రతాపరుద్ర యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ నూనావత్ కిచెన్ లాల్, కోశాధికారి అమ్మ రమేష్, అసోసియేషన్ సభ్యులు జంగిలి రాజ్ కుమార్, జాటోత్ బాలు, జాటోతు వినోద్ కుమార్, పట్టాపురపు రంజిత్ కుమార్,ఆరే రవికుమార్, దొంతరబోయిన రవి, మహంకాళి నరేష్, బోడరాజు, జాటోతు సార్లు, భాషాపాక రాజు, మరాఠీ ప్రవీణ్, లావుడియా యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలను అభినందించిన పేట ఎమ్మెల్యే




నారాయణపేట టౌన్ జూలై 14( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని విద్యాంత స్కూల్ కోచింగ్ సెంటర్ నుండి సైనిక్ స్కూల్ కు ఎంపికైన ముగ్గురు విద్యార్థినీలను నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. 13 మంది విద్యార్థులు 2025లో సైనిక్ పరీక్షకు హాజరయ్యారు. వారిలో పన్నెండు మంది అర్హత సాధించగా ముగ్గురు విద్యార్థులు గుజరాత్‌లో రెండు, హర్యానాలో ఒక సీటును పొందినట్లు కోచింగ్ స్కూల్ ప్రిన్సిపల్ రీతు శర్మ ఎమ్మెల్యే కు తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరితా హరినారాయణ బటాడు విద్యార్థులను వారి గురువు రీతు శర్మ వైకుంతను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## స్వచ్ఛమైన మేక పాల విక్రయ కేంద్రాం ప్రారంభం

- గేద, ఆవు పాల కంటే మేక పాలు శ్రేష్టం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జూలై 14 ( వుదయం ప్రతినిధి):సోమవారం కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణ యందు స్వచ్ఛమైన మేకపాల విక్రయ కేంద్రం ఇందిరా మహిళా శక్తి షాప్ నెంబర్ ఐదు లో ప్రారంభం . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని స్వచ్ఛమైన మేక పాల విక్రయ కేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేద, ఆవు పాల కంటే మేకపాలు ఎంతో శ్రేష్టమైనవి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులతో ముచ్చటించి మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా వారు విక్రయిస్తున్న ఆహార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం వారు ఇచ్చిన మేకపాలను త్రాగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల కు వెళ్లే విద్యార్థులకు తప్పనిసరిగా మేకపాలు త్రాగించాలని ఇవి ఎంతో శ్రేష్టమైనవి స్వచ్ఛమైనవి అని అన్నారు. జిల్లావ్యాప్తంగా రెండు లక్షల మేకలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మార్కెట్లో గేద, ఆవు పాలు లీటర్ 80 రూపాయల వరకు ధర ఉన్నదని అదే ధరకు మేకపాలు కూడా విక్రయించవచ్చని ఇవి ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. జిల్లాలోని రైతులు ముందడుగు వేసి లీటర్ నుండి ప్రారంభించినప్పటికీ రైతులకు 3000 నుంచి 4000 రూపాయలు అదనపు ఆదాయం కూడా లభిస్తుంది అన్నారు. ఈ మేకపాలను విక్రయించడం ప్రారంభించడం ద్వారా జిల్లాలో సంవత్సరానికి 50 కోట్ల వ్యాపారానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలో మేకల పెంపకానికి పశు గ్రాసానికి అనువైనది అన్నారు. నగరాల్లో మేకపాలతో పన్నీరు, చీజ్ వంటివి తయారుచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని మన ప్రాంతంలో కూడా వీటిని వినియోగించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని రైతులు ఈ దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు. మేక పాల యొక్క విశిష్టతను తెలియజేస్తూ ఈ పాలలో తక్కువ కొవ్వు అధిక మాంసకృత్తులు ఉండడం వల్లన ఎదిగే పిల్లలకు మంచిదని అదె విధంగా తేలికగా జీర్ణమయ్యే ఆహారం కాబట్టి అన్ని వయసుల వారు ఆహారంగా తీసుకోవచ్చు అని అన్నారు. ఓమెగ 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండడం వలన గుండె ఆరోగ్యానికి మంచిది అని, యాంటీ క్యాన్సర్ గుణాలు కలిగి ఉంటుంది, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి,రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది అని తెలియజేసినారు .ఇంకా అనేక లాభాలు ఉన్న మేక పాలను ప్రజారోగ్యం పట్ల ఒక మంచి ఆహార ఔషధంగా ఉంటుంది అన్నారు. యాంటీ క్యాన్సర్ లక్షణాలు కలిగి ఉంది.పురుషుల లైంగిక ఆరోగ్యానికి సహాయపడుతుంది.పెరుగు, మజ్జిగ, జున్ను, చీజ్ వంటి ఉత్పత్తులు తయారు చేయవచ్చు.మహిళలు, గిరిజనులకు ఆదాయ మార్గం ఉంటుందని ప్రకృతిని అడవులను కాపాడే ప్రత్యామ్నాయ.షేర్ కాల్షియం, మెగ్నీషియం అధికంగా ఉండే పాలు సహజంగా ఎ2 ప్రోటీన్ గల ప్రకృతి వడి మేక పాలు అని వారు అన్నారు.ఈ యొక్క స్టాల్ ద్వారా ప్రజలకు నిరంతరంగా మేక పాలు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి కి సుచించినారు, ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డా.యం.వేంకటేశ్వర్లు,డా.అరుణ భారతి,డా.జి.ఆనంద రావు,డా.సిహెచ్.బాల క్రిష్ణ,డా.వి.సంతోష్,డా.కాత్యయని,డా.రమేష్ పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు,మేప్మ పి డి సిహెచ్.రాజేష్ , టిఎంసి వేంకటేశ్వర్లు ,మేప్మ సిబ్బంది అర్ పి లు,సిఓ లు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**-హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన -జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు**



హనుమకొండ, జూలై 14(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాకు చెందిన ప్రజలు 206 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించడంలో అధికారులు ఆలస్యం చేయొద్దన్నారు. ప్రజావాణి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ని సన్మానించిన బుగ్గారం బిజెపి నేతలు.



జగిత్యాల జులై 14 (వుదయం ప్రతినిధి) బుగ్గారం మండల ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన సతీష్ ను మండల బీజేపీ నేతలు మంచే రాజేష్ మేడవేణి శ్రీధర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు సన్మానించారు సోమవారం బుగ్గారం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన బిజెపి నేతలు ఎస్ ఐ సతీష్ ను శాలువాతో సన్మానించారు అనంతరం మండల బిజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ మాట్లాడుతూ నూతన మండలం నేపథ్యంలో బుగ్గారం మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం మీ వంతుగా కృషి చేయాలని బిజెపి పార్టీ పక్షాన సంపూర్తి సహకారం అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి పల్లికొండ అనీల్ దొనకంటి అనీల్ ఉపాధ్యక్షులు మందపల్లి శ్రీనివాస్ బండారి సత్తయ్య కప్పల నరేష్ పెరిక తిరుపతి మామిడాల సతీష్ వడకాపురం సతీష్ చిట్ల సునీల్ గోలి లింగారెడ్డి తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ .

**-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పి.**

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 14 (వుదయం జిల్లా ప్రతినిధి) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయుడమైనది. సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.




# బిజినెస్



## ఒక కోటి ఐదు లక్షల రుపాయలకు చేరిన బిట్ కాయిన్ విలువ..!



పర్సనల్ ఫైనాన్సింగ్‌లో బిట్‌కాయిన్ ఒక కొత్త పెట్టుబడి ఎంపికగా మారింది. బిట్‌కాయిన్ ధర లక్షా 20వేల డాలర్ల గరిష్ఠానికి చేరింది. ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక పెట్టుబడిగా బిట్‌కాయిన్‌ను పరిగణిస్తున్నారు. క్రిప్టో మార్కెట్‌లో చిన్నచిన్న ఒడిదొడుకులు ఉన్నప్పటికీ, భవిష్యత్తులో బిట్‌కాయిన్ ధర మరింత పెరగవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. పర్సనల్ ఫైనాన్సింగ్ కేటగిరీలో బిట్‌కాయిన్ సరికొత్త పెట్టుబడి ఎంపికగా మారిపోయింది. దీంతో క్రిప్టో కాయిన్ రేటు తన సుదీర్ఘ ప్రయాణంలో 1లక్ష 20వేల డాలర్ల జీవితకాల గరిష్ఠానికి చేరుకుంది. అయితే ఇన్వెస్టర్లలో వచ్చిన అవగాహన, క్రిప్టోల వైపు వారి అడుగులు పెద్ద మార్పుగా పరిగణిస్తున్నట్లు ప్రముఖ క్రిప్టో ఎక్స్చేంజీ జియోటస్ సంస్థ పేర్కొంది. ఒకప్పుడు ఇంట్రాడే ట్రేడింగ్ కోసం క్రిప్టోల్లోకి వచ్చిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం దానిని ఒక వ్యూహాత్మక దీర్ఘకాలిక అసెట్ క్లాస్ కింద పరిగణిస్తున్నట్లు వాలెట్ చేరికల్లో పెరుగుదల సూచిస్తోందని క్రిప్టో ఎక్స్చేంజీ వెల్లడించింది. ప్రస్తుతం వచ్చిన మార్పులు బిట్‌కాయిన్ వేగంగా సంపద సృష్టికి పునాది స్తంభంగా మారుతుందనే లోతైన మార్కెట్ నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొంది. ఇటీవల బిట్‌కాయిన్ తన టెక్నికల్ రెసిస్టెన్స్ లెవెల్ లక్ష 10 వేల డాలర్ల మార్కును అధిగమించటం ర్యాలీకి కారణంగా మారింది. దీనికి తోడు ఎథెరియం, సోలానా, కార్డానో, సుయి వంటి ఇతర కాయిన్స్ కూడా క్రిప్టో ఇన్వెస్టర్ల నుంచి మంచి ఆదరణను పొందుతున్నాయి. డేటా ప్రకారం ఈ ఏడాది బలమైన ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని ఊహించబడింది. ఈ క్రమంలో చిన్నచిన్న ఒడిదొడుకులు ఉన్నప్పటికీ క్రిప్టోల ప్రాభల్యం పెట్టుబడుల ప్రపంచంలో సుస్థిరంగా ముందుకు సాగుతుందని జియోటస్ భావిస్తోంది. ఈ క్రమంలో చాలా మంది ఇన్వెస్టర్లలో ఉండే అనుమానం బిట్‌కాయిన్ ర్యాలీ ఇంకెంత వరకు చేరుకుంటుంది అన్నదే. దీనికి జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అంచనాలను చూస్తే ఇకపై బిట్‌కాయిన్ ధర లక్షా 35వేల డాలర్ల రేటు వద్ద నిరోధాన్ని ఎదుర్కొంటుందని తెలుస్తోంది. ఇదే క్రమంలో క్రిప్టో ఈటీఎఫ్ పెట్టుబడులు పెరిగితే ఒక్కో బిట్‌కాయిన్ రేటు ఏకంగా లక్షా 50వేల డాలర్ల వరకు చేరుకునే అవకాశం ఉందని విక్రమ్ చెబుతున్నారు. మార్కెట్లలో ఓలటాలిటీ, ప్రాఫిట్ బుక్కింగ్, ఇతర ఒడిదొడుకులు ఉన్నప్పటికీ చాలా మంది తమ పోర్ట్ ఫోలియోలో క్రిప్టోలకు కొంత సముచిన మొత్తాన్ని కేటాయించి ముందుకు సాగటానికి ఇది సరైన సమయంగా జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అభిప్రాయపడుతున్నారు.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రెడిట్ కార్డ్..

నేటి ప్రపంచంలో క్రెడిట్ కార్డులు సర్వసాధారణం అయినప్పటికీ, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచూరియన్ కార్డ్ లేదా బ్లాక్ కార్డ్ వంటి ప్రత్యేక కార్డులు ఉన్నాయి. ఇది అతి ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ కార్డుకు ఆహ్వానం ద్వారా మాత్రమే అర్హత పొందవచ్చు. నేటి ప్రపంచంలో క్రెడిట్ కార్డులు రోజువారీ జీవితంలో ఒక భాగంగా మారాయి. ముఖ్యంగా చాలా మంది వ్యక్తులు ఒకటి కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులను కలిగి ఉంటున్నారు. సినిమా టిక్కెట్లపై డిస్కౌంట్లు, రివార్డ్ పాయింట్లు, ఉచిత విమానాశ్రయ లాంజ్ యాక్సెస్ వంటి ప్రయోజనాలను పొందేందుకు వివిధ కార్డులను వాడుతున్నారు. ఈ ప్రోత్సాహకాలు వినియోగదారులకు పరోక్షంగా డబ్బు ఆదా చేయడంలో సహాయపడతాయి. అయితే, క్రెడిట్ కార్డులను జాగ్రత్తగా ఉపయోగించకుండా ఉండటం వల్ల ఆర్థిక నష్టానికి దారి తీయొచ్చు. అయితే క్రెడిట్ కార్డ్ చాలా రకాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రెడిట్ కార్డ్ గురించి తెలుసుకుంటే.. దాన్ని అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచూరియన్ కార్డ్ అని పిలుస్తారు. దీనిని అమెక్స్ బ్లాక్ కార్డ్ అని కూడా అంటారు. నివేదికల ప్రకారం.. ఈ కార్డు ఖరీదైనది మాత్రమే కాదు, చాలా ప్రత్యేకమైనది కూడా. ఇది అందరికీ అందుబాటులో ఉండదు. సాధారణ కార్డుల మాదిరిగా దరఖాస్తు చేసుకోలేం. ప్రపంచవ్యాప్తంగా దాదాపు లక్ష మంది మాత్రమే ఈ కార్డును కలిగి ఉన్నారు. భారతదేశంలో దాదాపు 200 మంది మాత్రమే దీనిని కలిగి ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి. దీనిని 2013లో భారత మార్కెట్లో ప్రవేశపెట్టారు. అమెక్స్ బ్లాక్ కార్డ్ ఆహ్వానం ద్వారా మాత్రమే ఇస్తారు. అది కూడా చాలా ఎక్కువ ఆదాయం, ఖర్చు చేసే అలవాట్లు ఉన్న వ్యక్తులకు ఇస్తారు. నివేదికల ప్రకారం.. ఈ కార్డు పొందేందుకు అర్హత సాధించడానికి 10 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసే సామర్థ్యం ఉండాలి. ఈ కార్డు కేవలం అతి ధనవంతుల కోసం మాత్రమే అని స్పష్టంగా తెలుస్తోంది. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచూరియన్ కార్డ్ సాధారణ కార్డులు అందించని విలాసవంతమైన అనుభవాలను అందిస్తుంది.

## దిగివచ్చిన బంగారం ధర!



ఈ రోజు (జూలై 14, 2025) భారతదేశంలో బంగారం ధరలు కొద్దిగా తగ్గాయి. 24 క్యారెట్ బంగారం 1 గ్రాముకు రూ. 9,970, 22 క్యారెట్ రూ. 9,139, మరియు 18 క్యారెట్ రూ. 7,478 గా ఉంది. ఇండియాలో బంగారానికి ఉండే ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మహిళలకు బాగా ఇష్టమైన వస్తువు. దాని సాంస్కృతిక విలువతో పాటు, బంగారం గొప్ప పెట్టుబడి పోర్ట్‌ఫోలియోకు కూడా దోహదం చేస్తుంది. ఈ కారణాల వల్ల తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా దీనిని భారీ పరిమాణంలో కొనుగోలు చేస్తారు. భౌతిక బంగారం మాత్రమే కాకుండా, పెట్టుబడిదారులు కూడా బంగారాన్ని వస్తువుగా, బంగారం ఆధారిత ఉత్పన్నాలలో ఎక్స్చేంజీల ద్వారా వ్యాపారం చేయడం ప్రారంభించారు. ఆర్థిక వ్యవస్థ పరిస్థితి ఎలా ఉన్నా, బంగారం వినియోగం ఎప్పుడూ ప్రభావితం కాకుండా భారతదేశం అంతటా వినియోగిస్తారు. మరి ఈ రోజు(14.07.2025) బంగారం ధరలు ఎలా ఉన్నాయి అని చూస్తే.. నిన్నటి కంటే కాస్త ధర తగ్గింది. ఇది ఒక రకంగా మహిళలకు గుడ్‌న్యూస్‌గా చెప్పవచ్చు. పైన చెప్పినట్లుగా, బంగారం డిమాండ్, సరఫరా, ద్రవ్యోల్బణం, రూపాయి-డాలర్ విలువ వంటి వివిధ అంశాల కారణంగా బంగారం ధరలు ప్రతిరోజూ హెచ్చుతగ్గులకు లోనవుతాయి. మరి ఈ రోజు ఎలా ఉన్నాయంటే.

. ఈ రోజు హైదరాబాద్ నగరంలో 1 గ్రాము 24 క్యారెట్ల బంగారం ధర రూ. 9,970గా ఉంది. అదేవిధంగా 1 గ్రాము 22 క్యారెట్ల బంగారం ధర రూ. 9,139 గాను, 1 గ్రాము 18 క్యారెట్ల బంగారం ధర రూ. 7,478 గా ఉంది. ఓవరాల్‌గా ఇండియాలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 99,700, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 91,390గా ఉంది. అలాగే 18 క్యారెట్ల బంగారం ధర 74,780గా ఉంది.

## పాత కారు కొనేస్తే పోలా..!

కొత్త కార్ల ధరలు భారీగా పెరగడంతో అనేక మంది పాత కార్ల కొనుగోళ్లకు మొగ్గుచూపుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఉపయోగించిన (యూస్డ్) కార్ల విక్రయాలు 60 లక్షల యూనిట్లను దాటే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. విలువ ఆధారిత డిమాండ్, డిజిటల్ క్రయ విక్రయ వేదికల విస్తరణ, వాహన ఫైనాన్స్ లభ్యత మెరుగుదల ఈ మార్కెట్‌కు మద్దతును అందిస్తుందని పేర్కొంది. క్రిసిల్ రేటింగ్స్ రిపోర్ట్ ప్రకారం.. కొత్త కార్ల అమ్మకాలతో పోల్చితే ఉపయోగించిన కార్ల విక్రయాలు 1.4 నిష్పత్తికి చేరుకున్నాయి. అంటే రెండు కొత్త కార్ల అమ్మకాలు జరిగితే.. మూడు పాత కార్లు విక్రయానికి వస్తున్నాయి. ఇది ఐదేండ్ల క్రితం 1.0 కంటే తక్కువగా ఉండేది. అంటే అప్పుడు ఒక్కటికి.. ఒక్కటిగా అమ్మకాలు జరిగేవి. ఉపయోగించిన కార్ల విలువ కొత్త కార్ల కంటే రెట్టింపు వేగంతో వృద్ధి చెందుతోంది. ఈ



యూస్డ్ కార్ల మార్కెట్ విలువ సుమారు రూ. 4 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా. ఇది కొత్త కార్ల విక్రయాల విలువతో దాదాపు సమానంగా ఉండటం విశేషం. ఆర్థిక సంవత్సరాలు 2017-24 మధ్య యూజ్డ్ కార్ల విక్రయాలు మందకొడిగా 5 శాతం పెరుగుదలను నమోదు చేయగా.. గత ఆర్థిక సంవత్సరంలో 8 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 10 శాతం వరకు వృద్ధి చోటుచేసుకోనుందని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ అనుజ్ సేథి అంచనా వేశారు. "ఉపయోగించిన కార్ల విక్రయాల నిష్పత్తి ఐదేండ్ల క్రితం 1.0 కంటే తక్కువ నుంచి 1.4 రెట్లకు మెరుగుపడడం, వినియోగదారుల విశ్వాసం పెరగడం, డిజిటల్ విక్రేతల వేదికలు పెరగడం ఈ రంగంలో మార్పును సూచిస్తుంది. ఉపయోగించిన కార్ల సగటు విక్రయ వయస్సు 3.7 ఏండ్లకు చేరుకుందని అంచనా. ఇది వేగవంతమైన మార్పు, ఇది పాత, కొత్త వాహనాల పట్ల పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది." అని అనుజ్ సేథి పేర్కొన్నారు.

## టాటా విద్యుత్ వాహనాలపై భారీ డిస్కౌంట్లు



ఈ ఏడాది జూన్‌లో కంపెనీ ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు గత ఏడాదితో పోలిస్తే 15 శాతం మేరకు తగ్గిన నేపథ్యంలో టాటా మోటార్స్ అమ్మకాలను పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్ వాహనాలపై భారీ డిస్కౌంట్లు ప్రకటించింది. హారియర్ ఈవీపై దాదాపు లక్ష రూపాయల డిసౌంట్లను ప్రకటించింది. అయితే ఈ పరిమిత ఆఫర్ కేవలం ఎంపిక చేసిన వేరియంట్లపైన కొన్ని నగరాల్లోనే అందుబాటులో ఉంటుంది. టాటా వాహన యజమానులకు లాయల్టీ ప్రయోజనాలు లభిస్తాయి. టాటా టియాగో లాంగ్‌రేంజ్ వేరియంట్‌పై రూ. 40 వేల వరకు డిస్కౌంట్ పొందవచ్చు. వినియోగదారులు తమ పాత కారును అమ్మే సమయంలో రూ. 20 వేల క్యాష్ డిస్కౌంట్, రూ. 20 వేలు ఎక్స్చేంజ్ బోనస్‌గా పొందవచ్చు. కంపెనీ టాటా పంచ్ ఈవీపైనా ఇదేతరహా డీల్‌ను అందిస్తోంది. అలాగే దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఈవీల్లో ఒకటైన టాటా నెక్సాన్‌పైనా రూ. 30 వేల ఎక్స్చేంజ్ బోనస్‌ను అందిస్తోంది. అదనంగా లాయల్టీ ప్రయోజనాలు, 6 నెలల పాటు టాటాపవర్ చార్జింగ్ స్టేషన్లలో వెయ్యి యూనిట్ల ఉచిత చార్జింగ్‌ను అందిస్తోంది. టాటా కర్వ్ ఈవీపై కొనుగోలుదారులు రూ. 50 వేల వరకు ఎక్స్చేంజి బోనస్‌తో పాటు లాయల్టీ రివార్డు పొందవచ్చు. అలాగే మొదటి వెయ్యి కొనుగోలుదారులకు టాటా పవర్ చార్జింగ్ స్టేషన్లలో ఆరు నెలల పాటు ఉచిత చార్జింగ్ సదుపాయాన్ని కల్పిస్తోంది.

## ఎక్స్‌ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ధర తగ్గింపు




ఎలన్ మస్క్‌కు చెందిన ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్' భారత్‌లోని వినియోగదారులకు ప్రీమియం సేవలపై తగ్గింపును అందిస్తున్నట్టు తెలిపింది. దేశంలో ఎక్కువ మంది యూజర్లకు చేరువయ్యేందుకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను భారీగా 48 శాతం తగ్గిస్తున్నట్టు వెల్లడించింది. దీనిపై ఇప్పటివరకు నెలకు రూ. 900 వసూలు చేయగా.. దానిని రూ. 470కి తగ్గించింది. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను తీసుకున్న వినియోగదారులు బ్లూటిక్ పొందడం సహా సుదీర్ఘ పోస్టులు చేసుకోవడానికి వీలు కల్పిస్తోన్నట్టు పేర్కొంది. అదే విధంగా వెబ్ మోడ్‌లో ఎక్స్‌ను వినియోగించే వారికి నెల ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ధరను రూ. 650 నుంచి రూ. 427కి తగ్గించింది. నెలవారీ బేసిక్ సబ్‌స్క్రిప్షన్ చార్జీలను రూ. 244 నుంచి రూ. 170కి తగ్గించింది. బేసిక్ వినియోగదారుల వార్షిక సబ్‌స్క్రిప్షన్‌లను కూడా రూ. 2,590 నుంచి రూ. 1,700 తగ్గించినట్టు ఎక్స్ వెల్లడించింది. తన ఆదాయాన్ని పెంచుకొనేందుకు ఎక్స్ 2023 అక్టోబర్‌లో తొలిసారి ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకొచ్చింది.

# జాతీయం - అంతర్జాతీయం




## దేశవ్యాప్తంగా 'ఓటరు జాబితా సమగ్ర సవరణ'

న్యూఢిల్లీ : వచ్చే నెల (ఆగస్టు) నుంచి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఓటరు జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్ )ను చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) సమాయత్తమ వుతోంది. ఇందుకోసం ఎక్కడికక్కడ ఎన్నికల యంత్రాంగాలను క్రియాశీలం చేస్తోంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఓటరు జాబితా సమగ్ర సవరణను మొదలుపెట్టేందుకు ఈసీ సన్నాహాలు చేస్తోంది. వివిధ రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులు (సీఈఓలు) ఆయా రాష్ట్రాల్లో చివరిసారిగా ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) జరిగిన తర్వాత ప్రచురితమైన ఓటరు జాబితాలను బయటికి తీస్తున్నారు. వాటిని తమ అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులోకి తెస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో 2008లో, ఉత్తరాఖండ్‌లో 2006లో చివరిసారిగా ఓటరు జాబితాల సవరణకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. ఆయా సంవత్సరాల్లో ప్రచురించిన ఓటరు జాబితాలను ఢిల్లీ సీఈఓ, ఉత్తరాఖండ్ సీఈఓ అధికారిక వెబ్‌సైట్‌లలో ఇప్పుడు అందుబాటులోకి తెచ్చారు. ఈ ఏడాది అక్టోబరు %-% నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో చివరిసారిగా 2003లో ఓటరు జాబితా సమగ్ర సవరణ జరిగింది. ఆ ఏడాది ప్రచురితమైన ఓటరు జాబితాలోని సమాచారం ఆధారంగానే ఇప్పుడు బీహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణ జరగబోతోంది.

## నీళ్ల కోసం వెళ్తే.. ప్రాణాలు తీస్తున్నారు

గాజాలోని సామాన్య పౌరులపై ఇజ్రాయిల్ దాడులు పాశవికంగా కొనసాగుతున్నాయి. తాగునీటి కోసం ఓ ప్రాంతంలో గుమిగూడిన జనంపై ఆదివారం జరిపిన దాడిలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో అభం శుభం ఎరుగని చిన్నారులు కూడా ఉండడం హృదయాలను కలచివేస్తోంది. గాజా స్ట్రిప్‌లో తాగునీటికి సైతం కటకట ఏర్పడుతోంది. గుక్కెడు నీటి కోసం పాలస్తీనియన్లు సహాయ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు. వారిని లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ అమానుషంగా దాడులు చేస్తోంది. దీంతో చివరికి కలుషిత నీటిని సైతం వాడుకునేందుకు ప్రజలు సిద్ధపడుతున్నారు. నీటి కోసం కేంద్రాల వద్దకు తరలి వస్తున్న ప్రజలను లక్ష్యంగా చేసుకొని భారీగా దాడులు జరుగుతున్నాయి. నీటి పంపిణీ కేంద్రాలను బాంబు దాడితో ధ్వంసం చేశారు. మొత్తంగా ఇజ్రాయిల్ దాడులలో ఆదివారం 59 మంది చనిపోయారు.గాజాలోని అనేక నీటి వనరులను ఇజ్రాయిల్ ధ్వంసం చేస్తోంది. దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. పారిశుధ్య పరిస్థితులు అధ్వాన్నంగా మారాయి. బావులు, బోర్‌వెల్స్ సహా అనేక నీటి వనరులను ఇజ్రాయిల్ ఓ పథకం ప్రకారం నాశనం చేస్తోంది. 'నీటి ప్లాంటు వద్ద నాలుగు గంటలకు పైగా వేచి ఉన్నాం. ఎందుకంటే నీటి లభ్యత తక్కువగా ఉంది. గంటల తరబడి నిలబడ్డా చివరికి వట్టి చేతులతో వెళ్లాల్సి వస్తోంది' అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరాశ్రయులైన పాలస్తీనా ప్రజలు తలదాచుకుంటున్న ప్రాంతాలను కూడా ఇజ్రాయిల్ దళాలు వదలడం లేదు. తాజా మరణాలతో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 58 వేలు దాటిందని పాలస్తీనా ఆరోగ్యశాఖ తెలిపింది.ఎలాంటి జాప్యం లేకుండా పాలస్తీనా అధికారులు ఇంధన సరఫరాలకు అనుమతించాలని పాలస్తీనా రెడ్ క్రీసెంట్ సొసైటీ కోరింది.



## చైనా పర్యటనలో ఆసీస్ ప్రధాని

వారం రోజుల చైనా పర్యటనలో భాగం ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంటోని అల్బనీస్ ఆదివారం బీజింగ్‌కు చేరుకున్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా అల్బనీస్ ఈ పర్యటన సాగిస్తున్నారు. ఆదివారం షాంఘై పార్టీ కార్యదర్శి చెన్ జినింగ్‌తో అల్బనీస్ సమావేశం జరిపారు. 2022లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత అల్బనీస్‌కు ఇది రెండో చైనా పర్యటన. ఇతర ఉత్తరాసియా దేశాలతో పోలిస్తే చైనాతో సంబంధాలు ఆస్ట్రేలియాకు చాలా ముఖ్యమైనవని అల్బనీస్ ఈ పర్యటన సందర్భంగా వ్యాఖ్యానించారు. వారం రోజుల పర్యటన కోసం శనివారం ఆయన షాంఘై చేరుకున్నారు. మంగళవారం వ్యాపార, పర్యాటక, క్రీడా రంగానికి చెందిన ప్రముఖ సంస్థలు, వ్యక్తులతో అల్బనీస్ భేటీ కానున్నారు. ఈ పర్యటనలో ఆస్ట్రేలియా ప్రధాని వెంట అధికారులు, వాణిజ్య వేత్తలతో కూడిన భారీ బృందం కూడా ఉంది. కాగా, ఆస్ట్రేలియా ప్రధాని పర్యటన గురించి చైనా ప్రభుత్వ ఆధీనంలో నడిచే జిన్హువా ఆదివారం ఒక సంపాదకీయం ప్రచురించింది. ఆస్ట్రేలి యాతో చైనా సంబంధాలు క్రమంగా మెరుగుప డుతోందని, తాజాగా ఊపు అందుకుందని అభివర్ణించింది. చైనా, ఆస్ట్రేలియా మధ్య ఎలాంటి సంఘర్షణలు లేవని, పరస్పర గౌరవం ద్వారా విభేదాలను పరిష్కరించడం, ఉమ్మడి ప్రయోజనాలను సాధించడం చేయవచ్చునని సంపాదకీయం తెలిపింది.

## రైలు బోగీల్లో నిఘా నేత్రాలు

న్యూఢిల్లీ: ప్రయాణికుల భద్రతలో భారతీయ రైల్వే తన వేగం పెంచింది. రైలు డోర్ల వద్ద సిసిటీవీల ఏర్పాటుకు కీలక నిర్ణయం తీసుకున్నా రు. దొంగలు, జులాయిలు ఎక్కువగా మహిళల మెడల్లో నుంచి నగలు, బ్యాగులు లాక్కుని వెళ్లుతున్న వైనం గుర్తించి నివారణకు చర్యలు చేపట్టారు. బోగికి ఉండే రెండు డోర్లకు ఒకొక్కటి చొప్పున వీటిని నెలకొల్పుతారు. భద్రతా చర్యల్లో భాగంగా మొత్తం 74వేల కోచ్‌లకు సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సంబంధిత ఏర్పాటుకు ఆమోదం తెలిపారని రైల్వే అధికారులు ప్రకటన వెలువరించారు. ప్రయాణికుల కదలికలను, ప్రత్యేకం గా అనుమానాస్పద వ్యక్తుల సంచారాన్ని పసిగట్టేందుకు, నేరాలు జరిగినప్పుడు నేరస్తులను పట్టుకునేందుకు ఈ కెమెరాలు ఉపయోగపడుతాయి. ప్రయాణికుల మాదిరిగా లోపలికి చేరే దుండగులు, ముఠాలను గుర్తించేందుకు సకాలంలో నివారణ చర్యలకు ఈ కెమెరాలతో వీలేర్పడుతుందని అధికారి ఒకరు తెలిపారు. నార్తర్న్ రైల్వే లోకో ఇంజిన్లు, కోచ్‌లకు ఇప్పుడు ప్రయోగాత్మక రీతిలో అమర్చిన సిసిటీవీ కెమెరాల ఏర్పాట్లు విజయవంతం అయిన దశలో మొత్తం బోగీలకు ఈ ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. వంద కిలోమీటర్ల వేగంతో సాగే రైళ్లలో కూడా దుండగుల ముఖాలు స్పష్టంగా కనబడేలా సరైన దృశ్యీకరణ ఉండే కెమెరాలను ఏర్పాటు చేస్తారని అధికారులు తెలిపారు. వెలుతురు తక్కువ ఉండే సమయంలో కూడా ఈ సిసిటీవీ కెమెరాలు శక్తివంతంగానే పనిచేస్తాయి. ఇక కెమెరాల ఏర్పాటు ద్వారా లభ్యం అయ్యే డాటాతో సక్రమ సత్వర రీతిలో నేరాలను చేదించేందుకు, నేరగాళ్లను పట్టుకునేందుకు అవసరం అయిన రీతిలో ఎఐ పరిజ్ఞానం వాడుకోవాలని రైల్వే మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. కేవలం డోర్ల వద్ద సిసిటీవీల ఏర్పాట్లు వల్ల లోపల ప్రయాణికుల గోప్యతకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. కేవలం గేట్ల వద్ద దుండగులను అదుపులో పెట్టేందుకు ఇవి ఉపయోగపడుతాయని వెల్లడించారు.

## శుభాన్షు శుక్లా రాకకు సర్వం సిద్ధం

అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాన్ష శుక్లా ఎల్లుండి నింగి నుంచి భూమ్మీదకి దిగనున్నారు. అందుకు అమెరికా స్పేస్ సెంటర్ నాసా వారి రాక సంబంధించిన అన్ని ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్లు పేర్కొంది. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు ఈనెల 15న భూమికి తిరిగి రానున్నారు.భారత కాలమానం ప్రకారం వీరు ఈ నెల 14న మధ్యాహ్నం 2.25 గంటలకు..



అంతరిక్ష కేంద్రానికి అనుసంధానమై ఉన్న డ్రాగన్ వ్యోమనౌకలోకి ప్రవేశిస్తారు. స్పేస్‌సూట్‌లు ధరించి, అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారు. సాయంత్రం 4.35 నిమిషాలకు ఈ వ్యోమనౌక.. అంతరిక్ష కేంద్రంతో విడిపోతుంది. క్రమంగా వేగాన్ని తగ్గించుకొని భూవాతావరణంలోకి ప్రవేశిస్తుంది. మరుసటి రోజు మధ్యాహ్నం 3 గంటలకు అమెరికాలోని కాలిఫోర్నియా తీరానికి చేరువలో సాగర జలాల్లో దిగుతుంది. అనంతరం వ్యోమగాములు ఏడు రోజుల పాటు ప్రత్యేక పునరావాస కేంద్రంలో ఉంటారు. దాదాపు 18 రోజుల పాటు రోదసిలోని భారరహిత స్థితిలో గడిపిన వ్యోమగాములు తిరిగి భూమి గురుత్వాకర్షణ శక్తికి అలవాటుపడేలా చూడటం దీని ఉద్దేశం. మరోవైపు శుభాంశు ఆరోగ్యాన్ని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు సంబంధించిన ఫ్లైట్ సర్జన్లు కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.



## తృటిలో పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్న మాజీ సిఎం

మండి: హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమత్రి జైరాం ఠాకూర్ కు తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా కొండచరియలు విరిగిపడి.. మాజీ సిఎం కారును ఢీకొట్టాయి. అయితే, ఆయన సురక్షితంగా బయటపడటంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. కొడచరియలు వాహనాన్ని ఢీకొనడానికి కొద్ది క్షణాల ముందు ఆయన కిందకు దిగడంతో ప్రాణపాయం నుంచి బయటపడ్డారు. మండి జిల్లా సెరాజ్ ప్రాంతంలోని కర్సోగ్ నుండి తునాగ్‌కు ఠాకూర్ తిరిగి వస్తుండగా శంకర్ దెహ్రా సమీపంలో ఈ సంఘటన జరిగింది. ఆకస్మికంగా కొండచరియలు విరిగిపడటం ఆ ప్రాంతంలో ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. సంఘటన జరిగిన కొద్దిసేపటికే, ధార్వార్ థాచ్ ప్రాంతంలో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో పలు ఇండ్లు దెబ్బతిన్నాయి. రోడ్డు ధ్వంసం కావడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ క్రమంలో సంఘటనాస్థలానికి చేరుకున్న స్థానిక రెస్క్యూ, విపత్తు నిర్వహణ అధికార బృందాలు సహాయ చర్యలను చేపట్టాయి. అయితే, ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో సహాయ చర్యలకు అంతరాయం కలుగుతోంది.

## బీహార్ లో మళ్లీ కాల్పుల కలకలం

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ.. రాజధాని పట్నాలో పట్టపగలు జితేంద్ర కుమార్ మహతో(58) అనే న్యాయవాదిని హత్యచేశారు. పట్నా లోని సుల్తాన్ పూర్ పోలీసు స్టేషన్ లో ఈ హత్య జరిగింది. బీహార్ లో కేవలం 24 గంటల్లో తుపాకీ కాల్పుల ఘటన చోటు చేసుకోవడం ఆందోళన కల్గిస్తోంది. ప్రస్తుతం పెద్దగా ప్రాక్టీస్ లోని ఆ న్యాయవాది టీ తాగి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని దుండగులు మహతో పై కాల్పులు జరిపారని పట్నా ఈస్ట్ ఎస్పీ పరిచయ్ కుమార్ తెలిపారు. నేరస్తులు మహతోను కాల్పులు జరుపగానే, తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలించారని, కానీ అక్కడ ఆయన మరణించారని ఎస్పీ చెప్పారు. సంఘటన స్థలం నుంచి మూడు బులెట్ షెల్స్ స్వాధీనం చేసుకుని, అన్ని కోణాల నుంచి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. పట్నాలో న్యాయవాది కాల్పుల బారిన పడగా, బీహార్ లో వివిధ ప్రాంతాలలో 24 గంటలలో మూడు ప్రాణాంతక కాల్పుల ఘటనలు నమోదయ్యాయి. సీతామర్హి జిల్లాలో బిజీ మార్కెట్ ప్రాంతమైన మెహసల్ చోక్ వద్ద గుర్తు తెలియని దుండగులు వ్యాపారి పుతు ఖాన్ తలపై పాయింట్ - బ్లాంక్ రేజ్ లో కాల్చులు జరిపి చంపారు. అది జరిగిన కొద్ది గంటల తర్వాత పట్నా జిల్లా షేక్ పురా గ్రామంలో పశువైద్యుడు సురేంద్ర కుమార్ (50) పై గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. పట్నా ఎయిమ్స్ కు తరలించినా ఆయన గాయాలతో చనిపోయాడు. పట్నాలోని రామకృష్ణ నగర్ ప్రాంతంలో గుర్తు తెలియని దుండగులు కిరాణ దుకాణం యజమాని విక్రమ్ ఝాను కాల్చి చంపారు. గురు, శుక్రవారాలలో 24 గంటల్లో ఈ దారుణాలు జరిగాయి.

## బలవంతంగా 'నానో' ఎరువులు అమ్మొద్దు

న్యూఢిల్లీ : నానో ఎరువుల అమ్మకాలకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న ఆందోళనలకు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చింది. నానో ఎరువులు, బయోస్టిమ్యులెంట్లను బలవంతంగా రైతుల కు అమ్మడాన్ని తక్షణమే నిలిపివేయాలని రాష్ట్రాలకు కేంద్రం లేఖ రాసింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఈమేరకు లేఖ రాశారు. యూరియా, డీఏపీ వంటి సబ్సిడీపై లభించే సాంప్రదాయ ఎరువుల స్థానంలో రైతులకు బలవంతంగా నానో ఎరువులను విక్రయించవద్దని లేఖలో మంత్రి స్పష్టం చేశారు. నానో ఎరువులు కొనుగోలు చేయకపోతే రైతులకు సాంప్రదాయ ఎరువులను విక్రయించడం లేదని వస్తున్న ఫిర్యాదులను మంత్రి ప్రస్తావించారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ, నాసిరకం ఎరువుల అమ్మకాలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయించడం, సబ్సిడీ ఎరువుల మళ్లింపు వంటి కార్యకలాపాలను రాష్ట్రాలు కఠినంగా పర్యవేక్షించాలని, వాటిపై వేగంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు.

ఎరువుల ఉత్పత్తి, అమ్మకాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని రాష్ట్రాలకు సూచించారు. సాంప్రదాయ ఎరువులకు బదులుగా నానో ఎరువులు, బయోస్టిమ్యులెంట్ల విక్రయాలు పెంచాలన్న కేంద్రం నిర్ణయంపై దేశంలోని పలు ప్రాంతాల్లో రైతులు ఆందోళనలు చేశారు. సాంప్రదాయ ఎరువులతో పోలిస్తే వీటి ధర అధికంగా ఉండటం, వీటి వినియోగంతో సరైన దిగుబడులు రాకపోవడంతో అన్నదాతలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## 'ఆపరేషన్ కలనేమి'.. 82 మంది ఫేక్ బాబాలు అరెస్టు

డెహ్రాడూన్: ఫేక్ బాబాలపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. వారిని పట్టుకునేందుకు 'ఆపరేషన్ కలనేమి'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ లో భాగంగా సాధువుల వేషంలో ప్రజలను మోసం చేస్తున్నారనే ఆరోపణలతో ఒక్క రోజే 34 మంది దొంగ బాబాలను పోలీసులు అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. తాజా అరెస్టుతో ఈ ఆపరేషన్‌లో మొత్తం 82 మంది నకిలీ బాబాలను అరెస్టు చేసినట్లు చెప్పారు. మతం ముసుగులో ప్రజా విశ్వాసాన్ని దోపిడీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సూచనల మేరకు గురువారం ఈ డ్రైవ్ ప్రారంభించినట్లు డెహ్రాడూన్ సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ (%యూ%) అజయ్ సింగ్ తెలిపారు. పలు బృందాలను ఏర్పాటు చేసి.. ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న ఇటువంటి మోసగాళ్ల గురించి సమాచారం అందిన ప్రదేశాలలో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆదివారం అరెస్టు చేసిన 34 మందిలో 23 మంది ఇతర రాష్ట్రాల నివాసితులు ఉన్నారని ఆయన అన్నారు. గత మూడు రోజుల్లో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 82 మంది వ్యక్తులను అరెస్టు చేసి.. వారిపై భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత విభాగాల కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## డొమెస్టిక్ ఫ్లైట్ అని ఎక్కితే.. ఏకంగా ఇంకో దేశంలో దించేశారు..

పాకిస్థాన్‌కు చెందిన ఓ ఎయిర్‌లైన్స్ చేసిన ఘనకార్యం వల్ల స్వదేశంలో దిగాల్సిన ఓ వ్యక్తి ఏకంగా వేరే దేశంలో దిగాల్సిన పరిస్థితి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. పాకిస్థాన్‌కు చెందిన షాజహాన్ అనే వ్యక్తి లాహోర్ నుంచి కరాచీకి వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చాడు. సెక్యూరిటీ చెకింగ్ పూర్తి చేసుకొని కరాచీ వెళ్లే విమానం అనుకొని మరో విమానం ఎక్కేడు. సిబ్బందికి తన టికెట్ చూపించినప్పుడు కూడా వాళ్లు తప్పును గమించలేదు. విమానం టేకాఫ్ అయిన ఎంతసేపటికీ కరాచీ రాకపోగంతో షాజహాన్ అనుమానం వచ్చి విమాన సిబ్బందిని ప్రశ్నించగా.. అసలు విషయం అప్పుడు బయటపడింది. కరాచీ వెళ్లే విమానం కాకుండా.. అతను సౌదీ వెళ్లే విమానంలో ఎక్కాడు. అయితే సిబ్బంది మాత్రం ప్రయాణికుడిదే తప్పు అని దబాయించారు.

## ఎఫ్ బిఐ అదుపుతో 8 మంది ఖలిస్తానీ టెర్రరిస్టులు

శాన్ జోక్విన్ కౌంటీలో ఒక ముఠా కిడ్నాప్ కు సంబంధించిన కేసులో అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్ (ఎఫ్ బిఐ) 8 మంది ఖలిస్తానీ టెర్రరిస్ట్ లను అరెస్ట్ చేసింది. వారిలో భారతదేశానికి చెందిననేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ గా ప్రకటించిన పంజాబ్ కు చెందిన గ్యాంగ్ స్టర్ పవిట్టర్ సింగ్ బటాలా కూడ్ ఉన్నారు. నిషేధిత టెర్రరిస్ట్ సంస్థ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ తో సంబంధం ఉన్న వ్యక్తి పవిట్టర్ సింగ్ బటాలా. పలు టెర్రరిస్ట్ కార్యకలాపాలలో పాల్గొన్నందుకు అతడిని భారతదేశంలో మోస్ట్ వాంటెడ్ గా ఉన్నారు. శాన్ జోక్విన్ కౌంటీలో కిడ్నాప్, హింసాత్మక చర్యలతో వేధించిన కేసులో ఎఫ్ బిఐ శుక్రవారం నాడు అమెరికాలోని పలు ప్రాంతాలలో దాదాపు 8 మందిని అరెస్ట్ చేసినట్లు షెరీఫ్ కార్యాలయం తెలిపింది. 2025 జూలై 11నముఠా సంబంధిత కిడ్నాప్, చిత్రహింసల దర్యాప్తులో భాగంగా శాన్ జోక్విన్ కౌంటీ అంతటా, ఐదు దర్యాప్త సంస్థలు సమన్వయంతోవారెంట్ లను అమలు చేశాయి. ఆ సంస్థలలో కౌంటీ షెరీఫ్ ఆఫీస్ ఏజెంట్ యూనిట్, స్టాక్టన్ పోలీసు డిపార్ట్ మెంట్ స్వాట్ టీమ్, మాంటెకా పోలీస్ డిపార్ట్ మెంట్ స్వాట్ టీమ్, సాటనిస్లాస్ కౌంటీ షెరిఫ్ ఆఫీస్ టీమ్, ఎఫ్ బీఐ స్వాట్ టీమ్ ఉన్నాయి.బటాలా తో పాటు, అరెస్ట్ అయిన వారిలో దిల్ ప్రీత్ సింగ్, అమృత్ పాల్ సింగ్, అర్ష్ ప్రీత్ సింగ్, మన్ ప్రీత్ రంధావా, సరబ్ జిత్ సింగ్, గుర్తాజ్ సింగ్




, విశాల్ అనే వ్యక్తి అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. నిందితులలో కిడ్నాప్, హింస, అక్రమ నిర్బంధం, సాక్షులను బెదిరించడం, సెమీ ఆటోమేటిక్ తుపాకీతో దాడి, వంటి ఆరోపణలు ఉన్నాయి. వారిని శాన్ జోక్విన్ కౌంటీ జైలుకు పంపారు. వారివద్ద మెషిన్ గన్, రిజిస్టర్ చేయని లోడ్ చేసిన హ్యాండ్ గన్ దొరికాయి. తనిఖీలో ఆరు తుపాకులు, పూర్తిగా ఆటో మేటిక్ గ్లోక్ తో సహా వందలాది రౌండ్ల తూటాలు అధిక సామర్థ్యం గల మ్యాగజైన్లు, 15వేల అమెరికా డాలర్లు స్వాధీనం చేసుకున్నారు.

## బోల్సొనారోను కాపాడేందుకే..

బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జెయిర్ బోల్సొనారోను విచారణ నుంచి కాపాడేందుకే ఆ దేశంపై భారీగా సుంకాలు విధించాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయించారు. తన తండ్రిని కాపాడుకునేందుకు బోల్సొనారో కుమారుడు ఎడ్వర్డో బోల్సొనారో మార్చి నుంచి శ్వేతసౌధం చుట్టూ తిరుగుతూ అక్కడి అధికారులతో మంతనాలు జరుపుతున్నారు. ఎడ్వర్డో బ్రెజిల్ కాంగ్రెస్ సభ్యుడు. తనను, తన తండ్రిని కటకటాల వెనక్కి నెట్టాలని బ్రెజిల్ సుప్రీంకోర్టు భావిస్తోందని, తమను ఎలాగైనా ఈ గండం నుంచి గట్టెక్కించాలని ఎడ్వర్డో అమెరికా అధికారులకు మొరపెట్టుకున్నారు. దీంతో బోల్సొనారోను కాపాడేందుకు ట్రంప్ రంగంలోకి దిగారు. ఆయనపై చర్యలకు స్వస్తి చెప్పేలా బ్రెజిల్‌పై ఒత్తిడి తేవాలని నిశ్చయించుకున్నారు. అందులో భాగంగానే బ్రెజిల్ దిగుమతులపై భారీ సుంకాలు విధించి, దాన్ని తన దారికి తెచ్చుకోవాలని నిర్ణయించారు. తన తండ్రిపై జరుగుతున్న విచారణను పర్యవేక్షిస్తున్న బ్రెజిల్ న్యాయమూర్తిపై ఆంక్షలు విధించాలని శ్వేతసౌధంలోని సీనియర్ అధికారులపై ఒత్తిడి తెస్తున్నానని ఎడ్వర్డో స్వయంగా చెప్పారు. ఓ న్యాయమూర్తిపై ఆంక్షలు విధిస్తే 20 కోట్ల మంది బ్రెజిలియన్లకు హాని కలుగుతుందని ట్రంప్‌నకు తెలియంది కాదు. ఎవరికి ఎంత ఇబ్బంది కలిగినప్పటికీ తన రాజకీయ ప్రయోజనాలు కాపాడుకోవడానికే ఆయన ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే ఆర్థిక విధ్వంసానికి పాల్పడడం, శత్రు దేశాలపై తీవ్రమైన రాజకీయ ఒత్తిడి తేవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.

# చక్కని ఆరోగ్యం



## అరటిపండు తింటే బరువు పెరుగుతారా..?

అరటి పండు అంటే అందరు ఇష్టంగా తింటారు. సీజన్‌తో సంబంధం లేకుండా అన్నీ రోజుల్లో ఇది లభిస్తుంది. ఈ పండులో ఎన్నో పోషకాలు ఉంటాయి. దీన్ని తినడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అయితే అరటి తింటే బరువు పెరుగుతారా..? తగ్గుతారా..? అనేది చాలా మందికి తెలియదు. అరటిపండు.. సీజన్ తో పనిలేకుండా లభించే పండు. చాలా సులభంగా తక్కువ ధరకే దొరుకుతుంది ఈ పండు. చాలా ఇండ్లలో అరటి తప్పకుండా ఉంటుంది. అన్ని వయసుల వారు దీనిని ఇష్టంగా తింటారు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఫైబర్, పొటాషియం, విటమిన్ బీ6 వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. అరటిని తింటే తక్షణ శక్తి లభిస్తుంది. అయితే అరటి తింటే బరువు పెరుగుతారా..? లేక తగ్గుతారా అనేది చాలా మందికి డౌట్. దీనికి సంబంధించి ఆరోగ్య నిపుణులు కీలక విషయాలు చెబుతున్నారు. మీడియం సైజు అరటిపండులో సుమారుగా.. 105 కేలరీలు, 27 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 3 గ్రాముల ఫైబర్, 1.3 గ్రాముల ప్రోటీన్, 0.3 గ్రాముల కొవ్వు ఉంటాయి. అంటే అరటిపండు తక్కువ కొవ్వు, అధిక ఫైబర్, అధిక శక్తి కలిగిన పండు అని అర్థం. అరటిపండును అధికంగా, టైమ్ కాని టైమ్‌లో తింటే బరువు పెరుగుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజుకు 2-3 అరటిపండ్లు తింటే బరువు పెరిగే అవకాశం ఉంది. అరటిపండులో కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెర పుష్కలంగా ఉంటాయి. కాబట్టి మీరు దానిని తిన్న తర్వాత తగినంత శారీరక శ్రమ చేయకపోతే అది శరీరంలో కొవ్వుగా మారుతుంది. అప్పుడు ఆటోమేటిక్‌గా బరువు పెరుగుతారు. అరటి పండును సమతుల్య పరిమాణంలో, సరైన సమయంలో తినడం వల్ల బరువు తగ్గే అవకాశాలు ఉన్నాయి. దీనిలో ఉండే ఫైబర్ ఎక్కువసేపు కడుపును నిండుగా ఉంచుతుంది. దీంతో వెంటనే ఆకలివేయదు. కాబట్టి తక్కువ తినడం వల్ల బరువు తగ్గే ఛాన్స్ ఉంటుంది. వ్యాయామానికి ముందు అరటిపండు తినడం వల్ల శక్తి లభిస్తుంది. ఇది కొవ్వును కరిగించడంలోనూ సహాయపడుతుంది. కానీ దీని కోసం ప్రతిరోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. రోజుకు ఒకటి కంటే ఎక్కువ అరటిపండ్లు తినకూడదు. రోజుకు ఒక అరటిపండు తినడం పూర్తిగా సురక్షితం, ఆరోగ్యకరమైనదని డైటీషియన్లు చెబుతున్నారు. ఉదయం అల్పాహారం లేదా వ్యాయామానికి ముందు అరటిపండు తినడం మంచిదని చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునేవారు స్మూతీలో అరటిపండును చక్కెర లేదా పాలతో కలపొద్దు. బరువు పెరగాలనుకుంటే.. అరటిపండును పాలు, గింజలు, వేరుశెనగ, వెన్న లేదా పెరుగుతో తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయి.



## మూత్రం రంగు మారి ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

మీ చేతులు – కాళ్ళలో అకస్మాత్తుగా వాపు కనిపించినా.. లేదా మూత్రం రంగు సాధారణం కంటే ముదురు రంగులో ఉంటే అది తీవ్రమైన సమస్యకు సంకేతం కావచ్చు. ఈ సంకేతాలను అర్థం చేసుకోవడం.. సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం. మీ చేతులు – కాళ్ళలో అకస్మాత్తుగా వాపు రావడం ప్రారంభిస్తే లేదా మూత్రం రంగు సాధారణం కంటే ముదురు రంగులో కనిపిస్తే, దానిని తేలికగా తీసుకోవడం ప్రమాదకరం. ఈ లక్షణాలు తీవ్రమైన మూత్రపిండాల సమస్యను సూచిస్తాయి. వాస్తవానికి, మూత్రపిండాలు (కిడ్నీలు) సరిగ్గా పనిచేయనప్పుడు, శరీరంలో నీరు, విషపూరిత పదార్థాలు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. దీని ప్రభావం మొదట చేతులు, కాళ్ళ వాపు, మూత్రం రంగుపై కనిపిస్తుంది. సాధారణ పరిస్థితులలో, మూత్రపిండాలు శరీరం నుండి విషపూరిత మూలకాలను, అదనపు నీటిని తొలగిస్తాయి. కానీ అది సరిగ్గా పనిచేయలేనప్పుడు, ఈ లక్షణాలు క్రమంగా బయటపడతాయి.. ఎక్కువ కాలం వీటిని విస్మరిస్తే ప్రమాదకరంగా మారుతుంది. మూత్రపిండాలు మన శరీరాన్ని వడపోత వ్యవస్థగా చేస్తాయి. ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మూత్రం ద్వారా విష పదార్థాలను తొలగిస్తుంది. ఈ అవయవం సరిగ్గా పనిచేయనప్పుడు, శరీరంలో విష పదార్థాలు, నీరు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. ఇది వాపు, అధిక రక్తపోటు, బలహీనత వంటి సమస్యలకు దారితీస్తుంది. మూత్రపిండాల వ్యాధి మూత్రాన్ని మాత్రమే కాకుండా మొత్తం శరీరం పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది ఎముక బలాన్ని తగ్గిస్తుంది.. రక్తహీనతకు కారణమవుతుంది.. గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. వ్యాధి తీవ్రమైతే, వ్యక్తి డయాలసిస్ చేయించుకోవలసి ఉంటుంది లేదా మూత్రపిండ మార్పిడి కూడా అవసరం కావచ్చు. అందువల్ల, వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స పొందడం చాలా ముఖ్యం. సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని నెఫ్రాలజీ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు వర్మ వివరిస్తూ.. మూత్రపిండాల వ్యాధి నెమ్మదిగా అభివృద్ధి చెందుతుందని.. దాని లక్షణాలు ప్రారంభంలో చాలా సాధారణం అనిపించవచ్చని పేర్కొన్నారు.. తరచుగా ప్రజలు వాటిని అలసట, నిర్జలీకరణం లేదా బలహీనతగా భావించి విస్మరిస్తారు. కానీ మీరు ఈ లక్షణాలను తీవ్రంగా తీసుకుంటే, సకాలంలో చికిత్స సాధ్యమవుతుంది. చేతులు, కాళ్ళు, ముఖంలో వాపు అత్యంత సాధారణ లక్షణం. దీనితో పాటు, మూత్రం రంగు నల్లబడటం, నురుగుతో కూడిన మూత్రం లేదా తరచుగా మూత్ర విసర్జన చేయాల్సిన అవసరం ఉన్నట్లు అనిపించడం కూడా సంకేతాలు.. అని తెలిపారు.

## ఈ ఫుడ్స్‌ను ఇలా తింటున్నారా.? ప్రమాదంతో సహజీవనం చేస్తున్నట్టే..

ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవడం చాల అవసరం. శరీరం పనితీరు బగుండాలంటే విటమిన్లు, ప్రోటీన్లు , కాల్షియం, మినరల్స్ పుష్కలంగా ఉన్న ఆహారాలు తీసుకోవాలి. ఈ పోషకాలు ఎన్నో ఆహారాలు, పానీయాలు తీసుకోవడం ద్వారా లభిస్తాయి. వీటి కోసం వైద్యులు, ఆరోగ్య నిపుణులు ఎప్పటికప్పుడు ఎలాంటి ఆహారాలను తీసుకోవాలో ప్రజలకు సిఫార్సు చేస్తున్న. అయితే మనం ప్రతిరోజూ తినే కొన్ని ఆహారాలు ఆరోగ్యానికి హాని చేస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఆరోగ్యంగా కనిపిస్తున్నా కొన్ని పదార్థాలు నెమ్మదిగా మన శరీరానికి హాని కలిగిస్తుంటాయి. పాలకూర: ఇటీవల జరిగిన సర్వేలో ఫుడ్ పాయిజనింగ్‌కు కారణమయ్యే ఆహారాలు ఎన్ని ఉన్నాయి. ఏవున్నాయో అని తెలుసుకున్నారు. ఇందులో పాలకూర నంబర్ వన్ ప్లేస్ లో ఉంది. కాబట్టి తినే ముందు శుభ్రంగా కడుక్కోవడం మంచిది. గుడ్లు: కోడి గుడ్డుపై అతుక్కుపోయి కొన్ని క్రిములు ఉన్న కారణంగా వాటిని అలాగే తీసుకుంటే రోగాల బారిన పడే ఛాన్స్ ఉంటుంది. ఇవి కడుపులోకి చేసితే సాల్మొనెల్లా ఇన్ఫెక్షన్ కలించవచ్చు. పిల్లలు, వృద్ధులు, బలహీన రోగనిరోధక శక్తి కలిగిన వారు ముఖ్యంగా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అందుకే గుడ్లు కడిగిన తర్వాతే తినాలి. చికెన్: మాంసంలో క్యాంపిలోబాక్టర్ అనే బ్యాక్టీరియా కలిగి ఉంటుంది. ఏది జ్వరం, జీర్ణశయాంతర సమస్యలు కారణమవుతుంది. చికెన్ కిదిగినప్పటికీ ఈ బ్యాక్టీరియా ఇంకా మిగిలి ఉంటుంది. ఉందుకే పచ్చి చికెన్‌ను బాగా కడగాలి ఉపయోగించాలి. చికెన్‌ను కట్ చేసిన వెంటనే కట్టింగ్ బోర్డులు,

కత్తులను శుభ్రంగా కడగాలి. ట్యూనా చేప: డీఫ్రాస్ట్ చేసిన చేపల స్టోర్ చేసినప్పుడు జాగ్రత్త వహించకుంటే స్కాంబ్రోటాక్సిన్ అనే టాక్సిక్ ప్రోటీన్ ఏర్పడుతుంది. ఇది చర్మపై దద్దుర్లు, వాంతులు, పొత్తికడుపు నొప్పి, అతిసారం, అధిక హృదయ స్పందన రేటు, దృష్టిని కోల్పోయేలా చేసే ప్రమాదం ఉంది. చీజ్: చీజ్‌లో ఎటువంటి విషపూరిత రసాయనాలు లేనప్పటికీ దీన్ని తయారుచేసినప్పుడు కల్తీ జరిగితే మాత్రం విషంగా మారుతుంది. దీని తయారీ సమయంలో జబ్బుపడిన జంతువులు దగ్గర లేకుండా చూసుకోవాలి. పాశ్చరైజ్డ్ పాలను ఉపయోగించడం వల్ల బ్రూసెల్లోసిస్, లిస్టెరియోసిస్ అభివృద్ధి చెందే ప్రమాదం ఉంది.

## అతిగా వర్కౌట్ చేస్తున్నారా.?

శరీరం ఫిట్‌గా ఉండాలంటే వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. బిజీ లైఫ్‌లో మిమ్మల్ని మీరు ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, శరీరాన్ని చురుకుగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఆఫీసులో గంటల తరబడి డెస్క్ వర్క్ చేస్తాం. ఎక్కువ సేపు సీట్లో కూర్చుంటాం.. దాని వల్ల మన శరీరం ఫిట్ గా ఉండదు. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి, హెల్తీ డైట్‌తో పాటు రోజువారీ వర్కవుట్‌లు చేయడం అవసరం. అయితే అధిక వ్యాయామం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎక్కువసేపు వర్కవుట్ చేయడం వల్ల బీపీ ఎక్కువ కావడం తరచుగా కనిపిస్తుంది. శరీరం ఫిట్‌గా ఉండాలంటే వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. అయితే అధిక వ్యాయామం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎక్కువసేపు వర్కవుట్ చేయడం వల్ల బీపీ ఎక్కువ కావడం తరచుగా కనిపిస్తుంది. శరీరానికి వ్యాయామం అవసరం, కానీ అధిక వ్యాయామం కూడా మీ మరణానికి కారణం కావచ్చు. వారానికి 150 నిమిషాల వ్యాయామం లేదా ప్రతి వారం కేవలం 75 నిమిషాల వ్యాయామం చేస్తే మీ శరీరం ఖచ్చితంగా ఫిట్‌గా ఉంటుంది. శరీరాన్ని ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పరిమిత సమయం వరకు వ్యాయామం చేస్తే సరిపోతుంది. మీరు కూడా జిమ్ చేస్తే, కొన్ని విషయాలను గుర్తుంచుకోండి. తద్వారా వ్యాయామం మీ శరీరంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బలవంతంగా వ్యాయామం చేయవద్దు: చాలమంది కండరాలు లేదా అబ్స్ కోసం లేదా బరువు తగ్గడానికి ఎక్కువ సమయం వ్యాయామం చేస్తుంటారు. ఇలా చేస్తే కొవ్వు త్వరగా కరిగిపోతుందని భావిస్తున్నారు. వ్యాయామంతో శీఘ్ర ప్రయోజనాలను పొందడానికి గంటల తరబడి వర్కౌట్స్ చేయడం ప్రాణాంతకం. ఎక్కువ వ్యాయామం చేయడం వల్ల బీపీ అధికం కావడం, కండరాలు పట్టేయడం, ఎముకలు బలహీనపడడం వంటివి జరుగుతాయి. మీ వ్యాయామం ఉపయోగకరంగా ఉండాలంటే 30 నుంచి 45 నిమిషాల పాటు మితమైన వేగంతో వ్యాయామం చేయండి. ఎక్కువ వ్యాయామం చేయడం వల్ల అలసట: అతిగా వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని చురుకుదనం పోయి అలసట వస్తుంది. ఎక్కువ సేపు వర్కవుట్ చేస్తే శరీరంలో బలహీనత పెడుతుంది. తొందరపడి వ్యాయామం చేయకూడదని గుర్తుంచుకోండి. శరీరం ఫిట్‌గా ఉండాలంటే 40-45 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే సరిపోతుంది.



## జీలకర్ర నీరు తాగితే బరువు తగ్గుతుందా..?

ఉరుకులు పరుగుల జీవితం.. పని ఒత్తిడి, అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారం.. ఇవన్నీ మనం అనారోగ్యం బారిన పడేలా చేస్తున్నాయి.. ముఖ్యంగా చాలా మంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అధికంగా బరువు పెరగడం వల్ల.. కొలెస్ట్రాల్ పెరగడంతో బీపీ, గుండె జబ్బులు లాంటి ప్రమాదకర వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఉరుకులు పరుగుల జీవితం.. పని ఒత్తిడి, అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారం.. ఇవన్నీ మనం అనారోగ్యం బారిన పడేలా చేస్తున్నాయి.. ముఖ్యంగా చాలా మంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అధికంగా బరువు పెరగడం వల్ల.. కొలెస్ట్రాల్ పెరగడంతో బీపీ, గుండె జబ్బులు లాంటి ప్రమాదకర వ్యాధులు చుట్టుముడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల మధ్య.. చాలా మంది బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో.. బరువు తగ్గడానికి కొత్త డీటాక్స్ వాటర్ లేదా హెూం రెమెడీ లాంటివి రీల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.. వీటిని మీ శరీర అవసరాలు తెలియకుండా మీ ఆహారంలో ఏదైనా చేర్చుకోవడం ప్రమాదకరం అంటున్నారు వైద్య నిపుణులు. బరువు తగ్గడంపై ఈ రోజుల్లో సోషల్ మీడియాలో ఏదో ఒక ఇంటి నివారణ వైరల్ అవుతోంది. ముఖ్యంగా బరువు తగ్గడంపై తయారు చేసిన రీల్స్ లక్షలాది సార్లు వీక్షించబడుతున్నాయి.. అలాగే చాలా మంది షేర్ చేస్తున్నారు.. అలాంటి ఇంటి నివారణల్లో ఒకటి ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం. ఉదయాన్నే ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల ఊబకాయం వేగంగా తగ్గుతుందని, జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుందని.. బొడ్డు కొవ్వు తగ్గుతుందని చెప్పబడుతోంది. కానీ ఈ వాదనలో ఏదైనా నిజం ఉందా అనే ప్రశ్న తలెత్తుతుంది? దీనిపై వైద్య శాస్త్రం ఏమి చెబుతుంది? సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రీల్స్‌లో, ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల బరువు త్వరగా తగ్గుతుందని చెబుతున్నారు. లక్షలాది మంది ఆలోచించకుండానే ఇలాంటి ఇంటి నివారణలను తీసుకోవడం ప్రారంభిస్తారు.. కానీ ఇవి నిజంగా ప్రభావవంతంగా ఉన్నాయా లేదా ప్రదర్శనలో భాగమేనా అనే ప్రశ్న తలెత్తుతుంది.

# భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన



జన్నారం,జూలై 14(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని ధర్మారం గ్రామ సమీపంలోని బీమన్నదేవుని గుట్ట వద్ద పోచమ్మతల్లీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు, భక్తుల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగిన ప్రతిష్టాపన కార్యక్రమంకు గ్రామస్తులు ఉపవాస దీక్షలు పాటించి చివరి వారం ఆదివారం రోజున పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన చేశారు.ఆ గ్రామ మాజీ సర్పంచ్ మగ్గిడి ప్రణవ్ కుమార్ స్వంతంగా ఆలయాన్ని నిర్మించగా, గ్రామస్తులు, దాతలు సహకారంతో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన చేశారు.మూడు రోజులు పాటు దేవాలయంలో వివిధ పూజలు,అభిషేకాలు,యజ్ఞాలు,హోమాలు జరిపారు.యంత్ర ప్రతిష్టావనాచార్యులు కట్ట నరసింహశాస్త్రి స్వామిజీ బృందం ఆధ్వర్యంలో జరిగిన మహా క్రతువులో అమ్మవారి నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**-ప్రజావాణి ఫిర్యాదులు :41**

**-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



జగిత్యాల జూలై 14 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత తో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41 పిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూదన్ కోరుట్ల మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి జి వాకర్ రెడ్డి శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు తహసీల్దర్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మృత్యుంజయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు,అన్నదానం



మధిర జూలై 14 (వుదయం ప్రతినిధి) శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయంలో సోమవారం నాడు ప్రత్యేక పూజలు అనంతరం దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయంలో ప్రతి సోమవారం నాడు దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయంలో ప్రతిరోజు ఉదయాస్తము నుండి ప్రత్యేక అభిషేకాలు తో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులకు ప్రతిరోజు వారి పేరు మీద గోత్రనామాలతో భక్తులు వారి పేరు ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. సోమవారం నాడు దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ సోమవారం నాడు శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించడం అన్నదాన కార్యక్రమం పాల్గొనటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం వల్ల ఆ ఈశ్వరుడు ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ భక్తులు, పబ్బతి రమేష్, మైనీడి జగన్ మోహన్ రావు, బవిరిసెట్టి సాంబశివరావు,పూజారులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ ఆలయ సిబ్బంది రాధ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మన ఊరు మనబడి కాంట్రాక్టర్ల ధర్నా..



పరకాల జులై 14 (వుదయం ప్రతినిధి: కమిషనర్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ ఆఫీస్ ముందు మన ఊరు మనబడి కాంట్రాక్టర్లు తెలంగాణ అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున పెండింగ్ బిల్లులలు చెల్లించాలంటూ ఆఫీసు ముందు ధర్నా చేయడం జరిగింది. గత ప్రభుత్వం 2022 -23 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా శిథిల వ్యవస్థలో ఉన్న తరగతి గదులు గాని డైనింగ్ హాల్ టాయిలెట్ స్, కాంపౌండ్ వాల్ ఎలక్ట్రిషన్ లో భాగంగా లైటింగ్ ఫ్యాన్స్ కార్పొరేట్ స్కూల్లకి దీటుగా పనులు చేయడం జరిగింది. గత ప్రభుత్వం బిల్లులు ఇచ్చుకుంటూ పనులు చేయించడం జరిగింది.మిగతా పెండింగ్ బిల్లులు ఇప్పుడున్న ప్రభుత్వం గత 19 నెలల నుండి బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుంది.కాబట్టి ఈ ప్రభుత్వంలో కలెక్టర్ గారికి ఆరుసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ప్రజా భవన్ మరియు కమిషనర్ డైరెక్టర్ విద్యాశాఖకు నాలుగు సార్లు సమాచారం ఇచ్చినా కూడా ఫలితం లేకపోవడం వల్ల తెలంగాణ అన్ని జిల్లాల నుండి మన ఊరు మనబడి పనులు చేసిన కాంట్రాక్టర్లు కమిషనర్ డైరెక్టర్ విద్యాశాఖ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ లు మాట్లాడుతూ విద్యా శాఖ ముఖ్యమంత్రి దగ్గర్నే ఉన్నది. కాబట్టి దయచేసి మేము పనుల కోసం అప్పులు తెచ్చిన రూపాయలకు వడ్డీలు కట్టలేక మా కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయి.కాబట్టి దయచేసి మా బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలని కోరుచున్నాము కాంట్రాక్టర్లు అందరు కలిసి కమిషనర్ డైరెక్టర్ ఈ. నవీన్ నికోలస్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఇందులో మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు మరియు తెలంగాణ అన్ని జిల్లాల కాంట్రాక్టర్స్ పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణి ద్వారా సమస్యలు తెలియజేయాలి



జన్నారం,జూలై 14(వుదయం విలేకరి) ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో తెలియజేయాలని జన్నారం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రోజున జన్నారం పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు.ప్రజలు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ప్రతి సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుల రూపంలో తమ సమస్యలను తెలియజేస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.మండల ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాగా సోమవారం రోజున వివిధ సమస్యలపై ఐదు దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## భారీ వాహనాలను అనుమతించాలంటూ ఎఫ్డిఓకు వినతి



జన్నారం, జూలై 14(వుదయం విలేఖరి) జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలను అనుమతించాలంటూ స్థానిక ఎఫ్ డి ఓ రామ్మోహన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం రోజున సామాజిక కార్యకర్త భూమాచారి ఆధ్వర్యంలో గుడిహత్నూర్ గ్రామం నుండి జన్నారం మీదుగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు భారీ వాహనాలను అనుమతించి జన్నారం మండల అభివృద్ధికి సహకరించాలంటూ వినతి పత్రంలో పేర్కొన్నారు.జన్నారం మండలంలో అటవీ ఆంక్షలు విధించడం వలన మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందంటూ వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆంక్షలు ఎత్తివేసి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.లేని యెడల నిరాహార దీక్షలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పవన్, మనీష్,ముత్తే శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నికైన మాదాసి రవి.




నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 14. నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవిని ఎన్నుకున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మాదాసి రవి మాట్లాడుతూ నన్ను నమ్మి నాపై ఈ గురుతర బాధ్యతను అప్పజెప్పిన బాధ్యతను ఇలాంటి బేషజాలకు పోకుండా అందర్నీ కలుపుకొని ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలియజేశారు. నా ఈ ఎన్నికకు సహకరించిన కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగుల వయోవృద్ధుల సాధికారిక శాఖకు దివ్యాంగుల సహాయ ఉపకరణాలు.

**-జిల్లా డిస్టిక్ స్క్రీని కమిటీ ద్వారా పరిశీలన ధ్రువీకరణ**

జగిత్యాల జూలై 14 (వుదయం ప్రతినిధి) దివ్యాంగుల వయోవృద్ధుల సాధికారిక శాఖకు దివ్యాంగుల సహాయ ఉపకరణాలు (ఆర్ ఎం ఐ స్కూటీ) కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు తేదీ 15 7 2025 మంగళవారం ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయం ప్రజావాణి హాల్లో హాజరు కాగలరు జిల్లా డిస్టిక్ స్క్రీనింగ్ కమిటీ ద్వారా పరిశీలన ధ్రువీకరణ చేయబడును కావున దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఒక జత జిరాక్స్ తో హాజరు కాగలరు

# ప్రభుత్వ పాఠశాలలో నూతన ప్రవేశాలకై సర్వే.



కోరుట్ల జూలై 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనిలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రవేశాలకై సోమవారం విద్యాశాఖ సిబ్బంది స్థానిక మాజీ కౌన్సిలర్ మునిసిపల్ రిసోర్స్ పర్సన్ అంగన్వాడి టీచర్ పేరెంట్స్ కమిటీ సభ్యులు మాదాపూర్ కాలనీ నందు సర్వే నిర్వహించారు ఈ సర్వే లో 30 మంది విద్యార్థులను గుర్తించడం జరిగింది ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మినారాయణ ఆర్పి ఇర్ఫాన బేగం అంగన్వాడి టీచర్ అనసూయ పేరెంట్స్ కమిటీ సభ్యులు షేక్ అజర్ రిహన బేగం సిఆర్పి లు టి సత్యనారాయణ రావు దేవేందర్ పి గంగాధర్ మాన్విత జ్యోతి లు పాల్గొన్నారు

# డోర్నకల్ మండలంలో రైతులకు యూరియా కట్టలు అందుబాటులో ఉన్నాయి

**-వ్యవసాయ అధికారులు మురళి**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలంలో రైతులు ఎరువులు యూరియా,విషయంలో ఎటువంటి అపోహలకు గురికావద్దు సోషల్ మీడియాలో యూరియా ఏరువుల కట్ట, గురించి అపోహాలు అసత్యపు ప్రచారాలను నమ్మొద్దు అని డోర్నకల్ మండలం వ్యవసాయ అధికారి మురళి మోహన్ తెలిపారు చిలుకోడు గ్రామంలో రైతు వేదిక లో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. డోర్నకల్ మండలం రైతులు ప్రధానంగా, పత్తి, వరి, మిర్చి, మొక్కజొన్న, నాలుగు పంటలు పండిస్తారని ఈ పంటలకు సంబంధించి ఎరువులు యూరియా ప్రతి రోజూ రైతులు ఆధార్ కార్డు, ను బయోడేటాలో నమోదు చేసి ఆగ్రోస్ , సొసైటీ, పెర్టిలేజర్ షాపుల్లో యూరియా సరఫరా చేయడం జరుగుతుందని వ్యవసాయదారులు గమనించాలని తెలిపారు మండల రైతాంగానికి కావాల్సిన యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నవి కావున రైతులు అవసరానికి తగినంతనే తీసుకెళ్లాలి అని పేర్కొన్నారు.ఎట్టి పరిస్థితుల్లో నత్రజని ఎరువులు అధికమోతాదులో వాడకూడదు, ఆలా వాడితే వివిధ తెగుళ్ళు, చీడపీడలు ఆశించడానికి కారణం అవుతుంది కాబట్టి రైతులు నత్రజని ఎరువులు సిఫార్సు మేరకే వాడుకోవాలి పెట్టుబడి ఖర్చులని తగ్గించుకోవాలి తెలిపారు.

# అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు..

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల జూలై 14 (వుదయం ప్రతినిధి) అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజురు చేయిస్తానని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే కోటాలో 138 మంది లబ్దిదారులుకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను స్దానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా లబ్దిదారులు పనులు ప్రారంభించుకోని ప్రభుత్వం ఇస్తున్న 5 లక్షల రుపాయలు అకౌంట్ ద్వారా పోందలన్నారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ రామకృష్ణ ఆయా గ్రామల పంచాయతీ కార్యదర్శులు లబ్దిదారులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**-జిల్లా కలెక్టర్ బియం సంతోష్ కి వినతిపత్రం అందజేసిన**

**-నడిగడ్డ జర్నలిస్టు సేవా సమితి అధ్యక్షుడు వీరన్న**



గద్వాల జూలై 14 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నడిగడ్డ జర్నలిస్టు సేవా సమితి అధ్యక్షుడు తెలుగు వీరన్న ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కి సోమవారం వినతిపత్రం సమర్పించారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి మీ ఫైల్ సి సి ఎల్ ఏ నుండి వచ్చిన తర్వాత ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి సభ్యులు బికే. సురేష్ , వీరేశ్, సతీష్, అమర్, రాజు, శ్యామ్, తులసి రామ్, ముని స్వామి, రామకృష్ణ, శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలి.

**-భీమావరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి**



కోరుట్ల జూలై 14 (వుదయం ప్రతినిధి) భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆదివారం భీమారం మండలం వెంకట్రావు పేట గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని కోరారు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు రావడం పట్ల వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పెంచాలి.

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్.**

పరకాల జులై 14 ( వుదయం ప్రతినిధి): ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో పరకాల మండలంలో ఉన్నటువంటి హైపోత్ పల్లె. వెంకటాపూర్ మలకపేట స్కూల్లో ప్రిన్సిపాల్ మరియు టీచర్లతో ఎస్ ఎఫ్ ఐ నాయకులు కలిసారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులకు చెప్పి తీసుకురావాలన్నారు. బడి బాట కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రభుత్వ స్కూల్లో చదివితే భవిష్యత్తులో ఏ విధంగా ఉంటుందో విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పి ప్రభుత్వ పాఠశాలను రక్షించాలన్నారు. గతంలో మూసి ఉన్న హైబోతు పల్లె స్కూల్.ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా తిరిగి ప్రారంభించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన విద్య అందుబాటులో ఉంటుందన్న విషయాన్ని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేయాలని కోరారు.లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని కళ్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మణికొండ ప్రశాంత్ పట్టణ కార్యదర్శి కోగిల సాయి తేజ రాజశేఖర్ పాల్గొన్నారు.



# సినిమా

## బికినీలో.. మన్మథుడు అన్ను అందాల విందు

'తాగితే కదా.. నచ్చుతుందో లేదో తెలిసేది... అంటూ మన్మథుడు సినిమాలో మృదు మధుర స్వరం, అమాయకత్వంతో ఆకట్టుకున్న అన్ను ఇప్పుడు మాత్రం సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో గ్లామర్ షోతో నెట్టింట రచ్చ చేస్తోంది. రెండు దశాబ్దాల క్రితం నాగార్జున మన్మథుడు సినిమాతో ఎంట్రీ ఇచ్చి చేసిన రెండు మూడు సినిమాలతోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ తెచ్చుకున్న ఈ నటి ఆ చిత్రం తర్వాత ప్రభాస్‌తో రాఘవేంద్ర, తమిళంతో ప్రశాంతో ఓ సినిమా తెలుగులో గెస్ట్ పాత్రల్లో మాత్రమే నటించిన ఈ ముద్దుగుమ్మ ఆపై రీర్ ఊపందుకుంటున్న సమయంలోనే పెళ్లి చేసుకుని విదేశాలకు వెళ్లి పోయింది. ఇటీవల సందీప్ కిషన్, రావు రమేశ్ మజాకాతో తిరిగి సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చింది. కానీ మూవీ అంతగా విజయవంతం కాకపోవడంతో ఏవైనా ఛాన్సులు వస్తే వస్తా అన్నట్లు విదేశాలకు తిరిగి వెళ్లిపోయింది. అయితే పెళ్లై ఇద్దరు పిల్లలున్నా ఈ అమ్మడు సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటూ ఫాలోవర్స్‌ను సంపాదించుకుంది. తాజాగా తన భర్త , పిల్లలతో కలిసి దుబాయ్ ట్రిప్‌కు వెళ్లిన ఈ భామ అక్కడ ఓ ఖరీదైన హొటల్‌లో బస చేసి, స్విమ్మింగ్ పూల్‌లో సేద తీరుతూ అందాలు ఆరబోస్తూ అభిమానులకు సడన్ షాక్ ఇచ్చింది. ఆ ఫొటోలు చూసిన వారంతా అన్నును ఇంత హాట్‌గా ఎన్నడూ చూడలేదంటు కామెంట్లు చేస్తున్నారు. సినిమాల్లోనూ ఎప్పుడూ అందాల ప్రదర్శణ చేయని ఈ బ్యూటీ ఇప్పుడేంటీ ఇంతగా గ్లామర్ ట్రీట్ ఇస్తుందంటూ అనుకుంటున్నారు.



## క్లీవేజ్ అందాలతో విష్ణు ప్రియ రచ్చ



## సెన్సార్ పూర్తి చేసుకున్న 'మై బేబీ' జూలై 18న గ్రాండ్ రిలీజ్

ఇటీవల తమిళంలో విడుదలై భారీ విజయం సాధించిన 'డి.ఎన్.ఎ' చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ కొండేటి ఈ చిత్రాన్ని 'మై బేబి' పేరుతో ఈనెల జూలై 18న విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ సెన్సార్‌ను పూర్తి చేసుకుంది. గతంలో 'ప్రేమిస్తే', 'జర్నీ', 'షాపింగ్ మాల్', 'పిజ్జా' వంటి 15 విజయవంతమైన చిత్రాలను నిర్మాతగా అందించిన సురేష్ కొండేటి, డిస్ట్రిబ్యూటర్‌గా 85కు పైగా సినిమాలను విడుదల చేశారు. 'మై బేబి' ఆయన నిర్మాణంలో వస్తున్న 16వ చిత్రం. ఈ సినిమా కూడా భారీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అధర్వ మురళి మరియు నిమిషా సజయన్ జంటగా నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రానికి నెల్సన్ వెంకటేసన్ దర్శకత్వం వహించారు. 2014లో ఒక సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ జీవితంలో జరిగిన ఒక దుర్ఘటన ఆధారంగా ఈ కథ రూపొందిందని చిత్ర బృందం తెలిపింది. గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో కూడిన భావోద్వేగభరితమైన కథాంశం ఈ సినిమా ప్రత్యేకత అని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని ఎస్.కె. పిక్చర్స్ ద్వారా విడుదల చేయనున్నారు. సాయి చరణ్ తేజ పుల్లా, దుప్పటి గట్టు సారిక రెడ్డి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వ్యవహరించారు.





## బిగ్‌బాస్ షోలో ఛాన్స్ వస్తే వెళ్తారా? పీలింగ్స్ సింగర్ ఆన్సరిదే!

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 మూవీలో వస్తుండాయి పీలింగ్స్ పాట ఎంత సెన్సేషన్ అయిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ పాట కోసం సినిమా ఇండస్ట్రీలోని టాప్ సింగర్స్‌ను కాదని జానపద గాయని దాస లక్ష్మితో పాడించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం గన్నోర గ్రామానికి చెందిన లక్ష్మి చిన్నప్పటినుంచే ఫోక్ సాంగ్స్ పాడుతుండేది. పలు పాటల ప్రోగ్రామ్స్‌లోనూ పాల్గొనేది. యూట్యూబ్ వల్ల లక్ష్మి చాలా పాపులర్ అయింది.

**పుష్ప 2లో ఛాన్స్**

తిన్నా తీరం పడుతలే.. కూసున్నా తీరం పడుతలే.., ఆనాడేమన్నంటినా తిరుపతి.. నిన్ను ఈనాడేమన్నంటినా తిరుపతి వంటి పాటలు ఆమెకు బోలెడంత పేరు తెచ్చిపెట్టాయి. ఇంకేముంది, దర్శకుడు సుకుమార్, సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్.. లక్ష్మి టాలెంట్ గురించి తెలుసుకుని వెంటనే పుష్ప 2లో ఛాన్స్ ఇచ్చారు. అలా ఆమె వస్తుండాయి పీలింగ్స్ పాట పాడింది. అంతకుముందు బ్యాచ్ మూవీలో ఓ పాట, దసరాలో ధూమ్ ధామ్ దోస్తాన్ సాంగ్ పాడింది.

**బిగ్‌బాస్ నుంచి ఆఫర్ వస్తే..**

బిగ్‌బాస్ షోలో ఛాన్స్ వస్తే వెళ్తారా? అన్న ప్రశ్నకు లక్ష్మి తాజాగా ఇలా స్పందించింది. బిగ్‌బాస్ షోకి వెళ్లాలన్న ఆలోచనే రాలేదు. ఎందుకంటే నా భర్త, ఏడాదిన్నర పిల్లాడే నా ప్రపంచం. వారిని విడిచిపెట్టి ఎక్కడికీ వెళ్లలేను. బాబు ఇంకా చిన్నవాడు కాబట్టి దుబాయ్, మస్కట్ వంటి దేశాల్లో మూడు, నాలుగు రోజుల ప్రోగ్రామ్స్ ఉంటేనే వెళ్లలేకపోతున్నాను. నేను బిగ్‌బాస్ షో చూస్తూ ఉంటాను. ఒకవేళ ఛాన్స్ వస్తే వెళ్లడానికి ప్రయత్నిస్తాను అని లక్ష్మి చెప్పుకొచ్చింది.



## శ్రీకృష్ణ దేవరాయ బయోపిక్‌లో రిషబ్ శెట్టి?

కాంతార సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు రిషబ్‌శెట్టి ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్‌లను ఓకే చేస్తున్నాడు. ఇప్పటికే కాంతార ప్రీక్వెల్‌ను తెరకెక్కిస్తున్న రిషబ్ మరోవైపు మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ పాత్రలో రాబోతున్న ఒక సినిమాలో నటించబోతున్నాడు. అయితే ఈ రెండు ప్రాజెక్ట్‌లే కాకుండా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను రిషబ్ శెట్టి చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అశుతోష్ గోవారికర్‌తో కలిసి రిషబ్ ఒక భారీ చారిత్రక చిత్రంలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆంధ్ర భోజుడు, విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కబోతుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. "పానిపట్", "జోధా అక్బర్", "మొహెంజోదారో", "లగాన్" వంటి హిస్టారికల్ చిత్రాలను తెరకెక్కించిన అశుతోష్ గోవారికర్ శ్రీకృష్ణదేవరాయలు బయోపిక్ తీస్తున్నట్లు వార్తలు వస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.

# ఆర్ పి లత పై విచారణ చేసి డబ్బులు రికవరీ చేయాలి.

**-లత కు సహకరించిన అవినీతి బ్యాంక్ సిబ్బంది , మెప్మా అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**-సిపిఐ, వైసీపీ డిమాండ్**



తిరుపతి, జూలై 14 (వుదయం ప్రతినిధి). డ్వాక్రా సంఘాల పర్యవేక్షకురాలుగా ఉన్న ఆర్పి (రిసోర్స్ పర్సన్) లత పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపించి డబ్బులు రికవరీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య వైఎస్ఆర్సిపి నియోజకవర్గం సమన్వయకర్త భూమన అభినయ రెడ్డి డిమాండ్ చేశారు . సోమవారం బైరాగి పట్టెడ లో ఉన్న డ్వాక్రా సంఘాల కు రుణాలు మంజూరు చేసే ఇండియన్ బ్యాంక్ ఎదుట డోక్రా సంఘాల సభ్యులతో సిపిఐ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఆర్పి లత పేదల కష్టార్జితంతో పొదుపు చేసుకుంటూ బ్యాంకు ద్వారా రుణాలు పొందుతున్న పేద మహిళల డబ్బులు బ్యాంకు పేరుతో రబ్బర్ స్టాంప్ తయారుచేసుకొని ప్రతి నెల 34 సంఘాలకు చెందిన డబ్బులను బ్యాంకులో జమ చేయకుండా తినేస్తూ మోసం చేస్తున్న బ్యాంకు అధికారులు సూసి చూడనట్టు వ్యవహరించడం వల్ల మెప్మా అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించడం వల్ల ఆర్పి లత కోటి రూపాయలకు పైగా పేద మహిళల డబ్బు తినేసిందని లతాకు సహకరించిన బ్యాంకు అధికారులు పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు తిరుపతి నగరంలో సుమారు 5250 డ్వాక్రా సంఘాలు నడుస్తుండగా తిరుపతి మూడవ డివిజన్లోనే డ్వాక్రా సంఘాలు ఒక క్లస్టర్ గా ఏర్పడి సంఘాల నిర్వహిస్తున్నారు. ఆ సంఘాల డబ్బుల ను బ్యాంకులో జమ చేస్తామని పేరుతో ప్రతి సంఘం నుండి సుమారు లక్ష రూపాయలు వసూళు చేసి బ్యాంకుకు జమ చేయకుండా సంఘాల లీడర్లకు తను సొంతంగా తయారు చేసుకున్న డూప్లికేట్ రబ్బర్ స్టాంప్ ను బ్యాంకు డిపాజిట్ ఫామ్ పై ముద్రించి క్యాషియర్ సంతకం ఆమె పెట్టి గ్రూప్ సభ్యులకు అందించి కట్టినట్టుగా చూపించి సంవత్సర కాలం పాటు మోసం చేస్తూ వచ్చిందని ఈ మోసాన్ని ఎందుకు బ్యాంకు వారు గానీ గుర్తించలేకపోయారు సమాధానం చెప్పాలని వారి డిమాండ్ చేశారు తక్షణమే 34 సంఘాలకు చెందిన డబ్బులను తిరిగి బ్యాంకుకు రికవరీ చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని అలాగే తిరుపతి నగరంలో అన్ని సంఘాల పైన సమగ్ర దేగ కన్ను వేసి ఇతర ఆర్పీలు ఇలాంటి మోసాలకు పాల్పడకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు అనంతరం బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు చేయడంతో డి.ఎస్.పి ప్రసాద్ ఆధ్వర్యంలో బ్యాంక్ అధికారులు మెప్మా అధికారులు సిపిఐ నాయకులు వైసిపి నాయకులు తో చర్చించి పేద మహిళలకు న్యాయం జరిగేలాగా చూడాలని బ్యాంకు అధికారులకు మా అధికారులకు పోలీసులు సరైన సూచనలు చేశారు బ్యాంక్ మేనేజర్ మరియు మెప్మా సీఈఓ లు మహిళలకు లతా తినేసిన డబ్బులు రికవరీ చేసి మీ అప్పులకు జమ చేస్తామని అలాగే లతాకు సహకరించిన బ్యాంకు సిబ్బంది, మెప్మా సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ , ఉదయ్ కుమార్, వివిధ ప్రజా సంఘాల నాయకులు సిహెచ్ శివకుమార్ ప్రవీణ్ కుమార్, హరి కృష్ణ, అల్లాబక్షు, జె నాగరాజు, ఎం ఆర్ బాబు, చంద్రారెడ్డి, జనార్ధన్, దండు బాబు , సి రత్నమ్మ విజయ ప్రమీల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు మల్లం రవి చంద్ర రెడ్డి , పసుపులేటి సురేష్ వెంకటేష్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

**-హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**



హుస్నాబాద్ "చిగురుమామిడి (వుదయ%శీ%) జూలై :14 రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం లో ఈరోజు చిగురుమామిడి మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు

## నవోదయ పాఠశాలలో జరగనున్న ఆటల పోటీల ప్రారంభోత్సవానికి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు కి ఆహ్వానం.

బెజ్జూర్ జులై 14 (వుదయం ప్రతినిధి) కాగజ్ నగర్:పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం రోజు నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ కృష్ణ గారు మర్యాద పూర్వకంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబును కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెలలో కాగజ్ నగర్ నవోదయ పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి ఆటల పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవోదయ పాఠశాల అధ్యాపకులు రామయ్య, ప్రదీప్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# శరీరానికి రూపం... మనసుకు నూతన విశ్వాసం

ప్లాస్టిక్ సర్జరీ అంటే కొంతమందికి కేవలం అందాన్ని మెరుగు పరచడానికే సంబంధించినదని భావన ఉంది. కాని వాస్తవానికి ఇది వ్యక్తిగత జీవితాలపై విప్లవాత్మక ప్రభావాన్ని చూపగల శాస్త్రశాఖ. జన్మతః లోపాలు, ప్రమాదాల వల్ల కలిగే శారీరక వైకల్యాలు, వ్యాధుల కారణంగా గాయ పడిన శరీర భాగాల పునర్నిర్మాణం వంటి అనేక జీవనోద్ధారక పరిణామాలకు ఇది మార్గదర్శకం. ఈ వైద్య విభాగంలోని సేవల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి సంవత్సరం జూలై 15ను 'నేషనల్ ప్లాస్టిక్ సర్జరీ డే'గా జరుపు కుంటున్నారు. ఈ దినోత్సవాన్ని 2011లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జన్స్ చొరవతో ప్రారంభించింది. బెంగళూరులో డాక్టర్ రాజేష్ కేజ్రీవాల్ నేతృత్వంలో జరిగిన తొలి కార్యక్రమం నుంచి ఈ దినోత్సవం నాటిగా దేశ వ్యాప్తంగా వైద్య స్థాయిలో గుర్తింపు పొందింది. నేటి పరిస్థితుల్లో ప్లాస్టిక్ సర్జరీ అందుబాటు లోకి వచ్చిన విధానం, నిపుణుల కృషి, వైద్య సాంకేతికతల పురోగతి...ఇవి ప్రజలలో విశ్వాసాన్ని పెంచే దిశగా నడుస్తున్నాయి. ప్లాస్టిక్ సర్జరీ అనే పదం వినగానే "ప్లాస్టిక్ పదార్థం"తో సంబంధం ఉందేమో అనిపించొచ్చు. కానీ ఈ పదం గ్రీకు మూలమైన "ప్లాస్టికోస్" నుండి ఉద్భవించింది, దీని అర్థం "ఆకృతి ఇవ్వగల శక్తి కలిగి ఉండే" అని. అందువల్ల ఇది శరీర భాగాలకు మళ్లీ రూపం ఇవ్వడం అనే అర్థంతో ప్రయోగం లోకి వచ్చింది. ప్లాస్టిక్ సర్జరీలో రెండు ప్రధాన మార్గాలున్నాయి పునర్నిర్మాణ శస్త్ర చికిత్స మరియు కాస్మెటిక్ శస్త్ర చికిత్స. పునర్నిర్మాణం అవసరమయ్యే సందర్భాలలో చీలిక పెదవి, కాలిన గాయాలు, క్యాన్సర్ చికిత్సల తర్వాత శరీర అవయవాల పునర్నిర్మాణం వంటి చికిత్సలు ఉండగా, కాస్మెటిక్ సర్జరీ రూపాన్ని మెరుగు పరచడానికి ఉపయోగ పడుతుంది. ఉదాహరణకు రైనోప్లాస్టీ (ముక్కు సర్జరీ), లిపోసక్షన్, ఫేస్‌లిఫ్ట్, బ్రెస్ట్ ఆగ్మెంటేషన్ వంటి చికిత్సలు వస్తాయి. భారత దేశంలో ప్లాస్టిక్ సర్జరీ చరిత్ర ఎంతో గొప్పది. సుమారు 2600 ఏళ్ల క్రితమే మహర్షి సుశ్రుతుడు రాసిన 'సుశ్రుత సంహిత'లో రైనోప్లాస్టీకి సంబంధించిన వివరణలు కనిపిస్తాయి. ముఖానికి మళ్లీ ఆకారం ఇచ్చే శస్త్రచికిత్సలు, స్కిన్ గ్రాఫ్టింగ్ వంటి విధానాలు అప్పుడే కనిపించాయి. ఈ శాస్త్రపు మూలాలను ఆధారంగా తీసుకుని ఆధునిక శస్త్రచికిత్సా విజ్ఞానం అభివృద్ధి చెందింది. అంతేకాక, ప్రపంచంలో ప్లాస్టిక్ సర్జరీ పునాది భారత దేశం నుంచే వేసినదన్న అభిప్రాయం కూడా ప్రబలంగా ఉంది. ఇప్పటి టెక్నాలజీ అభివృద్ధితో మైక్రో సర్జరీ, లేజర్ టెక్నిక్స్, మినిమల్ ఇన్వేసివ్ టెక్నాలజీ ద్వారా చికిత్సలు వేగంగా, తక్కువ అవాంతరాలతో పూర్తి అవుతున్నాయి. గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 2 కోట్లకుపైగా ప్లాస్టిక్ సర్జరీలు జరుగు తున్నాయి. వాటిలో దాదాపు 10 శాతం భారత్ లోనే జరుగు తున్నాయన్నది గర్వకారణం. అత్యంత నైపుణ్యం కలిగిన భారత ప్లాస్టిక్ సర్జన్లు కేవలం దేశీయంగా కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందుతున్నారు. నేషనల్ ప్లాస్టిక్ సర్జరీ డే సందర్భంగా దేశంలోని అనేక ఆసుపత్రులు, వైద్య సంస్థలు ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తాయి. ప్లాస్టిక్ సర్జరీ అవసరమైన వారికి ఉచితంగా సంప్రదింపులు, కొంతమంది అవసరమైన చికిత్సలు కూడా అందిస్తున్నారు. వైద్య విద్యార్థులకు వర్క్‌షాప్‌లు, లైవ్ డెమోలను నిర్వహించడం ద్వారా వారి లోతైన అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ దినోత్సవం యొక్క మరో ముఖ్య ఉద్దేశం ప్రజలలో ప్లాస్టిక్ సర్జరీపై ఉన్న అపోహలను తొలగించడమే. కొన్ని సందర్భాల్లో నకిలీ వైద్యుల చేత చికిత్సలు తీసుకోవడం వల్ల గాయాల కంటే ఎక్కువ నష్టం జరుగుతోంది. అందువల్ల నిపుణుల సేవలను గుర్తించి, అవసరమైన సందర్భాల్లో సరైన మార్గదర్శనం తీసుకోవడం అత్యవసరం. దీనికి సంబంధించిన ఖర్చులు, శస్త్ర చికిత్సల అవసరాలు, అందుబాటు, ప్రమాదాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత నేషనల్ ప్లాస్టిక్ సర్జరీ డే ద్వారా నెరవేరుతుంది. ప్లాస్టిక్ సర్జన్లు ఒక సామాజిక బాధ్యతను నిర్వహిస్తూ, రూపాన్ని మాత్రమే కాకుండా జీవితాన్ని మళ్లీ నిర్మించే అవకాశాన్ని అందిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. చర్మం కాలిన చిన్నారి ముఖానికి తిరిగి స్వరూపం ఇవ్వడం,

జన్మతః లోపంతో పుట్టిన శిశువుకి సవ్యమైన రూపాన్ని ఇవ్వడం, ప్రమాదంలో గాయపడి ఇంట్లో నిర్బంధితుడైన వ్యక్తికి మళ్లీ సమాజంలో విలీనమయ్యే ధైర్యాన్ని కలిగించడయిది వీరి పని. అందువల్ల ఈ వైద్య విభాగం ఓ వ్యక్తిగత అవసరం కాదుబీ ఇది ఒక సామాజిక ఆశాజ్యోతి. ఈ దినోత్సవం ఒక్క వేడుక మాత్రమే కాదు. ఇది ఒక అవగాహన వేదిక. ఇది ఒక నివాళి. ఇది ఒక సమాజపు అభివృద్ధిలో వైద్యశాస్త్రం పోషించే పాత్రను గుర్తించే సంఘటన. ప్లాస్టిక్ సర్జన్లు చేస్తున్న సేవలు మనం గుర్తించి, మరింత ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేయడం మన సమాజపు బాధ్యత. శరీరానికి రూపం ఇవ్వడం వీరి పనైతే... మనం వారికి గౌరవం ఇవ్వడం మన బాధ్యత.

# పారిశుద్ధ్య సమస్యలపై కమిషనర్ కు ఫిర్యాదు.



పరకాల జులై 14 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ పరిధిలోని తొమ్మిదవ వార్డులో సమస్యలపై డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ సుష్మ కు కాంగ్రెస్ పార్టీ 9 వ వార్డ్ ఇంచార్జ్ దార్న.వేణుగోపాల్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తో వారు మాట్లాడుతూ 9వ వార్డులో సైడ్ డ్రైనేజీ, దామెర చెరువు మత్తడి కాలువ లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని,అలాగే వార్డులో దోమల పాగింగ్ చేయాలని కోరారు. వెంటనే స్పందించిన కమిషనర్ సిబ్బంది కి ఆదేశాలు జారీచేశారు.

# భవిష్యత్ ఒలింపియన్లను మనం తీర్చిదిద్దుధాం

**చిన్నప్పటి నుండే క్రీడల పట్ల ప్రేమను రేకెత్తిద్దాం**

**'భవిష్యత్ ఒలింపియన్ల' లోగో ఆవిష్కరణ**

**స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివసేన రెడ్డి**

హైదేరాబాద్ జూలై 14 (వుదయం ప్రతినిధి )బీభవిష్యత్ ఛాంపియన్లను రూపొందించడానికి, చిన్నప్పటి నుండే క్రీడలపై ఆసక్తి చూపే వారిని గుర్తించి ప్రోత్సహించడం చాలా అవసరం అని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివసేన రెడ్డి అన్నారు.ఈరోజు తన కార్యాలయంలో ఫ్యూచర్ ఒలింపియన్స్ సంస్థ లోగోను ఆవిష్కరించారు.మొబైల్ గేమ్‌లకు బానిసలుగా మారుతున్న చిన్న పిల్లలలో క్రీడలపై ఆసక్తిని కలిగించడానికి ఫ్యూచర్ ఒలింపియన్లు కృషి చేస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించడం ద్వారా బాల్యం నుండే క్రీడల పట్ల మక్కువను రేకెత్తించడానికి సంస్థ చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు.చిన్న పిల్లలకు అర్థమయ్యే మరియు ఆకర్షణీయంగా ఉండే ఒలింపిక్ తరహా పోటీలను రూపొందించడంలో సంస్థ యొక్క వినూత్న ఆలోచనను ఆయన ప్రశంసించారు. ఫ్యూచర్ ఒలింపియన్స్ విజయవంతమైన ప్రపంచ మోడళ్ల నుండి ప్రేరణ పొంది, పిల్లలు వారికి ఆసక్తి ఉన్న క్రీడలో రాణించడంలో సహాయపడటం ప్రోత్సాహకరంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు రవీందర్, సుజాత, అనిత, పద్మావతి, ఫ్యూచర్ ఒలింపియన్స్ వ్యవస్థాపకులు కె. శివప్రసాద్, సహ వ్యవస్థాపకుడు ఎం. ఆదర్శ్, డైరెక్టర్లు కె. నవ్య, వరదరాజు, వై. కార్తీక్, బేబీ శ్రీధ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతుల కోసం అధికారులకు సూచనలు ఇచ్చిన సిర్పూర్ శాసన సభ్యులు డా.

**-పాల్వాయి హరీష్ బాబు.**

బెజ్జూర్ జూలై 14 (వుదయం ప్రతినిధి) మండలంలోని భట్పల్లి శివారులో దెబ్బతిన్న ప్రధాన రహదారి మరమ్మతుల విషయమై అధికారులకు సూచనలు ఇచ్చిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపరిహారం విషయమై హైకోర్టులో కేసు ముగిసిందని వర్షాకాలం పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో బీటీ రోడ్డు నిర్మిస్తామని, అంతలోపు మరమ్మతులు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ కృష్ణ, ఏఈ మణిరాజ్, మాజీ ఎంపిటిసి గణపతి, పిర్సింగుల తిరుపతి, మొండి, రామన్న, సత్యన్న, రమేష్, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## తన కూతురు వివాహానికి రావాలని కోరుతూ రాహుల్ గాంధీకి ఆహ్వానపత్రికను అందజేస్తున్నజగ్గారెడ్డి



న్యూ డిల్లీ జూలై 14 : ఆగస్టు 7న జరిగే తన కూతురు జయరెడ్డి వివాహానికి రావాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని న్యూ డిల్లీ లో రాహుల్ గాంధీ నివాసం లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి లు కలిసి కుటుంబ సమేతంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధికి తిలకం దిఒద్ది వివాహ పత్రికని తెలుగు సాంప్రదాయబద్దంగా అందజేశారు.

# హిందీలోనే మాట్లాడతానన్న వలస ఆటో డ్రైవర్ పై దాడి

తాను హిందీలోనో, భోజ్ పురీ లోనే మాట్లాడడతానని ముంబై లోని విరార్ రైల్వే స్టేషన్ వద్ద వాదించిన ఆటో డ్రైవర్ ని శివసేన (యుబిటి) ఎంఎన్ఎస్ కార్యకర్తలు చితకబాదారు. కొద్ది రోజుల క్రితం విరార్ స్టేషన్ వద్ద ఉత్తరప్రదేశ్ కు చెందిన వలస వచ్చిన ఆటో డ్రైవర్ కు భవేష్ పడోలియా అనే వ్యక్తికి భాష విషయంలో తలెత్తిన వివాదం సోషల్ మీడియాలో వైరల్ అయింది. మరాఠీలో ఎందుకు మాట్లాడటం లేదని అడిగినప్పుడు ఆ ఆటో డ్రైవర్ మై హిందూ బోలుంగా (నేను హిందీలో మాట్లాడతా) అని పదేపదే అనడం వీడియోలో కనిపించింది.శనివారం విరార్ రైల్వే స్టేషన్ వద్ద ఆ ఆటోడ్రైవర్ ను చూసిన శివసేన (యుబిటి) ఎంఎన్ ఎస్ మద్దతు దారుల అతడిని చెంపదెబ్బలు కొట్టారు.కొట్టిన వారిలో మహిళా సభ్యులు కూడా ఉన్నారు. ఆ తర్వాత ఆటో డ్రైవర్ బహిరంగంగా భవేష్ పడోలియా అనే వ్యక్తికి, అతడి సోదరికి, మహారాష్ట్ర రాష్ట్రానికీ క్షమాపణ చెప్పాడు. మరాఠీలో మాట్లాడని అనడం మరాఠీ భాషను, మహారాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని అవమాన పరచడమే అని దాడిచేసిన వారు పేర్కొన్నారు. మరాఠీ భాషను కానీ, మరాఠీ సంస్కృతిని కానీ, మహారాష్ట్ర ను కానీ అవమానించిన పక్షంలో శివసేన తన దైన భాషలో బుద్ధిం చెబుతుందని శివసేన విరార్ సిటీ చీఫ్ ఉదయ్ జాధవ్ పేర్కొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కొరకు సకల సౌకర్యాలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**








మంచిర్యాల జిల్లా జూలై 14(వుదయం ప్రతినిధి): విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని కన్నేపల్లి మండలం జనకాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి సంతోష్రవు పాఠశాలకు అందించిన 72 సైకిళ్ళను జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహకరించాలనే మంచి ఉద్దేశ్యంతో సంతోష్ రావు తాను చదివిన పాఠశాలలోని విద్యార్థులకు 72 సైకిళ్ళను అందించడం అభినందనీయమని అన్నారు. పాఠశాలకు దూరంగా ఉన్న విద్యార్థినులు 42 మంది, విద్యార్థులు 30 మందికి సైకిళ్ళను అందించడం జరిగిందని, సైకిళ్ళ పంపిణీతో తరగతిలో విద్యార్థుల హాజరు శాతం మరింత పెరుగుతుందని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు విద్యాబోధన, సదుపాయాల కల్పనపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్షించడం జరుగుతుందని, మండల విద్యాధికారి తమ పరిధిలోని పాఠశాలలను సందర్శించాలని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలోని 3వ తరగతి విద్యార్థుల పఠనా సామర్థ్యాలపై జరిపిన సర్వేలో గతంలో 45 శాతం ఉంటే ప్రస్తుతం 75 శాతానికి చేరిందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ప్రహరీగోడల నిర్మాణం, మెనూ అమలు, ఆట స్థలం, మూత్రశాలలతో పాటు లేని వాటిని సమకూర్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగేలా విద్యాబోధన చేయాలని, పఠనా సామర్థ్యాలను పెంపొందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ఆసక్తికి అనుగుణంగా విద్య బోధించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలకు ప్రభుత్వ సెలవు దినాలలో కూడా విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులకు హాజరయ్యారని, ఇదే క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి సారించేలా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. భూములు, ఆస్తులు, వ్యాపారాలు తాతల నుండి వచ్చినా, రాకపోయినా మనం నేర్చుకునే విద్యతో భవిష్యత్తును బంగారుమయం చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, అదనపు గదులు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు చదువులో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే తమ ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, చదువుపై ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.